Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 01 | సంచిక : 290 | మంగళవారం | నవంబర్ 11, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No :290 | Tuesday | 11 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

**అందెశ్రీ మృతిపై ప్రధాని మోడీ సంతాపం**

ప్రజాభూమి ప్రతినిధి,న్యూఢిల్లీ :

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని స్పందిస్తూ.. అందెశ్రీ మృతి మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటన్నారు. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు అందెశ్రీ గొంతుకగా నిలిచారని అన్నారు. అందెశ్రీ కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. 'అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు.

ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి.

వివరాలు 2లో..

# తిరుపతి తరహాలో చంద్రగిరిని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం



- చంద్రగిరి బైపాస్‌ను కుటుంబాల సేదతీరే కేంద్రంగా తీర్చిదిద్దుతాం
- పిల్లలకు ఆటవిడుపు, పెద్దలకు విశ్రాంతి వాతావరణం- చంద్రగిరి బైపాస్ వద్ద నూతన ప్రణాళికలు
- అధికారులు కమిటీ సమన్వయంతోనే చంద్రగిరి అభివృద్ధి సాధ్యం
- స్ట్రీట్ ఫుడ్ జోన్‌లతో ఉపాధి, వినోదం కలయికగా చంద్రగిరి అభివృద్ధి కొత్త దిశగా
- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి (తురక అమరనాథ్) - తిరుపతి :

**చంద్రగిరిని తిరుపతి తరహాలో అభివృద్ధి చేయాలనే పులివర్తి నాని సంకల్పం, పట్టణ ప్రజల్లో కొత్త ఆశలు నింపింది. ఆయన ఆధ్వర్యంలో చేపట్టబోయే ఈ ప్రాజెక్టులు అమలు అయితే, చంద్రగిరి సంస్కృతి సదుపాయాల సమ్మేళనంగా మారడం ఖాయం...**

**వివరాలకు వెళ్తే..**

చంద్రగిరి పట్టణాన్ని తిరుపతి తరహాలో సుందరంగా, సదుపాయాలతో అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. చంద్రగిరి బైపాస్ సమీపంలోని నూరు జంక్షన్ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, పట్టణ ప్రజల వినోదం, విశ్రాంతి, ఉపాధి కలయికగా ఉండే సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ప్రకటించారు.

2 పేజీలో..





## లూలుపై సందేహాలెన్నో

**తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే !**


అమరావతి ప్రజా భూమి ప్రధాన ప్రతినిధి : విశాఖలో లూలు మాల్‌కు సీఎం చంద్రబాబునాయుడు పెట్టుబడుల సదస్సు ముగింపు రోజు శంకుస్థాపన చేసే అవకాశాలు ఉన్నాయి. ఆ సదస్సులోనే లూలు కంపెనీలు మరిన్ని పెట్టుబడులు ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఈ కంపెనీ విషయంలో పలు సందేహాలు ప్రజల్లో పెరుగుతున్నాయి.

- మిగతా 2లో..

**విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి**

# ఎకనామిక్ మాస్టర్ ప్లాన్

- క్లస్టర్లుగా ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల అభివృద్ధికి బ్లూ ప్రింట్
- వీఈఆర్‌కు అవసరమైన పాలసీల రూపకల్పన
- విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకూ ఉన్న విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో వచ్చే పెట్టుబడులు, పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం అవసరమైన పాలసీలను రూపొందించాలని సూచనలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో జరిగిన విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ కే.విజయానంద్, ఆర్థిక, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, పర్యాటక, ఐటీ , మున్సిపల్, పరిశ్రమలు, వ్యవసాయ, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీఈఆర్ ప్రాంతం రాష్ట్రానికి గ్రోత్ హబ్ గా తీర్చిదిద్దే అంశంపై ముఖ్యమంత్రి వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకూ ఉన్న వివిధ జిల్లాలను

2 పేజీలో..

# అపారనష్టం... ఆదుకోవాలి మీరు

- రూ.6384 కోట్ల నష్టం వాటిల్లింది
- రూ.901 కోట్ల తక్షణ సాయం చేయండి
- కేంద్ర బృందాన్ని కోరిన రాష్ట్ర ప్రభుత్వం
- మొంథా తుపాను నష్టంపై ఆర్టీజీఎస్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: మొంథా తుపాను రాష్ట్రంలో అంచనాలకు మించి అపార నష్టం కలిగించిందని, కేంద్ర ప్రభుత్వం ఉదారత చూపి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందాన్ని కోరింది. మొంథా తుపాను వల్ల రూ.6384 కోట్ల నష్టం వాటిల్లిందని, రూ.901.4 కోట్లు తక్షణ సాయం చేసి ఆదకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. మొంథా తుపాన్ వల్ల వాటిల్లిన నష్టం మదింపు వేయడానికి కేంద్ర బృందం రాష్ట్రానికి వచ్చింది. కేంద్ర హెూంశాఖ జాయింట్ సెక్రటరీ పాసుమీబసు, కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కె. పొన్నుస్వామీల నేతృత్వంలోని 8 మంది సభ్యులతో కూడిన కేంద్ర బృందం సోమవారం ముందుగా అమరావతిలోని సచివాలయానికి వచ్చింది.

2 పేజీలో..



## మరిన్ని కేసులు..

**జోగి రమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు**

- నకిలీ మద్యం కేసులో ఇప్పటికే జైల్లో ఉన్న జోగి రమేశ్
- ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్న సీఐడీ
- అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో అవకతవకలపై ఆరోపణలు
- పెడన భూముల వ్యవహారంలోనూ అందిన ఫిర్యాదులు
- ఇప్పటికే బెయిల్ కోసం ప్రయత్నిస్తున్న జోగి రమేశ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: నకిలీ మద్యం కేసులో అరెస్టయి జైల్లో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌కు న్యాయపరమైన చిక్కులు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి.

2 పేజీలో..

# స్టోరేజ్ గోడౌన్లు సిద్ధం చేసుకోవాలి

- రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమీక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి : 2025- 26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు అనంతరంసీఎంఆర్ సీఎంఆర్ రైస్ నిల్వ కోసం అవసరమైన స్టోరేజ్ గోడౌన్ల ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సచివాలయం రెండో బ్లాక్‌లోని సివిల్ సప్లైస్ మంత్రి ఛాంబరులో ఈరోజు మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షన రైస్ మిల్లర్స్ ప్రతినిధుల సమావేశం జరిగింది.



గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంతో పాటు ధాన్యం కొనుగోలులో చరిత్ర సృష్టించిందన్నారు. ఈ సీజన్‌లో పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 14 లక్షల మెట్రిక్

2 పేజీలో..



**దేశంలోనే తొలిసారిగా రూ. 750 కోట్లతో**

# అపెక్స్ యోగా అండ్ నేచురోపతి రీసెర్చి ఇనిస్ట్యూట్

- రాష్ట్రంలో ఏర్పాటుకు 40 ఎకరాలు కేటాయించాలని లేఖ రాసిన కేంద్రం
- 450 పడకలతో ప్రకృతి వైద్యం సేవలు
- యూజీలో వంద, పీజీలో 20 చొప్పున సీట్లు రాక
- పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలకు ప్రత్యేక కేంద్రం
- కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

కేంద్ర ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా 'అపెక్స్ రీసెర్చి ఇన్స్టిట్యూటు ఫర్ యోగా అండ్ నేచురోపతి' (ఆర్' వై ఎస్)ను రాష్ట్రంలో రూ.750 కోట్లతో ఏర్పాటుచేసేందుకు ముందుకొచ్చిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎయిమ్స్ తరహాలో కేంద్ర ప్రభుత్వం ద్వారానే ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతాయని పేర్కొన్నారు సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చి అండ్ యోగా అండ్ నేచురోపతి (మినిస్టరీ ఆఫ్ ఆయుష్) ద్వారా ఏర్పాటుకానున్న ఈ ప్రముఖ విద్యా సంస్థలో యూజీ (బ్యాచులర్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా సర్జరీ)లో తొలి ఏడాదిలో వంద సీట్లు, పీజీలో 20 సీట్ల చొప్పున భర్తీ జరుగుతుందని ప్రకటించారు.

ఇందుకు అనుగుణంగా 450 పడకలతో అన్ని రకాల వసతులతో నేచురోపతి (ప్రకృతి) ఆసుపత్రి అందుబాటులోనికి వస్తుందని పేర్కొన్నారు ఈ సంస్థలో రీసెర్చి అండ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు ప్రఖ్యాత విద్యా సంస్థ ఏర్పాటుకు 40 ఎకరాలను కేటాయించాలని కేంద్ర ఆయుష్ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని చెప్పారు. కొత్త వైద్య కళాశాల రాకతో నేచురోపతి వైద్యం మరింత విస్తరిస్తుందని, నేచురోపతి వైద్యులు పెరుగుతారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ సోమవారం విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తాను చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర ఆయుష్ శాఖ సానుకూలంగా స్పందించి అతున్నత సంస్థ ఏర్పాటుకు ముందుకు రావడంపట్ల ప్రధాని మోడీకి మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

2 పేజీలో..

# సంపాదకీయం

## బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?



బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్టాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పకోవచ్చు. అలాగే తమ యూపిఎ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ధి పొందిన బాలికలు ఇప్పడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరా యంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొ లుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గు చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు. ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూపలేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు. అయితే ఈసారి ఆయన పదోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తారా లేదా అన్నది చూడాలి. ఈక్రమంలో తేజస్వీ యాదవ్ సిఎం కావడానికి నానా ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు కాంగ్రెస్ ఘట్‌బంధన్ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి. అలాగే రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలు ఏమేరకు ఫలితం ఇస్తుందో చూడాలి.

## తిరుపతి తరహాలో చంద్రగిరిని
# అభివృద్ధి చేయడమే నా లక్ష్యం





మొదటి పేజీ తరువాయి

**బైపాస్ వద్ద కుటుంబాల కోసం సేదతీరే వాతావరణం..**

బైపాస్ సమీపంలో స్ట్రీట్ ఫుడ్ జోన్, పిల్లలకు ఆటవిడుపు సదుపాయాలు, పెద్దలకు విశ్రాంతి వాతావరణం కల్పించేలా అభివృద్ధి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. తిరుపతికి ఆనుకుని ఉన్న చంద్రగిరి పట్టణం కూడా వేగంగా అభివృద్ధి చెందే సామర్థ్యం కలిగినదని పేర్కొంటూ, ప్రతి వయస్సు వారికీ ఆనందాన్నిచ్చే ప్రదేశం కావాలనే ఉద్దేశంతో ఈ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పిల్లల కోసం ఆటవస్తువులు, పెద్దల కోసం విశ్రాంతి బెంచీలు, కుటుంబ సభ్యుల కోసం స్వచ్ఛమైన వాతావరణం, రాత్రి వేళల్లో భద్రతా ఏర్పాట్లు, స్థానికులకు ఉపాధి కలిగించే స్ట్రీట్ ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేయడం... ఇవన్నీ చంద్రగిరి ప్రజలకు కొత్త ఊపిరి ఇస్తాయి అని ఆయన వివరించారు.

**సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం..**

చంద్రగిరి పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశమై, ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధి పనులు వేగంగా, అడ్డంకులు లేకుండా సాగాలంటే ప్రతి సమస్యను చర్చించి తక్షణ పరిష్కార దిశగా అడుగులు వేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో కమిటీ సభ్యులు చురుకుగా పాల్గొంటే ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుంది. చంద్రగిరిని తిరుపతి తరహాలో అభివృద్ధి చేసి, కుటుంబాల సేదతీరే ప్రదేశంగా తీర్చిదిద్దడమే నా కల అని ఎమ్మెల్యే అన్నారు.

**పరిసర ప్రాంతాలకు కూడా ప్రాధాన్యం..**

చంద్రగిరి టౌన్ మాత్రమే కాకుండా పరిసర గ్రామాల అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పట్టణ విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేలా ప్రతి నిర్ణయం ప్రజల మేలు కోసం తీసుకుంటున్నామని తెలిపారు. ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రణాళికాబద్ధంగా పనులు ప్రారంభించి, చంద్రగిరిని ఆధునిక సదుపాయాలతో కూడిన కుటుంబ సేదతీరే కేంద్రంగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని పేర్కొన్నారు.

**చంద్రగిరి అభివృద్ధికి నూతన దిశ..** చంద్రగిరి పట్టణ అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణం శుభ్రత, రహదారులు, లైటింగ్, వినోద సదుపాయాలు వంటి అంశాలను సమగ్రంగా ప్రణాళికలో చేర్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రజల సౌకర్యం, స్థానికులకు ఉపాధి, కుటుంబాలకు విశ్రాంతి ఈ మూడు అంశాల సమ్మేళనంతో చంద్రగిరి పట్టణం ఆధునిక స్మార్ట్ టౌన్ వైపు దూసుకుపోతుందనే విశ్వాసం ఎమ్మెల్యే పులివర్తి నాని వ్యక్తం చేశారు.

## దేశంలోనే తొలిసారిగా రూ. 750 కోట్లతో
# అపెక్స్ యోగా అండ్ నేచురోపతి రీసెర్చి ఇనిస్ట్యూట్

కొన్ని రాష్ట్రాల్లో ఆయుష్ శాఖ తరపున జాతీయ వైద్య సంస్థలు నడుస్తున్నాయి వీటికంటే ఉన్నత స్థాయిలో రాష్ట్రంలో రాబోయే ఈ సంస్థ ద్వారా కార్యకలాపాలు కొనసాగుతాయి.

**ప్రత్తిపాడు మండలంలో రీసెర్చి ఇన్స్టిట్యూటు ఏర్పాటుకు అదనంగా..!**

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం నడింపాలెం (కాటూరు వైద్య కళాశాల వద్ద) సమీపంలో రూ. 100 కోట్లతో కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ రీసెర్చి ఇన్స్టిట్యూటు ఆఫ్ యోగా, నేచురోపతి సంస్థను ఏర్పాటు చేయబోతుంది దీనికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం 12.96 ఎకరాల భూమిని కేటాయించింది. ఇక్కడ కేవలం వైద్య సేవలు మాత్రమే అందుబాటులోనికి వస్తాయి ఈ సంస్థ కూడా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తుంది.

**విశాఖలో :** "విశాఖలో నేచురోపతి కళాశాల నిర్మాణాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో



నడుస్తున్నాయి 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఈ కళాశాలలో నేచురోపతి కోర్సులో వంద సీట్ల భర్తీకి కేంద్రం నుంచి ఆమోదం లభించనుంది.

**తొలిసారిగా రూ.165.65 కోట్లు :** గతంలో ఎన్నడూలేనివిధంగా కేంద్ర ఆయుష్ శాఖ 2025-26 బడ్జెటు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 165 65 కోట్లను కేటాయించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో ఇందుకు సంబంధించిన నిధులు కేటాయించనున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తొలివిడత కింద తన వాటా కింద 50% నిధులు మంజూరుచేసింది. దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను కూడా విడుదల చేసింది. కేంద్రం ఆమోదం తెలిపిన ప్రకారం రాష్ట్రంలో కొత్తగా ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రులు ఏర్పాటుకానున్నాయి. అలాగే ధర్మవరంలో ఆయుర్వేద వైద్య కళాశాల కొత్తగా రాబోతుంది. ముఖ్యమైన పట్టణంలో యూనాని వైద్య కళాశాల కూడా ఏర్పాటుకానుంది. మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో ఆయుష్ వైద్యానికి మహర్దశ పట్టింది.

# విశాఖ ఆర్థిక ప్రాంత అభివృద్ధికి ఎకనామిక్ మాస్టర్ ప్లాన్

విశాఖ ఎకనామిక్ రీజియన్ గా అభివృద్ధి చేసే విషయంలో స్థానికంగా ఉన్న ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు, ప్రజల జీవన ప్రమాణాలు, సుస్థిరాభివృద్ధి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. దీనికి సంబంధించిన ఎకనామిక్ మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని సీఎం స్పష్టం చేశారు. మొత్తం ఏడు అంశాల ఆధారంగా వీఈఆర్ గ్లోబల్ ఎకనామిక్ హబ్ గా మారుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పోర్టుల ద్వారా కార్గో హ్యాండ్లింగ్ తో పెద్ద ఎత్తున లావాదేవీలు జరగాల్సి ఉందని అన్నారు. శ్రీకాకుళం మూలపేట పోర్టు నుంచి రీజియన్ లోని కాకినాడ పోర్టు వరకూ హింటర్ ల్యాండ్ లోని చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్య ప్రదేశ్ లాంటి ప్రాంతాలకు చెందిన కార్గోను కూడా రవాణా జరిగేలా చూడాలని సూచించారు. మూలపేట పోర్టు నుంచి దుగరాజపట్నం పోర్టు వరకూ షిప్ బిల్డింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యేలా చర్యలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ఉత్తర దక్షిణాది రాష్ట్రాలను కలుపుతున్న ఏపీ ఇక ఈస్ట్ వెస్ట్ కారిడార్ గానూ మారాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 12-15 మాన్యుఫాక్చరింగ్ నోడ్స్ కలిగిన ప్రాంతంగా విశాఖ ఎకనామిక్ రీజియన్ మారుతుందని అన్నారు. ప్రత్యేకించి ఈ రీజియన్ లో క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని సీఎం సూచించారు. విశాఖ లాంటి ప్రాంతాలు నెక్స్ జెన్ ఐటీ డేటా సెంటర్ , ఏఐ ఇన్నోవేషన్ మారుతున్నాయని .. ఈ రీజియన్ లోని ఇతర ప్రాంతాలు జాతీయ, అంతర్జాతీయ హెల్త్ కేర్ హబ్ గా మార్చాల్సి ఉందన్నారు. అలాగే ప్రణాళికా బద్ధంగా పట్టణీకరణ- హౌసింగ్ ప్రాజెక్టులు రావాల్సి ఉందన్నారు. పట్టణ ప్రాంతాల్లో స్లమ్ క్లస్టర్ రీడెవలప్మెంట్ కోసం ప్రత్యేకంగా విధానాన్ని తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**సుస్థిరాభివృద్ధికి దీపస్థంభంగా విశాఖ రీజియన్**

విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాంతంలో 100 నుంచి 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చేందుకు ఆస్కారం ఉందని సీఎం అన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ప్రకటించిన వివిధ ప్రాజెక్టుల ద్వారా 15 బిలియన్ డాలర్ల మేర, ప్రైవేటు కార్పొరేట్లు, సంస్థల ద్వారా 85 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నట్టు సీఎం తెలిపారు. ఈ ప్రాంతంలోని పోర్టులను రైల్వే లైన్లతో అనుసంధానం చేయనున్నట్టు వెల్లడించారు. త్వరలోనే ఈ మార్గంలో రైల్వే మార్గాలు నాలుగు లేన్లుగా విస్తరించేందుకు కేంద్రం ప్రణాళికలు చేస్తోందని అన్నారు. ఈ జిల్లాల్లో వచ్చే ప్రాజెక్టులను క్లస్టర్ అప్రోచ్ తో ప్రాజెక్టులను గుర్తించి అభివృద్ధి చేయాలని ఆయా శాఖల అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. స్టేట్ హెల్త్ కేర్ పాలసీతో మెడికల్ టూరిజంను లింక్ చేయాలని సూచనలు చేశారు. ఇదే తరహాలో వివిధ పాలసీలను ఆయా ప్రాజెక్టులకు అనుసంధానించాలన్నారు. మరోవైపు సీఎం అధ్యక్షతన విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులు ముఖ్యమంత్రికి ప్రతిపాదించారు. దీనిపై స్పందించిన సీఎం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధికి సమగ్రమైన యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# లూలుపై సందేహాలెన్నో

మొదటి పేజీ తరువాయి

అత్యంత విలువైన భూముల్ని చాలా తక్కువ ధరకే లీజుకు ఇస్తున్నారు అని దాని వల్ల ఏపీకి ఎంత ప్రయోజనం కలుగుతుందన్న విషయంలో ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. ఆ అంశంతో పాటు ఇదే సంస్థ అహ్మదాబాద్ లో మార్కెట్ ధరకు భూములు కొనుగోలు చేసి.. రూ. 30 కోట్లకుపైగా స్టాంప్ డ్యూటీ కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకుంది. అక్కడ మాల్ నిర్మించబోతోంది. మరి విశాఖ, విజయవాడల్లో మాత్రమే ఎందుకు బహిరంగ మార్కెట్ కు కొనుగోలు చేయడం లేదు.

**సాఫ్ట్ వేర్ కంపెనీలకు ఇవ్వడం వేరు.. మాల్స్ కు ఇవ్వడం వేరు !**

లూలూ కంపెనీ ప్రపంచ ప్రసిద్ధమైన మాల్స్ నిర్వహణ సంస్థ. అందులో సందేహం లేదు. మాల్స్ మాల్సే.. అవి సాఫ్ట్ వేర్ కంపెనీలు కావు. అవి కల్పించే ఉద్యోగావకాశాలు దిగువ స్థాయివి. అంటే చిన్న శాలరీలు ఉండే ఉద్యోగాలు. భారీ జీతాలు ఉండే ఉద్యోగాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతకు మించిన ఉపయోగం ఉండదు. ఓ సాఫ్ట్ వేర్ కంపెనీకి 99 పైసలకు భూములు ఇవ్వడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. ఎందుకంటే .. ఆ కంపెనీ వల్ల ఓ ఎకోసిస్టమ్ ఏర్పడుతుంది. కానీ మాల్స్ వల్ల ఎలాంటి ఎకో సిస్టమ్ ఏర్పడదు. విశాఖలో ఇప్పటికే ఇనార్బిట్ వంటి మాల్స్ నిర్మాణంలో ఉన్నాయి.

**సబ్సిడీలు ఇవ్వడం తప్పు కాదు..**
**దానికి తగ్గ ప్రయోజనం ఏపీకి, యువతకు దక్కాలి!**

ఒకప్పుడు లూలు కంపెనీ మాల్స్ కట్టడానికి ఏర్పాట్లు చేసింది. అంతా పూర్తయిన తర్వాత జగన్ ప్రభుత్వం రావడంతో మొత్తం క్యాన్సిల్ చేసి పడేశారు. అప్పుడే లూలూ కంపెనీ తాము భవిష్యత్ లో ఏపీలో పెట్టుబడి పెట్టేదే లేదని ప్రకటించారు. కానీ ప్రభుత్వం మారాక.. చంద్రబాబు మరోసారి అలాంటి పరిస్థితి రాదని హామీ ఇచ్చి.. కేంద్రంతో భరోసా ఇప్పించిన తర్వాతనే వారు ముందుకు వచ్చారు. అంత వరకూ బానే ఉంది కానీ భారీ సబ్సిడీలు కోరుకోవడమే పెద్ద సమస్యగా మారింది. ఆ కంపెనీ గొంతెమ్మ కోరికలు కోరుతోందని డిప్యూటీ సీఎం కూడా అభిప్రాయపడ్డారు. అందుకే ఈ విషయంలో లూలూ కంపెనీ కోరుతున్న సబ్సిడీలేంటి.. ఎంత ఇచ్చారు.. రూల్స్ అన్నీ ప్రజల ముందు పెట్టి.. కన్విన్స్ చేయాల్సి ఉంది.

**పెట్టుబడిదారుల విశ్వాసం ముఖ్యం..**
**అలాగే రాష్ట్ర ప్రయోజనాలు కూడా !**

పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రాన్ని పారిశ్రామిక వేత్తల సహకారంతోనే ముందుకు తీసుకెళ్లాలి. అది తప్ప మరో ఆప్షన్ లేదు. అలా చేయాలంటే పెట్టుబడిదారుల విశ్వాసం చాలా ముఖ్యం. అందుకే వారికి వ్యతిరేకంగా ఒక్క నిర్ణయం కూడా తీసుకోలేరు. అలాగని రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడలేరు. అందుకే లూలూ విషయంలో మరింత పారదర్శకత ప్రజలు కోరుకుంటున్నారు. ఆ సంస్థకు ఇస్తున్న సబ్సిడీలకు తగ్గ ప్రయోజనం ఏపీకి వస్తుందని అందరికీ తెలిసేలా చేస్తే.. తర్వాత అనవసర ఊహాగానాలకు అవకాశం ఉండదు.

# అపారనష్టం...ఆదుకోవాలి మీరు

ఈ బృందానికి సచివాలయంలోని ఆర్టీజీఎస్ లో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం మొంథా తుపాను కలిగించిన నష్టం గురించి రెవెన్యూ శాఖ చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మీ , ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్‌లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మొంథా తుపాన్ రాష్ట్రంలోని 24 జిల్లాల్లో విధ్వంసం సృష్టించిందని తెలిపారు. అంచనాలకు మించిన అపార నష్టం కలిగించిందని జయలక్ష్మీ చెప్పారు. వ్యవసాయరంగానికి మొంథా తుపాను తీవ్ర నష్టం కలిగించిందన్నారు. కోత దశకు వచ్చిన పంటలను తుపాను ముంచెత్తిందని దానివల్ల రైతులకు జీవనాధారమైన పంటలు నీట మునిగిపోయి కోలుకోలేని దెబ్బతీసిందన్నారు. 1.61 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మినుము, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు చెప్పారు. అలాగే 6,250 హెక్టార్లలో ఉద్యానవన పంటలు , 17.72 హెక్టార్లలో మల్బరీ తోటలకూ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ తుపాన్ కారణంగా మత్స్యకారులు కూడా బాగా దెబ్బతిన్నారన్నారు. 3063 హెక్టార్లలో చేపల చెరువులు ధ్వంసమయ్యాయని వివరించారు. తుపాను కారణంగా 4,566 ఇళ్లు దెబ్బతిన్నాయని, 1853 పాఠశాలలకు కూడా నష్టం వాటిల్లిందని వెల్లడించారు. ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించి 4,794 కిలోమీటర్ల రోడ్లు, 311 వంతెనలు, కల్వర్టు దెబ్బతిన్నయాన్నారు. జలవనరుల శాఖకు సంబంధించి 3437 మైనర్ ఇరిగేషన్ పనులు, 2417 మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు నష్టం వాటిల్లిందన్నారు. ఈ వర్షాల వల్ల 58 అర్బన్ లోకల్ బాడీస్‌కు కూడా నష్టం వాటిల్లిందని చెప్పారు. ఈ విపత్తు కలిగించిన విధ్వంసం నుంచి బాధితులు కోలుకోవడానికి కేంద్ర ఉదారంగా వ్యవహరించాలని కోరారు. తుపానుకు సర్వం కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధితులు మళ్లీ కోలుకోవడానికి కేంద్రం అందించే సహాయం, సహకారం ఎంతో కీలకమని అన్నారు.

**680 డ్రోన్లు ఉపయోగించాం**

రాష్ట్ర ప్రభుత్వం తుపాను ఎదుర్కోవడానికి ఎంతో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం వల్ల పెద్దగా ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగామని అధికారులు వివరించారు. సహాయక కార్యక్రమాలు కూడా యుద్ధప్రాతిపదికన చేపట్టామని తెలిపారు. బుడమేరు వరదల అనుభవంతో ఈ సారి వరద సహాయక చర్యల కోసం 680 డ్రోన్లు ఉపయోగించామని చెప్పారు. అక్టోబరు 27-29 వ తేదీల మధ్య 82.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని ఇది సాధారణ వర్షపాతం కంటే 9 రెట్లు ఎక్కువన్నారు. 443 మండలాల్లో ఈ తుపాన్ ప్రభావం చూపించిందని, ఈ విపత్తు కారణంగా 3 మృతి చెందారని, 9,960 ఇళ్లు నీట మునిగాయని, 1,11,402 మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. తుపాను సహాయక చర్యల్లో 12 ఎన్డీఆర్ ఎఫ్, 13 ఎస్డీఆర్ ఎఫ్ బృందాలను, 1,702 వాహనాలను, 110 మంది ఈతగాళ్లను వినియోగించామని వెల్లడించారు. 22 జిల్లాల్లో 2,471 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి1,92,441 మందికి పునరావాసం కల్పించామన్నారు.



## స్టోరేజ్ గోడౌన్లు సిద్ధం
# చేసుకోవాలి

టన్నులు రైస్ నిల్వ కోసం గోడౌన్లను సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. డ్రైయర్లు సౌకర్యాలు ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా ఉండేలా కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇందుకు సుమారు 35 బ్యాంకులు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు, పాల్గొన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై సెక్రటరీ సౌరభ్ గౌర్, , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ సూరిబాబు, నాయకులు సత్యనారాయణరాజు, వీరయ్య, లలిత శ్రీనివాస్, పట్టాభి శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.

# మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు

ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు , అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ ప్రధాన మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. కాగా.. ప్రముఖ కవి అందెశ్రీ సోమవారం ఉదయం కన్నుమూశారు. ఇంట్లో కుప్పకూలి పడిపోయిన ఆయనను కుటుంబసభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. ఆయన అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అందెశ్రీ మృతిపట్ల రాజకీయ నేతలు, సాహితీ వేత్తలు, ప్రముఖులు సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితరులు సంతాపం తెలియజేశారు.

# మరిన్ని కేసులు...

ఇప్పటికే కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సీఐడీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

సంచలనం సృష్టించిన అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో జరిగిన అవకతవకలతో జోగి రమేశ్‌కు సంబంధం ఉన్నట్లు సీఐడీ గుర్తించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో వెలుగు చూసిన నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన ప్రయత్నిస్తున్నప్పటికీ, కోర్టు రిమాండ్ గడువును పొడిగిస్తుండటంతో ఆయనకు నిరాశే ఎదురవుతోంది. ఈ ఇబ్బందులు చాలవన్నట్లు, ఇప్పుడు భూముల వ్యవహారాలు కూడా ఆయన్ను చుట్టుముడుతున్నాయి. అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మకాల్లో అక్రమాలు జరిగాయని, దీనిలో జోగి రమేశ్ పాత్ర ఉందని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు, పెడనలో జరిగిన భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించి కూడా ఆయనపై సీఐడీకి ఫిర్యాదులు అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండు వ్యవహారాలపై కూడా కొత్తగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు నకిలీ మద్యం కేసు, మరోవైపు భూముల అవకతవకల ఆరోపణలతో జోగి రమేశ్‌కు కష్టాలు రెట్టింపయ్యాయి. అయితే, ఈ కేసులన్నీ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. తమ నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని వారు మండిపడుతున్నారు.



# యువ మేధకు చుక్కాని.. ఆర్‌టీఐహెచ్

**- యువ పారిశ్రామికవేత్తను ప్రోత్సహించే సరికొత్త చొరవ**
**- కొత్త ఆవిష్కరణలను చేయిపట్టి నడిపిస్తున్న హబ్**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
యువ మేధస్సుకు చుక్కాని రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) అని.. యువ పారిశ్రామికవేత్తలను చేయిపట్టి నడిపించేందుకు, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఈ హబ్, స్పోక్ ద్వారా సరికొత్త చొరవ చూపడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఆర్‌టీఐహెచ్ ఇగ్నైట్ సెల్‌ను ఏర్పాటు చేయగా.. కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులు సందర్శించారు.

అయిదు స్టార్టప్‌ల వ్యాపార నమూనాలను ప్రదర్శిం చగా.. ఆయా స్టార్టప్‌ల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణల రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు ఏర్పాటుచేసిన ఆర్‌టీఐహెచ్ హబ్, స్పోక్‌లు విశేషంగా కృషిచేస్తున్నాయని.. ఇగ్నైట్ సెల్ ద్వారా ఈ హబ్ కార్యకలాపాలు, అందు బాటులో ఉన్న అవకాశాలపై ప్రజలకు అవగాహన కల్పి స్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.






## వైఎస్సార్‌ఎస్ యు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:
రాష్ట్రంలో జరుగుతున్న వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ యత్నాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసాపురం వంశీ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం గుంతకల్లు పట్టణంలోని శస్త్ర ప్రైవేటు జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12 వ తేదీన వైసిపి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో జరగనున్న భారీ ర్యాలీలో విద్యార్థులు కూడా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు గణేష్,మధు, అజయ్, శివ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు రైల్వే డిఆర్‌ఎంతో..అనంత ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంల భేటీ

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:



గుంతకల్లు పట్టణంలో ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న రెండు ప్రధాన సమస్యల పరిష్కా రానికి గాను సోమవారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం లు స్థానిక రైల్వే డిఆర్ఎంతో భేటీ అయ్యారు. గుంతకల్లు పట్టణంలో కసాపురం రోడ్డులో ఇరుకైన రైల్వే మోరీ ఉండడంతో రోజు రోజుకూ ఈ మార్గంలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే ధర్మవరం రైల్వే గేట్ వద్ద కూడా ఇలాంటి పరిస్థితే నెలకొని ఉందన్నారు. ఈ రెండు మార్గాల్లో ప్రజలకు వీలుగా సమస్యను సత్వరం పరిష్కరించాలని వారు డిఆర్ఎం ను కోరారు.

## పులివెందుల మెడికల్ కళాశాల ఫర్నిచరును తరలించడం దారుణం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు(పామిడి):
పులివెందుల లో మెడికల్ కళాశాల ఫర్నిచరును తరలించడం దారుణమని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గుంతకల్లు నియోజకవర్గం పామిడిలో వైసిపి ఐటి విభాగం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య విద్యను ప్రైవేటుపరం చేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పదివేలకు పైచిలుకు విలేజ్ క్లినిక్ లు,550 అర్బన్ హెల్త్ సెంటర్లు, 150 పెద్ద ఆసుపత్రులు, 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తే కూటమి ప్రభుత్వం కొత్త నిర్మాణాలు చేపట్టకపోగా ఉన్న ఆసుపత్రులకు నిధులు ఇవ్వడం లేదు.. ఆరోగ్యశ్రీ 25లక్షలకు పెంచి పేదలకు వైద్యాన్ని చేరువ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఆసుపత్రులకు కనీసం బకాయిలు కూడా చెల్లించడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటు పరం చేయాలన్న యోచనను విరమించుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు దేవేంద్ర,సుభాష్ రెడ్డి, గాదిలింగ, అనుష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారికి ఎలక్ట్రికల్ వీల్ చైర్ పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారులకు ఉపకరణాలు అందించడంలో భాగంగా సోమవారం స్థానిక భవిత కేంద్రంలోని దివ్యాంగులు అశ్విన్ కు ఎలక్ట్రో మోటార్ వీల్ చైర్ అందించారు. జిల్లా కలెక్టర్ అందించిన మోటార్ వీల్ చైర్ ను మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప అందించారు. ఈ ఎలక్ట్రో మోటార్ వీల్ చైర్ విలువ రూ.50 వేలు ఉంటుందన్నారు. కాగా చిన్నారి విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వీల్ చైర్ అందించడం పట్ల అశ్విన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం శాశ్వత దాత బైసాని రాంప్రసాద్, దుర్గాబాయి దేశ్ ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు లలిత, నందిని చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుడ్డంపల్లి వేణురెడ్డిని కలిసిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డిని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వార్డులో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కష్టపడాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వే యాలని వేణు రెడ్డి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు నాయకులు బాబా, సలాం, గంగాధర్, ముదాసీర్, అబ్బు, ఖలీద్, అంజాద్, మంజు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-సిఐటియు పట్టణ కన్వీనర్ రాము పిలుపు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
అనంతపురంలో జరుగుతున్న సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ రాము పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సివిల్ సప్లై గోదాము వద్ద మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. రాము మాట్లా డుతూ, పౌర సరఫరాల శాఖ ఆధీనంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. స్టాక్ పాయింట్ వద్ద విశ్రాంతి గదులు లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి స్టాక్ పాయింట్ వద్ద విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలన్నారు. కోర్టు అడ్డంకులను తొలగించి కార్మికులందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వీటితోపాటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై యూనియన్ నాయ కులు ఎర్రిస్వామి, ప్రసాద్, మురళి, నాగరాజు, రామాంజి, నాగార్జున, మునిరాజ్, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేయూ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలకు ఎంపిక : ప్రిన్సిపాల్ హర్షవర్ధన్

ప్రజాభూమిప్రతినిధి, ధర్మవరం



నవంబర్ 6 , 7వ తేదీలను గుంతకల్లులో జరిగిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గ్రూప్ సి. అంతర కళాశాలల ఫుట్బాల్ ప్రాబబుల్స్ నందు పాల్గొన్న భరత్ కుమార్ రెడ్డి గ్రూప్ ఏ పోటీల నందు బాల్ బాడ్మింటన్ లో రన్నర్స్ గా నిలిచిన తమ కళాశాల జట్టు కెప్టెన్ సాయికుమార్, యూనివర్సిటీ టీంకు ఎంపికయ్యారని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎంపికైన విద్యార్థులను సోమవారం కళాశాల నందు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడా పోటీలు నందు కూడా మంచి స్థానాలలో ఉండటం తమకు గర్వకారణమని, వారిని తాము ఎల్లప్పుడూ తగువిధంగా ప్రోత్సహిస్తామని తెలిపారు. కళాశాల ఇన్చార్జ్ రమేష్, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీనివాసులు, అకాడమిక్ ఇంచార్జ్ కృష్ణయ్య, అధ్యాపక బృందం విద్యా ర్థులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంపై బాలయ్య నోరు విప్పాలి

**-మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తెలుగుదేశం పార్టీకి గర్భగుడి లాంటి హిందూపురం నియోజకవర్గం విస్మరించకుండా హిందూపురం కేంద్రంగా సత్యసాయి జిల్లా ఏర్పాటుపై స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నోరు విప్పాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా విషయంపై సోమవారం ఎం ఎస్ ఎఫ్ నాయకులు హిందూపురం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం తమకూర్చడంతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చెందిన హిందూపురం పట్టణం జిల్లా కేంద్రానికి అనువైన ప్రాంతమన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యానికి హిందూపురం జిల్లా కేంద్రం కాలేదన్నారు. ఆ సమయంలో బాలకృష్ణ జిల్లా కేంద్రం, మెడికల్ కళాశాల కోసం ఆందోళన చేపట్టారని, ఆ ఆందోళనకు తాము సైతం మద్దతు పలకడం జరిగిందన్నారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం స్పందించలేదన్నారు. 2024 ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే హిందూపురం కేంద్రంగా సత్య సాయి జిల్లా ఏర్పాటు చేస్తామని బాలకృష్ణ ఎన్నికల హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన కోసం ఏడుగురు మంత్రులతో సబ్ కమిటీ వేయడం జరిగిందన్నారు. ఆ సబ్ కమిటీ జిల్లాలో ఎక్కడా పర్యటించలేదన్నారు. సబ్ కమిటీ కన్వీనర్ మంత్రి అనగాని సత్యప్రసాద్ బాలకృష్ణ కు అత్యంత సన్నిహితులు కావడంతో తప్పకుండా జిల్లాకు వస్తారని అందరూ ఆశించామన్నారు. అయితే తమ అందరికీ నిరాశే మిగిలిందన్నారు. ఇప్పటికైనా బాలకృష్ణ సినిమాలకు పరిమితం కాకుండా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు, టిడిపికి గర్భగుడి లాంటి హిందూపురంకు న్యాయం చేయడం కోసం నోరు విప్పి మాట్లాడడంతో పాటు జిల్లా కేంద్రం కోసం కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో నాయకులు అనిల్, హరీష్, సతీష్, సంతోష్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో సోమవారం మణేసముద్రంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, కళాశాల పరిపాలన అధికారి గంగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, 1969 సెప్టెంబర్ 24న గాంధీజీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్ఎస్ఎస్ ప్రారంభించడం జరిగిందన్నారు. వివిధ సామాజిక అంశాలపై ప్రజలకు చైతన్యం కలిగించడమే ఈ ప్రత్యేక శిబిర ఉద్దేశమన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు వాలంటీర్లు వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావడం జరుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కేశవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయమ్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.





# సౌరశక్తి అనేది ఎప్పటికీ తరగని సహజ వనరు

**❖ఇది శిలాజ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది❖సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్ ను ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్**

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట
ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం లో భాగంగా ఆర్కా సోలార్ రూట్ ప్లాంటును ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ సోమవారం లాంచనంగా ప్రారంభించారు.జగ్గయ్యపేట పట్టణంలోని సత్యనారాయణ పురం సాయిబాబా గుడి ఎదురుగా పట్టణానికి చెందిన గోపు కిరణ్ కుమార్ ఏర్పాటు చేసిన ఆర్కా సోలార్ పవర్ రూఫ్ టాప్ ప్లాంట్ ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. పట్టణంలో ఈ ప్లాంట్ ను భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టినప్రధానమంత్రి సూర్య ఘర్ – ఉచిత విద్యుత్ పథకం"లో భాగంగా ఏర్పాటు చేయడం విశేషం. ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా వేగవంతంగా అమలు చేస్తున్నా సందర్భంగా పట్టణంలోనూ అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ సౌరశక్తి అనేది ఎప్పటికీ తరగని సహజ వనరు. ఇది శిలాజ ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు.సౌర విద్యుత్ ఉత్పత్తి సమయంలో హానికరమైన వాయువులు లేదా నీటి కాలుష్యం ఉత్పత్తి కాకపోవడం వలన వాతావరణ మార్పులను నియంత్రించడంలో ఇది సహాయపడుతుందని వివరించారు.ఇళ్లపై లేదా వ్యాపార సంస్థలపై సోలార్ ప్యానెల్స్ అమర్చుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకోవచ్చు. స్థానిక వనరుల వినియోగం ద్వారా దేశ శక్తి భద్రత బలపడుతుంది," అని తెలిపారు.అలాగే నెట్ మీటరింగ్ వంటి ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా ప్రజలు తాము ఉత్పత్తి చేసిన అదనపు విద్యుత్తును విక్రయించి ఆదాయాన్ని పొందవచ్చని, సోలార్ వ్యవస్థలకు నిర్వహణ ఖర్చులు తక్కువగా ఉంటాయని వివరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో భారత్ పునరుత్పాదక శక్తి రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది. అదే దారిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సౌరశక్తి వినియోగంలో ఆదర్శంగా నిలుస్తోంది," అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.భవిష్యత్తులో సాంప్రదాయ ఇంధన వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో సౌరశక్తి ఒక శాశ్వత, సమర్థవంతమైన మరియు పర్యావరణహిత పరిష్కారంగా నిలుస్తుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నేతలు శ్రీరాం సాయి ప్రసాద్ , శ్రీరాం చిన్నబాబు ,నూకల కుమార్ రాజా , సోలార్ పవర్ ఆంధ్ర ప్రదేశ్ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, చైర్మన్ గోపు కిరణ్ కుమార్ , సీఈవో గోపి కేతన్ , డైరెక్టర్ గోపు సమీర్ తదితరులు పలువురు పట్టణ ప్రముఖులు నేతలు పాల్గొన్నారు.



## ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా మణిప్రియ

**-అభినందించిన మున్సిపల్ చైర్మన్, జనసేన నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆంధ్రప్రదేశ్ సగర / ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా హిందూపురం నియోజకవర్గం జనసేన పార్టీకి చెందిన మణి ప్రియ నియమితులయ్యారు. ఈ మేరకు ఆమెకు ప్రభుత్వం నుండి నియా మక ఉత్తర్వులు అందాయి. మణి ప్రియ ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులు కావడం పట్ల మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, జనసేన నాయకులు నిమ్మకాయల రాము తదితరులు అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తనపై నమ్మకం ఉంచి ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆమె తెలిపారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తదితర కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్తీక మూడవ సోమవారం ...

## శ్రీ భోగభాగేశ్వర స్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

ప్రజాభూమి, పుట్లూరు.
కార్తీక మూడవ సోమవారాన్ని పురస్కరించుకుని శ్రీ భోగభాగేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తు లు పోటెత్తారు . తెల్లవారుజామున మూడు గంట లకే ప్రత్యేకంగా అభిషేకాలు



అర్చనలు భోగ భాగే శ్వర స్వామిసన్నిధి యందు ప్రదోషకాలం నందు శ్రీ గణపతి హోమం రుద్ర హోమము నవగ్ర హోమము శాంతి హోమం నిర్వహించబడినది సాయంకాలం 5:30 నుండి స్వామివారికి పుష్పాలతో అభిషేక అర్చన పూజా కార్యక్రమం నిర్వహించి తరువాత స్వామి చుట్టూ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించడం జరిగినది. అనంతరం స్వామివారి సన్నిధి యందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## ప్రశ్న మీది.. గొంతు నాది...
-ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన సమస్యలను లోక్ సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులు, ప్రజల నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆహ్వానించారు. విద్యార్థులు, ప్రజల నుంచి వచ్చిన వాటిలో ఉత్తమమైన కొన్ని ప్రశ్నలను ఎంపిక చేసి, వాటిని ప్రజల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వచ్చే పార్లమెంట్ మీటింగ్ లో ప్రస్తావిస్తారు. ప్రశ్నలు పంపించే కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గంలోని విద్యార్థులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు "మీ ఎంపీ పార్లమెంట్లో ఏ ప్రశ్న అడగాలి?" అని పంపే ప్రశ్నల్లో ఎంపికైన వాటిని ఎంపీ పార్లమెంట్లో అడుగుతారు. అంతేకాకుండా, ఎంపికైన ప్రశ్నలు రాసిన వారిని చట్టాలను రూప కల్పన చేసే భారతదేశ అత్యున్నత వ్యవస్థ అయిన పార్లమెంట్ కి ఆహ్వానించి, ఒక రోజు విజిటర్స్ గ్యాలరీలో కూర్చునే అవకాశం కల్పిస్తారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీ ప్రశ్నలను నేరుగా 9618194377, 9885519299 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపగలరు.

## ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల గుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు
-ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి
ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాల గుండా ఖమ్మం,సత్తుపల్లి,హైదరాబాద్,కి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిని ఎంతటి వారైనా సహించేది లేదని పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.సోమవారం జీలుగుమిల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన ఎమ్మెల్యే, ఇటీవలి కాలంలో కొంతమంది అక్రమదారులు తన పేరును ఉపయోగిస్తూ ఇసుక రవాణా వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని సమాచారం అందిందని పేర్కొన్నారు.ఇలాంటి వారు వెంటనే తగిన చర్యలకు గురవుతారని హెచ్చరించారు.తాను పేరు చెప్పి ఎవరు ఇసుకతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడినా వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఇసుక మాఫియాపై ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు
విద్యతోనే అవగాహన అభివృద్ధి సాధ్యపడుతుందని ఏలూరు విజన్ లైన్స్ క్లబ్ ప్రతినిధులు ఎంజె ఎఫ్ లయన్ బివి రమణమూర్తి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జరజాపు రంగారావు, ఎస్ బాబి అన్నారు. సోమవారం దెందులూరు మండలం ఉంద్రాజవరం పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్లు, ఎలేజర్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## పోతునూరు శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజ!బిక్షా కార్యక్రమం
ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు



మండలంలోని పోతునూరు గ్రామంలోని శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో సోమవారం అయ్యప్ప మాలదారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అందరూ సుఖశాంతులతో ఉండేలా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సోమవారం దాత కాళ్ల రంగనాథ్, సుభాషిని దంపతులు ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు, భక్తులకు భక్తిశ్రద్ధలతో భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. దాతలు స్వయంగా బిక్ష వడ్డించి స్వాముల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గంగరాజు, కొండ గురుస్వామి, ప్రసాద్ గురు స్వామి, కమిటీ మెంబర్స్ యండమూరి వెంకటేష్ స్వామి, నున్న శివ భవాని స్వామి, బుద్ధ సాంబశివరావు స్వామి, బిల్లా వీర్రాజు స్వామి ఉన్నారు.

ప్రజలనుంచి సమస్యలను తెలుసుకుని పార్లమెంట్ లో అడిగేందుకు.

# ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొత్త ప్రయోగం

### ప్రశ్న మీది.. గొంతు నాది...

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ ఏ సమస్య తన దృష్టికి వచ్చినా వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం అయ్యేవరకూ పట్టువదలకుండా పనిచేయడం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నైజం. అయితే ఏ నియోజకవర్గంలోనైనా కొన్ని సమస్యలు నాయకుల దృష్టికి రాకుండానే ఉండిపోతాయి. కొన్ని సమస్యలు నాయకుల దృష్టికి తెచ్చినా పలు కారణాల వల్ల దీర్ఘకాలం పరిష్కారానికి నోచుకోవు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రిత్వ శాఖలకు సంబంధమున్న సమస్యలను పరిష్కరించుకునే విధానం



తెలియక ప్రజలు, స్థానిక నేతలు ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. తన దృష్టికి రాని, పరిష్కరించాల్సిన సమస్యలను లోక్ సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినూత్న మార్గం ఎంచుకున్నారు. ప్రజా సమస్యలకు సంబంధించిన ప్రశ్నలను బహిరంగ ప్రకటన ద్వారా విద్యార్థులు, ప్రజల నుంచి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆహ్వానించారు.
ప్రజలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, "మీ ఎంపీ పార్లమెంట్లో ఏ ప్రశ్న అడగాలి?" అని పంపే ప్రశ్నల్లో ఎంపికైన వాటిని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్లో అడుగుతారు. విద్యార్థులు, ప్రజల నుంచి వచ్చిన వాటిలో ఉత్తమ ప్రజా ప్రయోజనంగల కొన్ని ప్రశ్నలను ఎంపిక చేసి, వాటిని ఏలూరు జిల్లా ప్రజల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావిస్తారు. ప్రశ్నలు పంపించే కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గంలోని విద్యార్థులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీ తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రశ్నలు ఆహ్వానించటమే కాకుండా, ఎంపికైన ప్రశ్నలు రాసిన వారిని చట్టాలను రూపకల్పన చేసే భారతదేశ అత్యున్నత వ్యవస్థ అయిన పార్లమెంట్ కి ఆహ్వానించి, ఒక రోజు విజిటర్స్ గ్యాలరీలో కూర్చునే అవకాశం కల్పిస్తానని ప్రకటించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఏలూరు పార్లమెంట్ పరిధిలోని సమస్యలు, అభివృద్ధి పనులపై ప్రశ్నలను పంపాల్సిందిగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ప్రజలు పంపాల్సిన ప్రశ్నలను నేరుగా ఏలూరు క్యాంపు కార్యాలయ ఫోన్ నంబర్స్: 919618194377, ౦91 9885519299 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపవలసిందిగా సూచించారు.

జిల్లా ఎస్పీ కార్యాలయంలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ప్రజల నలుమూలల నుండి వచ్చిన వివిధ పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువు లోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని పోలీసు అధికారు లకు స్పష్టమైన ఆదేశాలు జారీ ఇచ్చినారు.ప్రజల అర్జీలు పునరావృతం కాకుండా, ఒక్కసారి వచ్చిన ఫిర్యాదును పూర్తి స్థాయిలో విచారించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు పోలీసు శాఖ ఒక భరోసా నింపే సంస్థగా నిలవాలి అని ఎస్పీ సూచించారు.ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచే దిశగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు.



సోమవారం జరిగిన కార్యక్రమంలో 49 పిర్యాదు లలో ఎక్కువగా కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులు స్వీకరించి, వాటిపై తగిన చర్యలు చేపట్టారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాలగా సోషల్ మీడియా ద్వారా నేరాలకు పాల్పడుతున్నట్లు, ఈ మధ్య కాలము ప్రజలు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ఇతర ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేస్తున్న విషయాలను ఆసరా చేసుకుని అమాయకమైనటు వంటి ప్రజలకు సైబర్ నేరగాళ్లు ఫోనులు చేసి మీకు వచ్చినటు వంటి పరికరాలు మీవి కాదని అది రిటర్న్ చేయడం కొరకు ఓటిపి ని తెలియజేయాలని ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తలు వహించాలని, వేరేక్కరికి వెయ్య వలసిన డబ్బులు మీ అకౌంట్లో జమ అయినట్లుగా కొంత మంది ఫోన్లు చేసి సదరు ఎకౌంటు కు ఓటిపి పంపిస్తున్నామని దానిని దయ వుంచి వెనక్కి తెలియ జేయాలని చెప్పే టటు వంటి మాటలు నమ్మవద్దని, అటువంటి వారి వద్ద నుండి వచ్చే ఫోన్ నెంబర్ యొక్క వివరాలను వెంటనే 1930 కి సమాచారం ఇచ్చిన ఎడల సైబర్ సెల్ అధికారులు మీకు సహాయ సహకారాలు అందిస్తారని జిల్లా ఎస్పీతెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్ల అదనపు ఎస్పీ(అడ్మిన్) ఎన్ సూర్య చంద్రరావు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

### పెదపాడు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు
స్కిల్ కాంపిటీషన్స్, క్రీడా పోటీలలో పెదపాడు శ్రీ కాకరాల చంద్రశేఖర రావు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై తమ సత్తాను చాటుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల ఏడో తేదీన పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన ఏలూరులో స్కిల్ కాంపిటీషన్స్ జరిగాయని అన్నారు.వృత్తి విద్యకు సంబంధించి పది విభాగాలలో నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు నాలుగు ప్రాజెక్టు తయారు చేసి పోటీల్లో పాల్గొన్నారన్నారు.వీటిలో రెండు



ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయని అన్నారు. బ్యాంకింగ్ సిస్టం, టైప్స్ ఆఫ్ ఇన్సూరెన్స్ అనే ప్రాజెక్టులను తమ పాఠశాల విద్యార్థులు కే అక్షయ, వి చంద్రశ్రీ, ఎన్ రుద్ర సాయి తేజ, ఆర్ కావ్య శ్రీలు తయారు చేశారన్నారు.


**రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక**

ఈనెల 8న దెందులూరు మండలం గోపన్నపాలెంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలు లోపు విభాగంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో తమ పాఠశాలకు చెందిన రాపాక .శ్యాంసుందర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని అన్నారు. విజేతలైన విద్యార్థులతో పాటు వారికి సహకరించిన పాఠశాల పిడి కె .నీలవేణి, ఐ టి ఉపాధ్యాయులు భాష, రాజేష్లను హెచ్ ఎం వెంకటేశ్వరరావు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో శానిటేషన్ సిబ్బందికి నరకయాతన

### కమిషనర్ నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం
మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ కు నిధులు కొరత వలన మరియు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సరైన సౌకర్యాలు పరికరాలు అందుబాటులో లేకపోవడంతో పాటు మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది.వివరాల్లోకి వెళితే జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ రాష్ట్రంలో అత్యధిక పన్నులు వసూలు చేసే లాభదాయక పట్టణాలలో ఒకటి అయితే పట్టణ అభివృద్ధి దిశగా మున్సిపల్ యంత్రాంగం చూపిస్తున్న నిర్లక్ష్యం ప్రజలను విసిగిస్తోంది ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించేందుకు



ఉపయోగించే వాహనం గత 20 రోజులుగా పాడైపోయి నిలిచిపోయినా ఇప్పటివరకు దానికి ప్రత్యామ్నాయ సదుపాయం కల్పించకపోవడంపై మున్సిపల్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు శానిటేషన్ సిబ్బందికి చెత్త సేకరణ పరికరాలు సరఫరా చేయకపోవడం పబ్లిక్ కోసం అవసరమైన బ్లీచింగ్ పౌడర్ కూడా అందుబాటులో లేకపోవడం వల్ల పట్టణం మొత్తం దుర్వాసనతో నిండిపోయి విషపు కొరలులా మారిందని ప్రజలు వాపోతున్నారు.మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోనే చెత్త వాహనాలను నిలిపి ఉంచి వాటిని మరమ్మతు చేయకపోవడం స్థానికులలో అనేక అనుమానాలకు దారితీస్తోంది.
రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఇప్పటికైనా అధికారులు చురుకుదనం ప్రదర్శించి శానిటేషన్ కార్మికులకు అవసరమైన పరికరాలు వాహనాలు శుభ్రతా సదుపాయాలు కల్పిస్తే మాత్రమే పట్టణం ఈ దుర్వస్థితి నుంచి బయటపడగలదని పేర్కొన్నారు.

## భక్తులకు యునైటెడ్ కాపు వనితా క్లబ్ సేవలు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
యునైటెడ్ కాపు వనితా క్లబ్ వారు క్షీరరామ లింగేశ్వర స్వామి గుడికి 3వ సోమవారం నాడు స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులకు ప్రసాదం పంపిణీతో పాటు వాటర్ పాకెట్లు కూడా అందించారని అధ్యక్షురాలు డాక్టర్ మౌని కావలి తెలిపారు.ప్రసాదం పంపిణీకి సహకరించిన దాతలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కాటికి అర్చనా, ఖజాంచి తోట గాయత్రీ, ఐపీపీ యమన విజయలక్ష్మి, డి. రామలక్ష్మి, కొత్తపల్లి పద్మావతి, సుజాత, బంగారు మణి, గున్నం సూర్యవతి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం.. శైవ క్షేత్రాల్లో మార్మోగుతున్న శివనామస్మరణ



ప్రజా భూమిప్రతినిధి-దెందులూరు
కార్తీక సోమవారం పురస్కరించుకొని వేకువ జాము నుంచి మహిళలు దీపారాధనలు నిర్వహించారు. శైవ క్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. భక్తులు శివాలయాలను దర్శించి, పుణ్య స్థానాలు ఆచరించి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. దెందులూరు గ్రామంలోని ఒకటో వార్డులో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ విశ్వనాథ స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వెంకట రాంబాబు, శ్రీనివాసరావు, వార్డ్ మెంబర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## జే ఆర్ జి ఏఎస్పీని కలిసిన "కోట" వైఎస్ఆర్సిపి నాయకులు



ప్రజా భూమిప్రతినిధి-కామవరపుకోట
అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుష్మిత ని జంగారెడ్డిగూడెం వారి కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందచేసిన కామవరపు కోట మండల వైసీపీ కన్వీనర్ రాయంకుల సత్యనారాయణ, ఏలూరు జిల్లా సెక్రటరీ ముప్పిడి శ్రీను, ఏలూరు జిల్లా యస్సి ఎస్టీ కేసెస్ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు గుర్రాల రవి కుమార్, కామవరపుకోట మాజీ టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్,చలమాల రాజేష్ కుమార్ ,ఇళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
పాలకొల్లుమండలం, బ్యాంకు వీధికి చెందిన చెందిన పచ్చిపులుసు కాశీ విశ్వనాథ్ ఒక ప్రైవేట్ బ్యాంకులో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న అతని కుమారుడు మోహిత్ వెంకట్ సూర్య గుప్తా ఐదు నెలల ముందు ఒక కారు వెనుకకు అతివేగంగా వచ్చి కాలు పై ఎక్కడంతో కాలు విరగడంతో ఒక ఐదు ,ఆరు నెలలు మంచానికి పరిమితమై స్కూల్ కి కూడా దూరమయ్యాడు. తండ్రి ఒంటరి సంపాదన మీద ఇల్లు గడవడం చాలా కష్టమైనప్పుడు ఏమైనా సహాయం చేయమని జై భీమ్ యువసేన ఫౌండేషన్ వారిని అడగడంతో ఈ రోజు జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులు ఈరోజు విరాళం 12వేల రూపాయలు అందించడం జరిగింది .జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ సేవ అవార్డు గ్రహీత గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ నీతులు చెప్పే లక్ష నాలుకల కంటే సాయం చేసే ఒక చేయి చాలా గొప్పది అని నిరూపిస్తున్న పౌండేషన్ సభ్యులందరూ చిరు ఉద్యోగులే, కష్టజీవులే తన తోటి వారి బాధను చూసి చలించిపోయే మంచి మనసులు ఉన్న సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.
అదేవిధంగా ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవతావాది రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ పదిమంది చెప్పుకునేంత డబ్బు నీ దగ్గర లేకపోయినా కష్టంలో ఉన్నవారికి సా యం చేసే మంచితనం ఉంటే మిమ్మల్ని మించిన లిఐశ్వర్యవంతులు ఉండరు అని ఈ సందర్భంగా సభ్యులందరినీ అభినందించారు. జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బుంగ సంసోన్ , రావి అబ్రహం, వర్ధనపు ప్రవీణ్ మొదలైన వారు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ,కోనసీమ 5

మంగళవారం 11, నవంబర్ 2025

# మీ డబ్బు మీ హక్కు ఆర్బిఐ అవకాశం కల్పించింది

## కలెక్టర్ మహేష్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

వివిధ బ్యాంకులలో లావా దేవీలు జరగని బ్యాంక్ ఖాతాలోని సొమ్మును తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ మీ డబ్బు మీ హక్కు నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు నెలల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను బ్యాంక్ అధికా రులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 ఏళ్ళు అంతకు మించి లావాదేవీలు జరగని బ్యాంకు ఖాతాల్లో సొమ్మును బ్యాంకులు తిరిగి ఇచ్చేయడం జరుగుతుందన్నారు. మీ డబ్బు మీ హక్కు నినాదంతో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న



క్లెయిమ్ చేయని లేదా మరిచి పోయిన ఆర్థిక ఆస్తులను తిరిగి పొందే అవకాశం కల్పించిందన్నారు. ప్రజలు బ్యాంకుల్లో డిపాజిట్లు చేయడం,షేర్లు,మ్యూచు వల్ ఫండ్లు, బీమా పాలసీ లు,ఇతర ఆర్థిక సాధనాల లో పెట్టుబడులు పెట్టడం ద్వారా తమ కుటుంబ భవిష్యత్తును సురక్షితం చేసుకుంటున్నారని, కొన్ని సందర్భాల్లోఈ ఆస్తులు లబ్దిదారులకు చేరక పోవడానికి లోపం వంటి కారణాలు ఉన్నా యన్నారు. మీ డబ్బు- మీ హక్కు. ప్రచార కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఖాతాదారుల మరణం చిరునామా మార్పు లేదా నామిని వివరాల లోపం వంటి కారణాలు ఉన్నాయన్నారు. మీ డబ్బు- మీ హక్కు .ప్రచార కార్యక్రమం ద్వారా పౌరులు తమ పేరు మీద ఉన్న క్లైమ్ చేయని నిధులను గుర్తించి సరైన పత్రాలు సమ ర్పించడం ద్వారా సులభంగా క్లైమ్ చేసుకోవడానికి ఆర్బీఐ అవకాశం కల్పిస్తోందని ఆయన తెలిపారు. ఆర్బీఐ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ విధంగా కోనసీమ జిల్లాలో 4,70,690 బ్యాంకు ఖాతాలలో రూ 82.66 కోట్లు ఉన్నాయని, వీటిలో వ్యక్తిగత ఖాతాలు 4,58, 644 లు ఉండగా వీరి ఖాతాలలో రూ 66.27 కోట్లు ఉన్నాయని, సంస్థాప రమైన 6984 ఖాతాలు ఉండగా వీరి బ్యాంకు ఖాతాలలో రూ 12.26 కోట్లు ఉండగా,, ప్రభుత్వ రంగం లో 5,062 బ్యాంకు ఖాతాలలో రూ 4.13 కోట్లు ఉన్నాయని తెలిపారు.వీటికి సంబంధించిన వ్యక్తులు, సంస్థల ప్రతినిధులు సరైన ధ్రువపత్రాలతో ఈకేవైసీ పూర్తి చేసి, తమ సొమ్మును తిరిగి పొందవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి కేశవ వర్మ. ఇతర బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నవంబర్ 11వ తేదీన ఉప్పలగుప్తంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీకి సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

నవంబర్ 11 వ తేదీ మంగళ వారం ఉప్పలగుప్తం మండల పరిధిలో ఉప్పలగుప్తం గ్రామంలో ఏర్పాటుచేసిన ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు శంకు స్థాపన ఏర్పాట్లపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11 వ తేదీ మంగళ వారం మధ్యాహ్నం సమయంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లాంఛనంగా శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ నిర్మాణాలు ద్వారా పారిశ్రామిక రంగ అభివృద్ధినీ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుం దన్నారు ఉప్పలగుప్తం నందు ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ వర్చువల్ విధానంలో శంకు స్థాపన జరగను న్నదన్నారు తద్వారా స్థానిక కొబ్బరి కోకో మత్స్య ముడి సరుకు విలువ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు లభిస్తాయన్నారు. అదేవిధంగా స్థానికంగా ప్రజానీకం సుస్థిరజీవనోపాదులు పొందేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. స్థానికంగా లైవ్ స్క్రీనింగ్ పార్కు నందు ఏర్పాటు చేసి గ్రామస్తులు వర్చువల్ విధానం ద్వారా తిలకించేందుకు చర్యలు గైకొనాలన్నారు. క్లస్టర్ పార్క్ వెళ్లే మార్గాలు, టెంట్లు, కుర్చీలు వంటి వసతులు కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి, ఆర్డీవో కొత్తపేట పి శ్రీకర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎన్ అరుణ, సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ పద్మజ, ఏ పి డి డి రాంబాబు, పంచాయతీ రాజ్ ఎస్సీ పి రామ కృష్ణా రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ ఏ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ అర్జీకి పారదర్శకత, నాణ్యతతో పరిష్కారం చూపాలి

### కలెక్టర్ అర్.మహేష్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

పి. జి.ఆర్. యస్. లో అందిన ప్రతి అర్జీకి పారదర్శకత, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు ఆర్ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు అధ్యక్షతన నిర్వ హించారు. జిల్లాకలెక్టరుతో పాటు డి ఆర్వో కే మాధవి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినే టర్ జి మమ్మీ,డి ఎల్ డి ఓ రాజేశ్వరరావు లు సుమారుగా 230 అర్జీలు స్వీక రించారు. ఈ నందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమ స్యలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపుతూ ప్రభుత్వ పనితీరు పట్ల విశ్వసనీయతను పెంపొందించాలన్నారు. అధికారులు వారి వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి మరియు అధ్యయనం చేసి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోపుగానే పరి ష్కారం



చూపాలన్నారు. ఒక్కోసారి ఫిర్యాదు పరిష్కారానికి కొంత సమయం అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారులతో స్వయంగా అధికారులు మాట్లాడాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెనువెంటనే సంబంధిత శాఖకు ఎండా ర్స్ చేసి పంపాలని, అర్జీలు రీఓపెన్ కాకుండా నమస్యలు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ కే మాధవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలకు పరిపూర్ణమైన పరిష్కారాలను అందించడమే లక్ష్యంగా అధికారులు పని తీరు ఉండాలన్నారు వేదిక ద్వారా అందిన విన్నపాలు, ఫిర్యాదుల పరిస్థితిని పూర్తిగా పరిసీలించడం, ప్రతి అంశాన్ని సంబంధిత అధికారులకు అప్పగించి గడువులోగా పరిష్కరించడానికి ఆదేశాలు ఇవ్వడం విన్నపాలు పదేపదే పునరావృతం కాకుండా సమగ్రంగా అధ్యయనం చేసి శాశ్వతంగా నూటికి నూరు శాతం పరిష్కరించేలా చర్యలు గైకొనా లన్నారు పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరి ష్కరించడానికి స్పెషల్ మానిటరింగ్ చేయాలన్నా రు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట**

జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈసోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత కిర్లంపూడి మండలం శృంగరాయుని పాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు స్వర్గీయబొజ్జపు మాధవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బొజ్జపు శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్న క్యాంటీన్ కు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గం



పేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర ఆర్యవైశ్య కొత్త కొండబాబు, భూపాల పట్నం ప్రసాద్, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, సర్పంచ్ పట్టు చంటిబాబు, ఎంపీటీసీ గారగా గోవిందు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గోడే బాల, మాజీ ఎంపీటీసీ బొజ్జపు నాగేశ్వరరావు, రాయి సాయి, పీలా మహేష్, బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, య ల్లమిల్లి సీఎం, కోడూరి రమేష్, మారిశెట్టి గంగ, ఎండి కాజా, మాజీ ఎంపీటీసీ అల్లుమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట కోనేటి వద్ద నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన.



**ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట**

కాకినాడ జిల్లా జగ్గంపేట కోనేటి వద్ద నూకాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన మహోత్సవం జరిగింది. ఈ మహోత్సవానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ముఖ్య అతిథులుగా హాజరై ఆలయ నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేసి శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, జగ్గంపేట ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్,జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులుమొరుకుర్తిరాజుమాట్లాడుతూ జగ్గంపేట గ్రామ పెద్దలు, ప్రజలు సహకారంతో కోనేటి వద్ద కోరిన కోర్కెలు సిద్ధించే అమ్మవారు నూకాల అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి సోమవారం ముహూర్తం ఖరారు చేయడంతో గ్రామ పెద్దలు చేతుల మీదుగా భూమి పూజ చేసి శంకుస్థాపన నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, బీసీ నేత పీలా మహేష్, మాజీ యాదవ సంఘం అధ్యక్షులు వైభోగల శ్రీనివాస్ యాదవ్, నల మాటి ఆనంద్, వెలిశెట్టి బుజ్జి, కోడూరి రమేష్ , బాలు రెడ్డి, పురంశెట్టి వీరబాబు, చెలికాని హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్రిపాక శివ కేశవుల ఆలయాలను, ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్న అరుణాచల మాధవి అమ్మ.



**ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట**


తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆహ్వానం మేరకు, ప్రముఖ నాయనార్ల చరిత్రకారిణి,ఆధ్యాత్మిక ప్రవచనకర్త, అరుణాచల మాధవి అమ్మ జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన ఉన్న శివ కేశవుల క్షేత్రం దర్శించుకున్నారు. వారికి ఆ క్షేత్రం యొక్క విశిష్టత కోటి పార్దివ లింగాలు తయారుచేసి ఏలేరు నదిలో నిక్షిప్తం చేయడం, శివ కేశవుల విగ్రహ ప్రతిష్ట ,త్వరలో జరగబోయే కోటి రాతి లింగాల ప్రతిష్ట గురించి, ఆలయ విశిష్టత గురించి, మాధవి అమ్మ కి ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు.జ్యోతుల నెహ్రూ మణి దంపతులు ఆమెను ఘనంగా స్వాగతించి ఆలయమంతా తిలకింపజేశారు. జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్తీక మాసంలో, ఆఖరి సోమవారం రోజున, శివ కేశవుల ఇరువురికి ఒకేసారి పంచామృత అభిషేకాలు, ఏలేరు లో ప్రవహిస్తున్న నదీ జలాలతో 108 బిందులు తో జలాభిషేకం మహోత్సవం గురించి,అమ్మకితెలియజేశారు,ఈ సందర్భంగామాధవి అమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ చాలా ఆధ్యాత్మిక సంపదను పొందిన వ్యక్తి, వారి యొక్క సేవలు ఆ పరమేశ్వరుడు వెంకటేశ్వర స్వామి వారి స్వీకరిస్తున్నారు. అందుకే వారితో మహత్కార్యాలుచేయిస్తున్నారని వారి ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు, యొక్క పుణ్యక్షేత్రం చాలా పవిత్రమైనది ఏలేరు జలాలతో జ్యోతిర్లింగాలతో శివ కేశవులతో ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం ఈ యొక్క క్షేత్రాన్ని పరిసర ప్రాంత ప్రజలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ సద్వినియోగం చేసుకొని ఈ క్షేత్రాన్ని దర్శించుకుని శివ కేశవులు యొక్క కరుణాకటాక్షాలు పొందాలని తెలియచేశారు.ఈ కార్యక్రమానికి మాధవి అమ్మని తీసుకురావడమే కాకుండా వారిని క్షేమంగా గమ్యస్థానానికి వెళ్లే వరకు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగేంద్ర చౌదరి బాధ్యత వహించారు.ఈ కార్యక్రమంలో అమ్మని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కేంద్ర ప్రభుత్వ పంట నష్టం అంచనాల బృందం జిల్లాలో పర్యటన

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

మంగళ వారం కేంద్ర ప్రభుత్వ పంట నష్టాల అంచనా బృందం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించి పంటనష్టాలను శాస్త్రీయంగా అంచనా వేస్తారని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు అధికారులతో కేంద్ర బృందం పర్యటన ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట మండలంలో కేంద్ర బృందం పర్యటించనున్నదని కొత్త పేటలో జిల్లావ్యాప్తంగా పంట నష్టాలపై చిత్రీకరించిన ఛాయాచిత్రాలతో జరిగిన పంట నష్టాలు ప్రతిబింబించేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పంట నష్ట అంచనాలపై వీడియో క్లిప్పింగులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపొందిం చాలని సూచించారు. పంట నష్టాలపై సంబంధిత అధికారులు జిల్లాలో తుఫాన్ మూలంగా సంభవించిన పూర్తి నష్టాల వివరాలను కేంద్ర బృంద సభ్యులకు వివరించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారి బోసుబాబు తుఫాన్ ప్రభావంతో జరిగిన ఖరీఫ్ పంట నష్టాలను, పౌరసర ఫరాల జిల్లా మేనేజర్ పి శ్రీనివాస్, తుఫాన్ కు ముందుకు టార్గెట్ అంచనాలు తు ఫాను మూలంగా జరిగిన పంటనష్టాలపై డామేజీని మూలంగా తగ్గిన టార్గెట్ అంశాలను తెలియజేయా లన్నారు. అదేవిధంగా రంగు మారిన ధాన్యం తేమ శాతాలను బృంద సభ్యులకు తెలియజేయాలన్నారు. రహదారులు భవనాల , పంచాయతీరాజ్ శాఖలు రోడ్ల గురించి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న సీపీ డబ్ల్యూ స్కీమ్స్ ఓహెచ్ఎస్ ఆర్లు వివరాలను తెలియ జేయాలన్నారు. తుఫాన్ సంభవించినప్పుడు చేపట్టిన రిస్క్యూ ఆపరేషన్ తుఫాన్ అనంతరం చేపట్టిన సహాయ పునరావాస ఉపశమన కార్యక్రమాలను ప్రజాభిప్రాయాన్ని సంతృప్తి స్థాయిలను తెలియజేసేం దుకు లబ్ధిదారులను ఆహ్వా నించాలన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ వారు తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాల ను బృందానికి నివేదించా లన్నారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి ఆర్డిఓ పి శ్రీకర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్, ఇ ఏవీఎస్ రాజన్, పంచాయతీరాజ్ ఎస్. ఇ పీ రామకృ ష్ణారెడ్డి ఆర్ అండ్ బి ఎస్. ఇ బి రాము. ఏపీఈపీడీ సీఎల్ ఎస్. ఇ. బి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వీరవరం గ్రామంలో నందీశ్వరుడు విగ్రహం ఆవిష్కరించిన తుమ్మలపల్లి రమేష్



**ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట**

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్మించిన నందీశ్వరుడు విగ్రహం ఆవిష్కరణ అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యాయ్యి నందీశ్వర విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మరో విశిష్ట అతిథిగా కాకినాడ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. అనంతరం జరిగిన అన్నసంతర్పణ లో పాల్గొని తుమ్మలపల్లి రమేష్ పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు.ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ తోట గాంధీ,ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు వీరవరం జనసేన నాయకులు మాదారపు వీరబాబు, జేజేలు గురువు గారు,మాదారపు సుబ్బారావు, మెడిబోయిన శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడుగు జయబాబు, మాదారపు గౌరీ శంకర్, పవర్ గణేష్,పులి వెంకట రంగారావ్, సుంకర రాజా, కూనపురెడ్డి గొల్లబాబు,గంధం ప్రభాకర్, ఎల్లపు దొరబాబు, చిక్కాల భగవాన్, దేగల విజయ్ కుమార్, మండపాక శివ,గోన శివ,అడబాల వీరబాబు, గోకేడ ప్రసాద్, మలేపల్లి రాజు, వంశి తదితరులు పాల్గొన్నారు.

## విలసవిల్లి సర్పంచ్ సలాది ఊర్మిళాదేవిని సత్కరించి చేనేత కార్మికులు

**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**



ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామములో చేనేత కులానికి చెందిన (దేవాంగ, కర్ణబత్తుల,పద్మశాలీ) కులాలకు సర్వే నెం.166/28 లో వీవర్స్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణం కొరకు గత జగనన్న ప్రభుత్వములో ఈ చేనేత సొసైటీ బిల్డింగ్ నిర్మించ డానికి సర్పంచ్ ఊర్మిళాదేవి సతీష్ దంపతులు చాలా కృషి చేయటంతో చేనేత కార్మికులు ఊర్మిళాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ బిల్డింగ్ నిర్మించే స్థలం గ్రామ కంఠం భూమిగా ఉండుటచేత అప్పుడు నూతన బిల్డింగ్‌దనిర్మించడానికి రెవిన్యూ అధికారులు అనుమ తులు ఇవ్వకపోవడంతో గ్రామ సర్పంచ్ ఊర్మిళాదేవి సతీష్ గ్రామ,మండల, జిల్లా రెవిన్యూ అధికారులను కలిసి ఈ సమస్యను పరిష్కరించి ఈ స్థలములో బిల్డింగ్ నిర్మాణం జరగడానికి చాలా పాటు పడ్డారని అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ మద్యకాలంలో నూతన చేనేత సొసైటీ బిల్డింగ్ పనులు ప్రారంభించిన కార్యక్రమంలో సర్పంచ్ కూడా పాల్గొని అభివృద్ధికి సహకరించినప్పటికీ గ్రామంలో అభివృద్ధిని వార్వలేని కొంతమంది వ్యక్తులు ఈ విషయంలో బురద చల్లాలని చూసారని, అటువంటి ఏమి పట్టించుకోవద్దని కోరారు.సర్పంచి దంపతులు మా చేనేత కార్మికులకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మేము ఎన్నటికీ మర్చిపోలేమనీ, గ్రామాల్లో సంస్కరణ లేని వ్యక్తుల మాటలు పట్టించుకోవద్దని కోరుతూ ఈ చేనేత సొసైటీ భవననిర్మాణానికి, పంచాయితీ నుండి అనుమతులు యిప్పించ వలసినదిగా వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటి అధ్యక్షులు సలాది సతీష్,బళ్ళ నాగ సతీష్,.ఆశపు వీరభద్రరావు,తాళ్ళ మల్లిఖార్జున రావు, కారుపర్తి గిరిజాపతి, కాశిన అప్పారావు ( కడి) సూర్యప్రకాశరావు, పప్పు రామన్న', గుమ్మడి నీలకంటేశ్వరావు, పుత్సల చిన వెంకటేశ్వరావు, గంపల పల్లపు సుబ్బారావు, బళ్ళ సత్యనారాయణ, పప్పు బాల శివ శంకర రావు తదితర చేనేత సోదరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 11 నవంబర్ 2025


# కోటా బియ్యం దందాకు కట్టడి!

## - జిల్లాకు చేరిన 32 ర్యాపిడ్ కిట్లు

ప్రజా భూమి ప్రతినిధి, గుంతకల్లు:
పేదల బియ్యం పక్కదారి పట్టకుండా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందిస్తున్న బియ్యం అక్రమంగా నిల్వ చేస్తే సులభంగా గుర్తించేలా ర్యాపిడ్ కిట్ల ద్వారా అడ్డుకట్ట వేయడానికి ముందుకొచ్చింది. బియ్యం పట్టుకున్న చోటే తనిఖీల కోసం సమయం వృథా చేయకుండా వెంటనే గుర్తించే అవకాశం ఈ కిట్ల ద్వారా సాధ్యమవుతుంది. ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా సంబంధిత పార్టీలకు చెందిన నాయకులు చౌక బియ్యాన్ని చక్కగా కొట్టేసి భారీగా వెనకేసుకున్నారు. క్షేత్రస్థాయిలో సరైన తనిఖీ వ్యవస్థ కరువైంది. కూటమి ప్రభుత్వం చౌక బియ్యాన్ని క్షణాల్లో గుర్తించే విధంగా ప్రత్యేక కిట్లు అవసరమని భావించి వీటిని పంపిణీ చేసింది. అనంతపురం జిల్లాకు ఇప్పటికే 32 కిట్లను ప్రభుత్వం సరఫరా చేసింది. వీటి వినియోగంపై ఇప్పటికే తనిఖీ అధికారులకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్లు, విజిలెన్స్, పౌరసరఫరాల అధికారులకు వీటిని అందించనున్నారు. గతంలో బియ్యం పట్టుకున్న సందర్భాల్లో నమూనాలు సేకరించి ల్యాబులకు పంపించేవారు. అక్కడి




నుంచి నివేదిక వచ్చి నిగ్గు తేల్చడానికి చాలా రోజులు పట్టేది. ఈలోగా అక్రమార్కులు తెరచాటు చక్రం తిప్పేవారు. ఇప్పుడు బియ్యం పట్టుకున్న వెంటనే ద్రావకాలతో తనిఖీ చేసి నిర్ధారించే ప్రత్యేక కిట్లు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఘటన స్థలంలోనే గుట్టు విప్పే అవకాశం ఉంది. దీంతో అక్రమార్కులు తప్పించుకునే అవకాశం ఉండదు.

**ఆలస్యానికి ఇక చెక్:** జిల్లాలో 1645 రేషన్ దుకాణాల ద్వారా పేదలకు బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో చాలా ప్రాంతాల్లో రేషన్ బియ్యం వ్యాపారం నేటికీ కొనసాగుతోంది. తనిఖీలు తగ్గిపోవడం, ప్రతినెలా మామూళ్ల మత్తులో తనిఖీలు చేయడం లేదు. వీధి వ్యాపారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న మిల్లర్లు వాటిని పెద్ద ఎత్తున సొంత గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. ఇంకొందరు ముఠాగా ఏర్పడి కార్డుదారులకు ఎంతో కొంత డబ్బులు చేతుల్లో పెట్టి నేరుగా మిల్లర్లకు లోడు చేరవేస్తున్నారు. మిల్లర్ల వద్ద ఉన్నది రేషన్ బియ్యమా..? కాదా అని తేల్చే వీలు ఇంతవరకు లేదు. దీనినే అవకాశంగా మార్చుకుంటూ ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

**గుర్తించడం ఇలా:** పేదలకు పోషకాలు అందించేందుకు చౌక బియ్యంలో ఐరన్, బి 12, పోలిక్ యాసిడ్ వంటి పోషకాలు, రసాయనాలు ఉండవు. బియ్యం పట్టుకున్న తర్వాత దానిలో 50 గ్రాముల బియ్యాన్ని ఒక ప్లేటులో తీసి.. ఈ బియ్యం మొత్తం తడిసేలా హైడ్రో క్లోరిక్ యాసిడ్ చల్లుతారు. దీనిలో 10 శాతం థియో సైనేట్ ద్రావణాన్ని పోస్తారు. ఇలా చేసిన వెంటనే ప్రత్యేక పోషకాలు ఉన్న చౌక బియ్యం ఎరుపు రంగులోకి మారిపోతాయి. సాధారణ బియ్యం అయితే రంగు మారకుండా యథా స్థితిలో కనిపిస్తాయి. ఇలా చౌక బియ్యాన్ని క్షణాల్లో గుర్తించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

# కో - ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ సేవలను వినియోగించుకోండి!

**- గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు గుంతకల్లు బ్రాంచి ప్రారంభోత్సవం కార్యక్రమంలో అనంత ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**




ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:
కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొంది సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజలను కోరారు. ఈ మేరకు గుత్తి కో - ఆపరేటివ్ టౌన్ బ్యాంకు బ్రాంచి గుంతకల్లు పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన కాంప్లెక్స్ లో సోమవారం అనంతపురం ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ తక్కువ వడ్డీతో రుణాలను అందించేందుకు గుంతకల్లు పట్టణ ప్రజలకు గుత్తి కో - ఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలకవర్గం గుంతకల్లు పట్టణంలో బ్రాంచి ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ వడ్డీకి రుణాలు పొందాలని కోరారు. అలాగే రుణాల కోసం బ్యాంకులకు వచ్చే వారు తాకట్టుపెట్టే వారి ఆస్తులు అసలువో, బినామీవో పరిశీలించుకున్న తరువాతే అలాంటి వారికి రుణాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బ్యాంకు పాలకవర్గానికి, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, మాజీ ఎమ్మెల్యే కొట్రికె మధుసూదన్ గుప్త, టిడిపి అనంతపురం జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, ఎమ్మెల్యే సోదరుడు, గుంతకల్లు టిడిపి ఇంచార్జి గుమ్మనూరు నారాయణస్వామి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి, గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్, గుత్తి, టిఆర్ఎస్ టౌన్ బ్యాంక్ బ్రాంచ్ల మేనేజర్లు మహేష్, పాలకవర్గ సభ్యులు, బ్యాంకు సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరం చేనేత పరిశ్రమకు కొత్త ఊపిరి - మెగా క్లస్టర్ ఏర్పాటుతో వేలాది మందికి ఉపాధి .. హరీష్ బాబు





ప్రజా భూమి, ధర్మవరం
ధర్మవరం నియోజకవర్గంలోని చేనేత కార్మికుల ఎన్నో ఏళ్ల కల నేడు సాకారమైంది అని మంత్రి కార్యాలయం ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో మంగళవారం ధర్మవరం మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్‌కు భూమి కేటాయించేందుకు ఆమోదం లభించింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం వెనుక రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ, కృషి ఉంది. ఆయన నిరంతర ప్రయత్నాల ఫలితంగా ధర్మవరం చేనేతల ఆత్మగౌరవానికి కొత్త ఊపిరి లభించింది అని హరీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్దసంఖ్యలో చేనేత కార్మికులు పట్టణంలోని కదిరిగేట్ వద్ద ఉన్న చేనేత విగ్రహానికి పూలమాలలు వేసి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..“ధర్మవరం చిరకాల వాంఛ నెరవేర్చినందుకు మా హృదయపూర్వక ధన్యవాదాలు మా నాయకుడు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ 2024 ఎన్నికల ప్రచార సమయంలో ఆయన ధర్మవరం చేనేత కార్మికుల అభ్యున్నతికి మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నేడు నిలబెట్టుకున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో, మాటకు కట్టుబడి అహర్నిశలు ప్రజల కోసమే శ్రమించే నాయకుడు సత్యకుమార్ యాదవ్ ను మించిన వారు లేరని మేము గర్వంగా చెప్పగలం. ఈ నిర్ణయం ధర్మవరం అభివృద్ధి చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది” అని అన్నారు. “ఈ క్లస్టర్ స్థాపనతో వేలాది చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుంది. స్థానికంగా ఉత్పత్తి, మార్కెటింగ్, ఆధునిక సాంకేతికతతో చేనేత పరిశ్రమకు కొత్త ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుంది. చేనేతలకు శ్రమకు గౌరవం దక్కే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి” అని హరీష్ బాబు తెలిపారు.

# ధర్మవరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దే దిశగా బీజేపీ చొరవ

## ప్రతి వార్డు పరిశుభ్రంగా - ప్రతి ఇంటికి నీరు సమయానికి అందించాలి : హరీష్ బాబు సూచన



ప్రజా భూమి, ధర్మవరం
ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మున్సిపాలిటీ శానిటరీ అధికారులతో, వాటర్ లైన్మెన్ తో సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ శానిటరీ అధికారులు పట్టణంలోని ప్రతి వీధి, ప్రతి వార్డు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకుండా చెత్తాచెదారం, డ్రైనేజీ వ్యవస్థలను పూర్తిగా శుభ్రపరచాలని ఆదేశించారు. “ధర్మవరం పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా నిలబెట్టడం మనందరి బాధ్యత. ప్రతి ప్రాంతాన్ని శుభ్రంగా, పచ్చదనంతో నింపేలా అధికారులు కృషి చేయాలి,” అని అన్నారు. అనంతరం మున్సిపాలిటీ వాటర్‌లైన్ మెన్స్‌తో మాట్లాడిన హరీష్ బాబు.. పట్టణ ప్రజలకు నీటి సరఫరా నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. “ఎక్కడా నీటి కొరత రాకూడదు. నీరు వృధాగా పోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలి. ప్రతి ఇంటికి సమయానికి నీరు అందేలా చూడాలి,” అని ఆయన సూచించారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సదుపాయాల మెరుగుదలలో మంత్రి మార్గదర్శకత్వంలో బీజేపీ శ్రద్ధతో ముందుకు సాగుతుందని తెలిపారు.

# మండల పరిషత్ అధికారుల తీరుపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన నెలగొండ సర్పంచు పాటిల్ భాగ్యమ్మ

ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:
తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో గుంతకల్లు మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి వివక్ష చూపుతున్నారని గుంతకల్లు మండలం, నెలగొండ గ్రామ సర్పంచు పాటిల్ భాగ్యమ్మ సోమవారం జిల్లా కేంద్రంలో రెవెన్యూ భవన్ లో జరిగిన ప్రజా ఫిర్యాదుల వేదికలో జిల్లా కలెక్టర్ వినోద్ ను కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను వైసిపి మద్దతుదారు కావడంతో మండల పరిషత్ అధికారులు వివక్ష చూపుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదన్నారు. తన పట్ల వివక్షత చూపుతున్నందుకు, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోవడంతో మండల పరిషత్ అధికారుల తీరును నిరసిస్తూ ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తాను సమావేశ మందిరంలో బైఠాయించిన విషయాన్ని కూడా కలెక్టరు దృష్టికి తెచ్చారు. ఆ సమయంలో అధికారులు తన పట్ల ప్రవర్తించిన తీరును ఆమె జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆమె సమస్యలను సావధానంగా విన్న జిల్లా కలెక్టర్ ఆనంద్ అక్కడే ఉన్న జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ నాయుడును పిలిచి పరిస్థితిని ఆరా తీశారు. అలాగే నెలగొండ గ్రామ విషయంలో మండల పరిషత్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శి కి స్పష్టమైన స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కలెక్టర్ పురమాయించారు. అలాగే ఇలాంటి పరిస్థితి గ్రామ సమస్యల విషయంలో మరో మారు తలెత్తితే తగిన చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ సమక్షంలోనే కలెక్టర్ డిపిఓను హెచ్చరించారు.



# వైసిపి ర్యాలీ పోస్టర్లను విడుదల చేసిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజా భూమి ప్రతినిధి, ఆలూరు(హొళగుంద):
రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకుంటున్న యత్నాన్ని నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రం ఆలూరులో ఈనెల 12వ తేదీ న వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వీలుగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలకు అనుమతులు తెచ్చారన్నారు. అందులో 7 కళాశాలల్లో భవన నిర్మాణాలు పూర్తయి తరగతుల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మరో 10 కళాశాలల భవనాలు ఇంకా నిర్మాణానికి నోచుకోలేదన్నారు. ఈ కళాశాలల భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయడమే కాకుండా పూర్తయిన భవనాల్లో తరగతులు ప్రారంభించేందుకు పూనుకోవాల్సిన కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసేందుకు యత్నిస్తుండడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని విరమించుకొని మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తైతులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుపై దాడులు తగదు

## •దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## •పురంలో జర్నలిస్టుల ర్యాలీ, తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన.

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న పాత్రికేయులపై దాడి చేయడం తగదని హిందూపురం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ, చిలమత్తూరు మండల విలేఖరి శంకర్ జాతీయ రహదారి నుంచి తుమ్మలకుంట వెళ్లడానికి పంచాయతీరాజ్ శాఖ తరపున రూ 45 లక్షలతో సిసి రోడ్డు మంజూరు అయ్యింది. ఈ విషయమై శంకర్ నాసిరకం పనులు జరిగాయింటూ వార్త రాశారు. దీంతో ఆగ్రహానికి గురైన పనులు దక్కించుకున్న టిడిపి నాయకులు నాగరాజు యాదవ్ విచక్షణను కోల్పోయి అతని కుమారుడు హరీష్ తో కలిసి శంకర్ పై ఆదివారం దాడికి పాల్పడడంతో పాటు ఇంటికి వెళ్లి మహిళలను సైతం భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. దీనిని ఖండిస్తూ సోమవారం హిందూపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు జర్నలిస్టులు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహసిల్దార్ వెంకటేష్ కు వినతిని అందించారు. ఈ విషయంపై బాలకృష్ణ స్పందించి దాడి చేసిన నాగరాజు యాదవ్, అతని కుమారుడు హరీష్ లను అరెస్టు చేయించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పార్టీ నుంచి నాగరాజు యాదవ్ ను సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు అండగా ఉంటాం

### -విద్యార్థి సంఘ నాయకులు

ప్రతిక్షణం ప్రజా సమస్యలపై అక్షర పోరాటం చేస్తున్న జర్నలిస్టులకు విద్యార్థి సంఘాలు అండగా ఉంటాయని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. చిలమత్తూరు విలేఖరి శంకర్ పై జరిగిన దాడిని వారు ఖండించారు. ఈ విషయంపై హిందూపురం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇది టిడిపి నాయకులు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జర్నలిస్టుల పైన దాడులు జరిగితే ఖండించడంతోపాటు అండగా ఉంటామన్నారు. అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడుతూ, దీనిని ప్రశ్నించిన పాత్రికేయులపై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. విచక్షణ కోల్పోయి విచక్షణ రహితంగా దాడి చేసిన నాగరాజ్ యాదవ్ , అతని కుమారుడు హరీష్ లపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు వారి హక్కుల కోసం చేసే ప్రతి ఆందోళనలకు విద్యార్థి సంఘాలు పూర్తి మద్దతు పలుకడంతో పాటు వారికి అండగా నిలుస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు బాబావలి, కదిరిష్ కదిరిష్, రవికుమార్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
మంగళవారం 11 నవంబర్ 2025

# పులివెందుల మున్సిపాలిటీ కైవశం చేసుకోవడం ఖాయం

- పులివెందుల కంచుకోటపై టిడిపి జెండా ఎగరవేస్తాం
- అన్నం పెట్టిన పార్టీకే సున్నం పెట్టిన జగన్
- ఆదినారాయణ రెడ్డి పై అవాకులు,చవాకులు చేయడం వైకాపా నాయకులు మానుకోవాలి
- మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పై వైకాపా నాయకులు అవాకులు,చవాకులు చేయడం మానుకోవాలని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీ కైవశం చేసుకొని పులివెందుల కంచుకోటపై టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమని, మీరు నేర్పిన విద్యతోనే మేము వెళ్తామని పులివెందుల టిడిపి సీనియర్ నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసములో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టకూడదని ఎంతోమంది నువ్వు ముఖ్యమంత్రి కావని వేరే పార్టీ పెడదామని చెప్పినా కూడా కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి అవ్వడం జరిగిందన్నారు. కానీ అన్నం పెట్టిన పార్టీకి సున్నం పెట్టిన జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ పెట్టి ద్రోహం చేయడం జరిగిందన్నారు.వైకాపా నాయకు లు ఆదినారాయణ రెడ్డి మాట్లాడేటప్పుడు వాస్తవా లు తెలుసుకొని మాట్లాడాలన్నారు.ఆదినారాయణ రెడ్డి చెప్పిన విధంగానే జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైకాపా నాయకులను పోటీ చేయనీయడం జరగదు అన్నారు. 2021లో మీరు అధికారాన్ని ఏ విధంగా అడ్డం పెట్టుకొని పోలీసు లతో చేయించారో అదే పద్ధతిలో మేము కూడా చేయించడం జరుగుతుందన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మీ పార్టీకి ఒక ఏజెంట్ గాని, కౌన్సిలర్ గా నిలబడే అభ్యర్థి మీ పార్టీకి దొరకడు అన్నారు. సతీష్ రెడ్డీ నువ్వు ఎన్ని రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన నీకు పులివెందులలో ఓటు హక్కు లేదని నీకు ఉండేది వేంపల్లిలో అని నీకు పులివెందులలో నిలబడే హక్కు లేదన్నారు. మీ కార్యకర్తలే గతం గుర్తుచేసుకొని మేము పోటీ చేయము పోటీ చేస్తే ఇబ్బంది పడతామని చెప్పే రోజులు వచ్చాయని ఆయన అన్నారు.నిన్న మాట్లాడిన వైకాపా నాయకులు ఒకసారి గుర్తు చేసుకోవాలని 175 స్థానాలలో పోటీ చేస్తే మీ నాయకునికి 11 సీట్లే ఏ విధంగా వచ్చాయని, 91 వేల ఓట్ల మెజార్టీతో గెలిచే మీ నాయకుడు 61 వేల ఓట్లతో ఏ విధంగా గెలిచారో తెలియడం లేదా అని ఆయన అన్నారు. గతంలో మమ్మల్ని ఏ విధంగా బెదిరించా రో మీరు గుర్తు చేసుకొని మీ నాయకులకు చెప్పాల ని, అలా చెప్పలేకపోతే మూసుకొని ఇంట్లో కూర్చో వాలన్నారు. ఆదినారాయణ రెడ్డి పై లేనిపోని మాటలు మాట్లాడడం వైకాపా నాయకులు మాను కుంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో జగన్మో హన్ రెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సోమవారం సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ఒంటిమిట్ట:
కార్తీక మాసం మూడవ సోమవారం పురస్కరించుకుని మండల వ్యాప్తంగా శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. వేకువజామునుంచే భక్తులు శివాలయాలకు తరలివచ్చి భక్తి భావంతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు మృకుండాశ్రమంలోని శ్రీ మృకుండ మల్లేశ్వరస్వామి వారికి, ఒంటిమిట్ట చెరువుకట్టపై వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివారికి, కుడమలూరు గ్రామ కొండపై వెలసిన శ్రీకామాక్షి సమేత మల్లేశ్వరస్వామివారికి ఆయా ఆలయ అర్చకులు వైదిక పద్ధతిలో రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకారార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఒంటిమిట్ట చెరువుకట్టపై ఉన్న శ్రీ కాశీ



విశ్వేశ్వర ఆలయంలో దాతలు బింగుమల్ల రామేశ్వరుడు, ఉషారాణి దంపతులు, మండెం వెంకటరమణల సహకారంతో ఆలయ వ్యవస్థాపకుడు గుండ్రాయి ఉమామహేశ్వరయ్య ఆధ్వర్యంలో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం "ఓం నమః శివాయ" నినాదాలతో మారుమ్రోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు స్వామివారి దివ్యదర్శనం పొందుతూ కార్తీక సోమవారం పూజల ద్వారా కుటుంబ శ్రేయస్సు, లోకక్షేమం కోసం ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో గాధంశెట్టి సాయి, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాల్లో తీర్థప్రసాదం, అన్నప్రసాదం సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉంచారు. కార్తీక మాసం ప్రతి సోమవారం ఇదే విధంగా భక్తి ఘనత కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## గంగా పేరూరు దళితవాడకు పెన్నా నది తాగునీళ్లు వెంటనే అందించాలని డిమాండ్

### -ఎంపీడీవో సుజాతమ్మకు వినతి పత్రం



ప్రజాభూమి ఒంటిమిట్ట:
గంగా పేరూరు గ్రామ దళితవాడకు పెన్నా నది తాగునీటి సరఫరా తక్షణం ప్రారంభించాలని సిపిఎం నాయకులు, గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం మండల కార్యదర్శి కె. నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సి. రాముడు, గంగా పేరూరు గ్రామ ప్రజలు, జగనన్న కాలనీ నివాసులతో కలిసి స్థానిక మండల ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె. నరసయ్య మాట్లాడుతూ, "గంగా పేరూరు గ్రామానికి ఇప్పటివరకు ఎన్నో పాలక వర్గాల నాయకులు తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చినా వాటిని అమలు చేయలేదు. గ్రామానికి సమీపంలోనే పెన్నా నది పైపులైన్ ఉన్నా దళితవాడకు తాగునీరు అందించకపోవడం తీవ్ర అన్యాయం" అని అన్నారు జగనన్న కాలనీలో నివసిస్తున్న ప్రజలు కూడా తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. పైపులైన్ ద్వారా నీటి సరఫరా ప్రారంభించడంతో పాటు, ప్రస్తుతం పనిచేయకపోతున్న నీటి మోటార్‌ను మరమ్మతు చేసి కాలనీకి తక్షణమే నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నివాసులు మరియమ్మ, జయమ్మ, ఆదిలక్ష్మమ్మ, వెంకట నరసయ్య, నాగరాజు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు తక్షణం స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రాజంపేటలో జరగబోయే వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయండివైసీపీ మండల అధ్యక్షుడు టక్కోలీ శివారెడ్డి పిలుపు



ప్రజాభూమి ఒండిమిట్ట:
వైఎస్ఆర్సిపి ప్రభుత్వ కాలంలో ప్రజల అవసరాల కోసం ప్రారంభించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలన్న యత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నవంబర్ 12వ తేదీ బుధవారం రాజంపేటలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రజా ఉద్యమంను ఘనవిజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో వైయస్సార్ విగ్రహం వద్ద ఈ ఉద్యమానికి సంబంధించిన గోడపత్రాలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, "మా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ వైద్య కళాశాలలను స్థాపించింది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రైవేటు వ్యక్తుల చేతికి అప్పగించాలనుకోవడం ప్రజల ఆరోగ్య హక్కులను హరించే ప్రయత్నం" అని విమర్శించారు బుధవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయం వరకు సాగే ఈ ప్రజా ఉద్యమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. "ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్సిపి ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుంది. వైద్య విద్య, ఆరోగ్య రంగం ప్రజల సొత్తు ం దానిని వాణిజ్య వస్తువుగా మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోవాలి" అని టక్కోలు శివారెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరువ శివనారాయణ, ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ రఫీ, పార్టీ నాయకులు మేకపాటి నందకిషోర్ రెడ్డి, కుండ్ల ఓబుల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పన్నెల చంద్ర, నరసారెడ్డి, గురు మోహన్ రాజు, మాధవరెడ్డి, జై చంద్రారెడ్డి, ప్రభాకర్ రాజు, మురళి, నాగార్జున రాజు, ముస్లిం మైనారిటీ నాయకులు జాకీర్ హుస్సేన్, షేక్ తాజూర్, కత్తి శివ తదితరులు పాల్గొన్నారు నాయకులు ప్రజలందరూ ఉద్యమంలో ఐక్యంగా పాల్గొని వైఎస్ఆర్సిపి ప్రజా హక్కుల పరిరక్షణ యత్నానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ఉమామహేశ్వరుడి గ్రామోత్సవం

### -భక్తిశ్రద్ధలతో కలశాలు పట్టిన మహిళలు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలో శ్రీ ఉమామహేశ్వరుడి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ( బసవన్న కట్ట) కార్తీక మాసం పురస్కరించుకొని స్వామివారికి నిత్యం అభిషేకాలు, ఆకు పూజలు కార్యక్రమాలు గురు జంగమ వీర శైవ లింగాయతి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అందులో భాగంగా సోమవారం ఆలయ అర్చకులు భీమ లింగమూర్తి శ్రీ ఉమా మహేశ్వర స్వామికి అభిషేకా లు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉమామహేశ్వర స్వామి ఉత్సవ విగ్ర హాలతో మంగళ వాయిద్యాలతో పట్టణంలోని పుర వీధుల గుండా గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో మహిళలు కలశములు చేత పట్టి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉమామహేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఈ గ్రామోత్సవంలో ఎర్రబల్లె కొత్తపల్లె గ్రామానికి చెందిన మస్తాన్, బాబా జాన్ మణికంఠ కోలాటం బృందం చే నిర్వహించిన కోలాటం పలువురిని ఆకట్టుకుంది. అలాగే ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ఆకుల సోమశేఖర్ చంద్రావతిలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. గ్రామోత్సవంలో కలశములు పట్టిన మహి ళలకు ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర,విజయ లక్ష్మిల కుమార్తె అంగడి తరుణి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.





## కుట్రల కూటమి ప్రభుత్వానికి కోటి సంతకాల సేకరణతో నైనా కనువిప్పు కలగాలి

### ఉచిత వైద్య విద్యను పేదలకు దూరం చేస్తూ ధనవంతులకు దగ్గర చేస్తున్న కూటమి ప్రభుత్వం -వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయటం దుర్మార్గమని , కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించి, ఉచిత వైద్య విద్యను పేదలకు దూరం చేస్తూ ధనవంతులకు దగ్గర చేస్తుందని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం 32 వ వార్డు బ్రాహ్మణపల్లె గ్రామంలో కౌన్సిలర్ మూలి మహేశ్వర్ రెడ్డి, వైకాపా నాయకులు రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివ శంకర్ రెడ్డి,బయపరెడ్డి, ఎం. గంగిరెడ్డి, ల ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్య క్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ చైర్మన్, చిన్నప్ప, వైస్ చైర్మన్ హాఫీజ్ లు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలతో సంతకాలు చేయించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మెడికల్ కళాశాలలో పేద, మధ్యతర గతి వర్గాల పిల్లలకు వైద్యం, విద్య అందుబాటు లోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటీక రణ ఆలోచనతో వారు వైద్య, విద్యకు దూరమవు తారని గ్రామాల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ కోటి సంతకాల సేకరణ అని తెలియజేశారు. రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు నిర్మించి అందులో 5 పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజీకి 50 సీట్లు వస్తే వాటిని వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వైకాపా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు నిర్వహించే నిరసన ర్యాలీని విజయవంతం చేద్దాం

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న ర్యాలీకి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తప్పనిసరిగా హాజరు కావాలి -వైయస్ మనోహర్ రెడ్డి పిలుపు**



ప్రజాభూమి,పులివెందుల
ఈనెల 12వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల కు కూటమి ప్రభుత్వం చేస్తున్న వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న ప్రజా ఉద్యమానికి మద్దతుగా పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి నాయకత్వం లో స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యా లయం వరకు నియోజకవర్గ స్థాయి నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పులివెందులవైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డితెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రవేట్ పరం చేయడం వ్యతిరేకిస్తూ నిర్వహించే ర్యాలీకి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చా రు. ఈ ర్యాలీలోవైయస్ మదన్ మోహన్ రెడ్డి, ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి లు పాల్గొన డం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## యన్.ఎస్.ఎస్ వారోత్సవంలో లయోలా వాలంటీర్లు




ప్రజాభూమి,పులివెందుల
యోగి వేమన విశ్వవిద్యాలయ యఁన్.ఎన్.ఎన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆదేశాల మేరకు పులివెందుల లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జోజిరె డ్డి ,వైస్ ప్రిన్సిపల్ వన చిన్నప్ప ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ వీక్ క్యాంప్ ను ఏర్పాటు చేశారు. లింగాల మండలం చిన్న కుడాల తదితర ప్రాంతాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తడి పొడి చెత్త పై గ్రామస్తులకు అవగాహనా కల్పించారు, మురికివాడలను శుభ్రం చేసి పేరుకుపోయిన చెత్తను తరలించి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిషేధించాలని, అదేవిధంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనారోగ్యం గురించి వివరించి, దేశానికే ఆదర్శమై న గ్రామాలు మన రాష్ట్రంలోనే ఉన్నాయని స్వచ్ఛ త,పరిశుభ్రతకు నిదర్శనంగా మన గ్రామాలను ఏర్పరుచుకోవాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తులకు తెలియజేశారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని పరిసర ప్రాంతాల్లో దోమలకు క్రిమి కీటకాలకు తావు ఇవ్వకుండా శుభ్రంగా ఉంచుకోవాలని అనారోగ్యం పారిన పడకుండా ఉండాలని వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్లు కళ్యాణి రెడ్డి, వెలవలి సుధీర్, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

### -మునిసిపల్ అధికారులకు మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి దిశా నిర్దేశం



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని యర్రగుడి పల్లి లో నెలకొన్న నీటి సమస్య , మురుగు నీటి పారుదల సమస్యలను మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు పరిశీలించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవా లని మునిసిపల్ అధికారులను ఆదేశించారు . అదేవిధంగా స్థానిక ప్రజలు రేషన్ సక్రమంగా అందడం లేదని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చా రు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ పురుషోత్తం, కో ఆప్షన్ చంద్రమౌళి, స్థానిక వైసీపీ నాయకులు కోల భాస్కర్ మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 11 నవంబర్ 2025

## అందని యూరియా.. అందుబాటులో లేని సిబ్బంది

### గగ్గోలు పెడుతున్న రైతులు



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్య పాలెం

తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం మరదవాడ సచివాలయం పరిధిలోని రైతులకు యూరియా నాలుగు రోజులుగా ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం అంటున్నారు తప్ప పట్టించుకొనే అధికారి ఎవరు లేరు. కనీసం రైతుల పట్ల మానవత్వం మర్యాద లేకుండా వ్యవసాయ అధికారులు చేస్తున్న తీరు ఆశ్చర్యంగా ఉంది. మమ్మల్ని రైతులు అనుకుంటున్నారో లేక దోపిడి దొంగల లాగా ఉన్నామో అర్థం కావడం లేదని వాపోతున్న మరదవాడ గ్రామ రైతులు. అడిగితే సిబ్బంది లేరు మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే సంకేతాలతో వ్యవసాయ అధికారులు వ్యవహరిస్తున్న తీరు గత ప్రభుత్వం మత్తులో ఉన్నారా..? అనే లాగా ఉంది.. ఇలాగే కొనసాగితే రైతు సోదరులం అందరం కలిసి మండల, జిల్లా స్థాయిలో ధర్నా చేయవలసి వస్తుందని హెచ్చరిస్తున్న రైతులు...

## శ్రీ మల్లికార్జున స్వామి వారి పుష్కర కుంభాభిషేక మహోత్సవం..!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

నియోజకవర్గ పరిధిలోని తుమ్మలగుంట పంచాయతీ ఎల్ ఎస్ నగర్ నందు గల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం నందు పుష్కర కుంభాభిషేక మహోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం 6గం. లకు గణపతి పూజ, పుణ్యహవాచనం, అఖండం, ఋత్వి గ్వరణం,రక్షాబంధనం,తీర్థ పరిగ్రహణం, మృత్సంగ్రహణం,అంకురార్పణ, నైవేద్యం ,హారతి, అర్చన,మంత్రం పుష్పం తీర్థ ప్రసాదవితరణ గావించిరి. సోమవారం ఉదయం 9 గం"లకువేద పారాయణ, కలశ స్థాపన,ప్రాతః కాల పూజ, అవాహిత దేవతల హోమాలు,లఘు పూర్ణాహుతి,నైవేద్యం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ.సాయంత్రం 6గం.లకువేద పారాయణం, సాయంకాల పూజ,శ్రీదేవి సప్త శతీచండీ హోమం,లఘు పూర్ణాహుతి,అర్చన నైవేద్యం హారతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ గావించిరి.అనంతరం రాత్రి మహిళా భక్తులు సంప్రదాయం ప్రకారం ఆలయ ప్రాకారంలో దీపాలు వెలిగించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మరియు ధర్మకర్త అంచప రెడ్డిగారి చెంగారెడ్డి, అనసూయమ్మ,దేవాలయ కమిటీ సభ్యులులీల ప్రకాష్ రెడ్డి,ఉమాపతి రెడ్డి,భాస్కర్ రెడ్డి,ఉమామహేశ్వరరావు,బాలయ్య,ఆలయ ప్రధాన అర్చకులు దివాకర్ స్వామి,ధర్మాస్వామి,వంశీ స్వామితదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతర కరపత్రాలు

### ుపోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తినాని..!



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి పట్టణంలోడిసెంబర్ రెండవ తేదీ మంగళవారం మూడవ తేదీ బుధవారం తేదీ లలో జరుగు గంగమ్మ తల్లిజాతర కరపత్రాలు -పోస్టర్ ను ఎమ్మెల్యే పులివర్తి నాని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూప్రతి సంవత్సరం వైభవంగా జరిగే ఈ జాతరలోచంద్రగిరి ప్రజలతోపాటు చుట్టుప్రక్కల ప్రాంతాల నుండిభక్తులుపెద్ద సంఖ్యలోఅమ్మవారి జాతరలో పాల్గొంటారు.ఈసారి జాతరనుమరింత ఘనంగా శ్రద్ధగా



నిర్వహించేందుకు అధికారులు,కమిటీ సభ్యులుసమన్వయంతో కృషి చేయాలి అని సూచించారు.అలాగే భక్తుల రాకపోకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎం పీ స ం ల ం పంచాయితీఅధికారులు విద్యుత్ శాఖ శానిటేషన్ విభాగంసమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఎటువంటి విభేదాలకు తావు లేకుండా పార్టీలతో సంబంధం లేకుండా అందరూ కలిసికట్టుగా జాతర జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 4 గంగమ్మల జాతర పినపెద్దలు పాకాల సతీష్ కుమార్ రెడ్డి,విరూపాక్షి శంకర్ రెడ్డి,మొక్కల రాజారెడ్డి,నామాల శ్రీనివాసులు,తో పాటు తిరుపతి రూరల్ మండలటిడిపి అధ్యక్షులుఈశ్వర్ రెడ్డి,రామచంద్రపురం మండల పార్టీ అధ్యక్షుడుతిరుమలరెడ్డి,అలిమినేని మధు,పేరూరు శీను, నరశింగాపురం సింగల్ విండో చైర్మన్ రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,చంద్రగిరి పట్టణ అధ్యక్షుడు సక్కూరు ధనం జయ రెడ్డి,మండల వాణిజ్య విభాగ అధ్యక్షుడు కాపు వీధి ఎల్లయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దానిమ్మ గింజలు -డ్రై ఫ్రూట్స్ అలంకరణలో శ్రీ మల్లేశ్వర స్వామి.!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి ఆర్ ఎఫ్ రోడ్డు నందు గల శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయములో కార్తిక సోమవారాల్లో భాగంగా 3 వ సోమవారం ఉదయం స్వామివారికి ,దానిమ్మ గింజలు అలంకరణ, సాయంత్రం డ్రై ఫ్రూట్స్ అలంకరణ లో భక్తులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించారు. కార్తిక సోమవారాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు డా"ఆర్. శివకుమార్ శర్మ సోమవారం ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం గావించి, దానిమ్మ గింజలు అలంకరణ నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా మామండూరు గ్రామ వాస్తవ్యులు పెండ్యాల సుబ్రహ్మణ్యం నాయుడు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం సాయంత్రం స్వామివారికి రుద్రాభిషేకము గావించి డ్రై ఫ్రూట్స్ అలంకరణ గావించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి ఉబయదారులుగా చంద్రగిరి వాస్తవ్యులు హరిదీప్, అంజలి వ్యవహరించరి. వీరికి ఆలయ చైర్మన్ మొక్కల వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ఉగ్రాణం ఉమాపతి రెడ్డి, తీర్థప్రసాదాలు ఇచ్చి సత్కరించారు. రాత్రి శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవాలయ ఆవరణంలో మహిళా భక్తులు దీపాలు వెలిగించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

## మోహన్ బాబు యూనివర్సిటీని సందర్శించిన పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధి బృందం..!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

అమెరికా పెన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులుసోమవారం మోహన్ బాబు యూనివర్సిటీని సందర్శించారు. ఈ సందర్భంగావిద్యార్థి మరియు ఉపాధ్యాయుల మార్పిడి కోసం కొత్త చొరవలను చర్చించే ఈ సందర్శనలోఈ రెండు విశ్వవిద్యాలయాల మధ్య సహకార సంబంధాలు మరింత బలోపేతం చేశారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం భారతదేశంలోని క్యూఎస్ టాప్ 100 గ్లోబల్ యూనివర్సిటీతో మొదటి ఉమ్మడి డిగ్రీప్రోగ్రామ్ గా నిలుస్తుంది. ఈ బృందంలో ప్రొఫెసర్ రే వెంకటరామన్ (చైర్, పి ఎస్ సి ఎం, మార్కెటింగ్, బ్లాక్ స్కూల్ ఆఫ్ బిజినెస్), అమండా లూట్జ్ (అసోసియేట్ డైరెక్టర్, గ్రాడ్యుయేట్ అడ్మిషన్స్, హారిస్‌బర్గ్ క్యాంపస్) మరియు వెండి మొయ్నిహాన్ (గ్లోబల్ ఎంగేజ్‌మెంట్ కోఆర్డినేటర్, పెన్ స్టేట్ యూనివర్సిటీ) పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యం కింద, విద్యార్థులు మోహన్ బాబు యూనివర్సిటీలో తమ ప్రారంభ సంవత్సరాలను పూర్తి చేసి, ఆ తర్వాతపెన్ స్టేట్ యూనివర్సిటీలోఉన్నత చదువులు కొనసాగించగలరు.విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయంలో ఉమ్మడి డిగ్రీ కార్యక్రమాలు, స్కాలర్‌షిప్‌లు మరియు విద్యార్థులకు ఆర్థిక సహాయం వంటి అవకాశాలు అందుబాటులో ఉంటాయి.విద్యారంగానికి అతీతంగాఈ భాగస్వామ్యం విద్యకు మించి సాంస్కృతిక మార్పిడి మరియు ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టుల మరియు అధ్యాపకుల సహకారం ద్వారా అంతర్జాతీయ అనుభవాన్ని పెంపొందిస్తుంది. ఈ కార్యక్రమంలోఎం బి యు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామారావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సారధి, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ పి.వి. రమణ మరియు ఇతరులు పాల్గొన్నారు. రెండు విశ్వవిద్యాలయాలనాయకులుప్రపంచ స్థాయి నైపుణ్యాలతో ఉన్నగ్రాడ్యుయేట్లను తయారు చేయడంలోఉమ్మడి లక్ష్యం పట్ల,రెండు విశ్వవిద్యాలయాలు ఉత్సాహం వ్యక్తం చేశారు. అలాగే, మోహన్ బాబు యూనివర్సిటీవిద్యార్థులు పెన్ స్టేట్ ప్రతినిధులతో ఉత్సాహంగా సంభాషించారు.

## కోట మండలం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏర్పాటు

- నూతన అధ్యక్షులుగా దాసి.రాజేష్
- ఉపాధ్యక్షులుగా పల్లాపు.ప్రసాద్, ఎంబేటీ.వెంకట కృష్ణయ్య
- ప్రధాన కార్యదర్శిగా పాకం.చెన్న కేశవ్‌లు
- ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పురిణి.మురళి, తిరుమూరు మోహన్
- సెక్రటరీగా పురిణి సుబ్రహ్మణ్యం
- కోశాధికారిగా సింగంశెట్టి మల్లికార్జున రావు
- గౌరవ అధ్యక్షులుగా దాసరి సుందరం, సీహెచ్.మస్తానయ్య
- కార్యవర్గ సభ్యులుగా కట్టా.జనార్దన్, మట్టిగుంట.సురేంద్ర, కొడురు.రాము, కోట.కిషోర్, పాలడుగు.కిరణ్, యారగల వీరయ్య, శ్రీరామ్ సురేష్
- నూతన కమిటీకి ఘన సత్కారం
- త్వరలో నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు





ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. సీనియర్ జర్నలిస్ట్ జె.ఏ.సీ చైర్మన్ మీజూరు మల్లికార్జున రావు, సీనియర్ జర్నలిస్ట్ లు గొర్రెపాటి.కోటయ్య, యాకసిరి.మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా దాసి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా పాకం చెన్న కేశవ్ లు ఎన్నికయ్యారు. పల్లాపు.ప్రసాద్(ఉపాధ్యక్షుడు), ఎంబేటీ. వెంకట కృష్ణయ్య, (ఉపాధ్యక్షుడు), పురిని సుబ్రహ్మణ్యం (జాయింట్ సెక్రటరీ), పురిణి. మురళి (ఆర్గనైజింగ్ సెక్రటరీ) తిరుమూరు. మోహన్(జాయింట్ సెక్రటరీ) సింగంశెట్టి. మల్లికార్జున రావు(ట్రెజరర్)లను ఎన్ను కున్నారు. గౌరవాధ్యక్షులుగా దాసరి సుందరం, సీహెచ్ మస్తానయ్య, సలహాదారుగా యాకసిరి.మధు, కుదురు రమణయ్యలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు, అర్హులకు ఇళ్లస్థలాల కేటాయింపు, ప్రెస్ క్లబ్ ఏర్పాటు తదితర అంశాల పై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గంను సీనియర్ జర్నలిస్ట్ లు శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జె.ఏ.సీ చైర్మన్ మీజూరు మల్లికార్జున రావు మాట్లాడుతూ.. జర్నలిస్ట్ లు ఐక్యమత్యంగా ఉండాలని ప్రజలు ప్రభుత్వంకు మధ్య వారదులుగా ఉంటూ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం పని చేయాలనీ నూతన కార్యవర్గంకు సూచించారు. ప్రజల కోసం త్వరలో కోటలో ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నూతన అధ్యక్షులు దాసి.రాజేష్ మాట్లాడుతూ..కోట మండలం జర్నలిస్ట్ మిత్రబృందం అందరి అభీష్టంతో నన్ను యూనియన్ అధ్యక్షుడుగా ఎన్నికున్న మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను..మీ అందరి సహకారంతో రానున్న రోజుల్లో మన యూనియన్ అభ్యున్నతి నా వంతు కృషి చేస్తానని మరో సారి మన కుటుంబ సభ్యులందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జర్నలిస్ట్ లు చంద్రగిరి.బాల సుబ్రహ్మణ్యం, గొర్రెపాటి.కోటయ్య యకశిరి.మధు, దాసరి.సుందరం, ఎంబేటీ.వెంకటకృష్ణయ్య, పురిని సుబ్రహ్మణ్యం, సీహెచ్ మస్తానయ్య, సింగంశెట్టి మల్లికార్జున, తిరుమలశెట్టి కోటేశ్వరరావు, పాకం.చెన్న కేశవ్, మధు, మస్తానయ్య, కిరణ్, సురేంద్ర, సురేష్, కుదురు రమణయ్య, మణి పాల్గొన్నారు...

## గంజాయి పై ఉక్కు పాదం మోపిన ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు

- 32 కిలోల గంజాయి, వాహనం స్వాధీనం
- సినీ ఫక్కీలో గంజా అక్రమ రవాణా
- పిడి యాక్ట్‌తో పాటు కఠినమైన కేసులు పెడతాం, ఆస్తులు జప్తు చేస్తాం



ప్రజాభూమి - ప్రతినిధి తిరుపతి నేర విభాగం

గంజాయి అక్రమ రవాణా పై అందిన విశ్వసనీయ సమాచారం మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి డిఎస్పి ప్రసాద్ రావు సూచన మేరకు చంద్రగిరి సీఐ సురేష్ కుమార్, ఎస్పై అనిత వారి బృందం 9వ తారీఖున మధ్యాహ్నం నాయుడుపేట జాతీయ రహదారి పై తువా చెనుపల్లి గ్రామం సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు ఒరిస్సా నుండి తమిళనాడు రాష్ట్రానికి చెందిన పొన్ను స్వామి సెల్వరాజ్, గంజాయి అక్రమ రవాణాను సినీ పక్కిలో తరలిస్తుండగా గమనించిన పోలీసులు చాకచక్యంగా ఆపరేషన్‌లో భాగంగా సాధారణ తనికీలో ఏ విదమైన గంగాయి కనబడునందున పోలీస్ జాగిలం సహాయంతో తనికీ చేయగా జాగిల సదరు గంజాయి కారులో డాష్ బోర్డు, గేర్ బాక్స్, టైర్ స్టెప్ భాగంలో తనిఖీ చేయగా వాహనంలో దాచిన 27 ప్యాకెట్ల గంజాయి మొత్తం



32.730 కిలోలు గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, వాహనాన్ని స్వాధీనం చేసుకొని మొత్తం సుమారు రూ.6 లక్షల విలువైన సొత్తును జప్తు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ..మా జిల్లా పోలీసులు గంజాయి అక్రమ రవాణా పై కఠిన చర్యలు తీసుకుంటామని దానిని పూర్తిగా అరికట్టే దిశగా పోలీస్ శాఖ పని చేస్తుందని చంద్రగిరి పోలీసులు మరో విజయవంతమైన ఆపరేషన్ ను నిర్వహించారు అని తెలిపారు. నిందితుడు పొన్నుస్వామి సెల్వరాజ్, తండ్రి పొన్ను స్వామి, కలనివాసల్, శివగంగై జిల్లా తమిళనాడు రాష్ట్రంకు చెందిన వాడిగా విచారణలో తెలిసింది. దీని వెనక ఎవరున్నారో అనే కోణంలో విచారణ చేపట్టి వారి కోసం ఎంత దూరమైనా వెళ్లి అరెస్టు చేస్తామని గంజాయి మహమ్మారి వల్ల యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని కోరారు. ఈ వ్యసనాన్ని పూర్తిగా తొలగించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి ఇటువంటి అక్రమ కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.లేదా వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 112 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన చంద్రగిరి డిఎస్పీ ప్రసాద్, సీఐ లు ఎం.సురేష్ కుమార్ చంద్రగిరి, సుదర్శన్ పాకాల, ఎస్ఐలు ఎం. భక్తవత్సలం, వై.అనిత, తరుణ్, మంజుల మరియు పోలీసు బృందాన్ని అభినందించి రివార్డు ప్రకటించారు...

## విద్యార్థి యువత కోసం రాజీ లేని పోరాట యోధుడు కామ్రేడ్ ఈశ్వరయ్య

### -శ్రీకాళహస్తి ఏఐటీయూసీ సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్యకు తిరుపతిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సన్మానం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ గుజ్జుల.ఈశ్వరయ్య ఎంపిక కావడం పార్టీకి గౌరవకరమైన అంశమని ఆయన నాయకత్వం పార్టీని మరింత బలోపేతం చేస్తుందని కామ్రేడ్ ఈశ్వరయ్యను గజమాల, దుస్సాలువలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, విద్యార్థి దశలోనే అసాధారణ నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారన్నారు. ఎప్పుడూ రాజీ పడని స్వభావం, నిర్భయంగా తన అభిప్రాయాలను వ్యక్తపరచే ధైర్యం, ప్రజల సమస్యల పట్ల ఉన్న నిబద్ధత ఆయనను ఇతరుల కంటే ప్రత్యేకుడిగా నిలబెట్టాయని అన్నారు. విద్యార్థి ఉద్యమాలు ఉద్ధృతంగా సాగుతుండగా ఈశ్వరయ్య, ముందు వరుసలో నిలబడి విద్యార్థు హక్కుల కోసం పోరాడేవారన్నారు. స్పష్టమైన ఆలోచన, వాక్చాతుర్యం, క్రమ శిక్షణ ఆయన వ్యక్తిత్వానికి ముద్రవేసిన లక్షణాలు అని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అచంచలంగా కట్టుబడి, సామాజిక న్యాయ సాధన కోసం జీవితాంతం. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, తిరుపతి పట్టణ కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, కత్తి.రవి, జనమాల.గురవయ్య, వైయస్ మణి, మించల.శివకుమార్, తొండు మల్లికార్జున్, కార్తీక్, జ్యోతి, సాయి, మహేష్, సెల్వ, తదితరులు పాల్గొన్నారు...

## చంద్రగిరిఇండోర్ స్టేడియం పనులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ చైర్మన్ రవి నాయుడు...!

- ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులు వేగవంతం చేయాలి..
- స్టేడియానికి “నారా రామ్మూర్తి నాయుడు క్రీడా వికాస్ కేంద్రం” అని నామకరణం..

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

నియోజకవర్గ కేంద్రమైనచంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ చైర్మన్ రవి నాయుడు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ: 2018లో ప్రారంభమైన స్టేడియం గత ప్రభుత్వంలో నిధుల కొరత కారణంగా నిలిచిపోయిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరై పనులు మళ్లీ ప్రారంభమయ్యాయని తెలిపారు. రూ”1.50 కోట్లు నిధులు కేటాయించడంతో 90 శాతం పనులు పూర్తయ్యాయని, చిన్న చిన్న మార్పులు, వసతుల విస్తరణకు అవసరమైన అదనపు నిధుల కోసం శాప్ చైర్మన్ రవి నాయుడు ను ఎమ్మెల్యే కోరగా... ఆయన సానుకూలంగా స్పందించారు. స్టేడియం నిర్మాణ పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే, అధికారులు మరియు కాంట్రాక్టర్లతో సమన్వయం చేస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఇండోర్ స్టేడియంకు “నారా రామ్మూర్తి నాయుడు క్రీడా వికాస్ కేంద్రం” అని నామకరణం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. డిసెంబర్ చివరినాటికి అన్ని ఆధునిక క్రీడా సదుపాయాలతో స్టేడియం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. అలాగే చిన్నగొట్టిగల్లు%-%ఎర్రవారిపాలెం మరియు పాకాల మండలాల్లో రెండు మినీ స్టేడియాల ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం ముందు ఉంచినట్లు తెలిపారు. “క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ యువతకు మరింత అవకాశాలు కల్పించడం నా లక్ష్యం” అని ఎమ్మెల్యే పులివర్తి నాని స్పష్టం చేశారు.అనంతరంశాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ: క్రీడాకారుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని శాప్ చైర్మన్ రవినాయుడు తెలిపారు.చంద్రగిరి పట్టణంలోని ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించి, చంద్రగిరి క్రీడాకారులు రాష్ట్రానికి ప్రతిభ చూపే స్థాయికి చేరుకోవాలని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. క్రీడాకారుల అభివృద్ధి కోసం అవసరమైన వసతులు కల్పించడం మా ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. 2018లో భూమి పూజతో ప్రారంభమైన ఈ ఇండోర్ స్టేడియం, ప్రభుత్వం మారిన తర్వాత గత ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం ప్రారంభించింది అనే కారణంతో పనులను నిలిపివేసింది. అది క్రీడల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం. క్రీడాకారుల అభివృద్ధి ఆగిపోకూడదనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం రాగానే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో ఈ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించినట్లు పేర్కొన్నారు. డిసెంబర్‌లో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనుంది అని చెప్పారు. అంతే కాకుండా ఈ స్టేడియం ను మల్టీ



పర్పస్ స్పోర్ట్స్ సెంటర్ గా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో ఇండోర్ గేమ్స్, శిక్షణ కార్యక్రమాలు, జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించే సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు. చంద్రగిరి నుండి భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రవి నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక క్రీడాభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాల గురవం బాబు అధ్యక్షతన జిల్లా కార్యదర్శి ఇళయరాజా ఆధ్వర్యంలో నాగలాపురం నందు జరిగినటువంటి జిల్లా స్థాయి సమీక్ష సమావేశమునకు హాజరైన పిసిసి నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు. డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నేడు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించామని ఓట్ చొర్ గద్దిచోడ్ ప్రజాభిప్రాయ సంతకాల సేకరణలో భాగంగా అత్యధికంగా సంతకాల సేకరణ చేపట్టిన వారిని అభినందిస్తూ వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకటనరసింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాల.లోకేష్ రెడ్డి, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త భాస్కర్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు బాలరాజు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం, జిల్లా అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, మణి, తిరుమలై, షణ్ముగం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తడ మండల అధ్యక్షులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు...

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 266 అర్జీలు

**పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్**





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రైన్ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ తో పాటు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు:** రెవెన్యూ- 169, సివిల్ సప్లైస్- 4, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 7, సర్వే శాఖ -10, రూరల్ డెవలప్మెంట్ -1, రూరల్ పావర్టీ -7, పంచాయతీ రాజ్ -13, పాఠశాల విద్యా శాఖ- 4, పోలీస్ శాఖ -18, విద్యుత్ శాఖ -2, రిజిస్ట్రేషన్ శాఖ -4, మెడికల్ ఎడ్యుకేషన్- 1, కాలుష్య నివారణ బోర్డు- 1, ఎంప్లాయిమెంట్ మరియు శిక్షణ -1, ఇరిగేషన్ -4, హౌసింగ్- 1, టిడ్కో -1, హార్టికల్చర్- 1, ఆర్ అండ్ బి- 1, వికలాంగులు మరియు వయోవృధుల సంక్షేమ శాఖ- 2, కో ఆపరేటివ్ సొసైటీ -1, పబ్లిక్ హెల్త్ -6, జాతీయ రహదారులు -2, కార్మిక శాఖ -1, గిరిజన సంక్షేమ శాఖ -1, సాంఘిక సంక్షేమ శాఖ- 1, ఫుడ్ సేఫ్టీ -1, అటవీ శాఖ - 1, మొత్తం 266 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మనోబంధు కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**- మానసిక సమస్యలతో బాధపడుతూ రహదారులపై తిరుగుతున్న వ్యక్తుల రక్షణ పునరావాసమే లక్ష్యం**

**-జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:

రాష్ట్రవ్యాప్తంగా మానసిక సమస్యలతో బాధపడుతూ రహదారులపై తిరుగుతున్న వ్యక్తుల రక్షణ, పునరావాసమే లక్ష్యంగా మనోబంధు ఫౌండేషన్ ఏపి రెడ్ క్రాస్ తో సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మనోబంధు కార్యక్రమ పోస్టర్ ను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీహరిరావు, జిల్లా కార్యదర్శి డా. జి.ప్రథీత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి, వారిని సురక్షితంగా రక్షించి, కడపలోని పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స అందించి, మళ్లీ సమాజంలోకి చేర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. మనో బంధు ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగే మానసిక రోగులను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకుని, ప్రత్యేక అంబ్యులెన్స్ లో కడప పునరావాస కేంద్రానికి తరలిస్తోందని, అక్కడ వారికి వైద్యం, మానసిక చికిత్స, సామాజిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం మెరుగుపడిన తరువాత వారిని కుటుంబ సభ్యుల వద్దకు లేదా సమాజంలోకి తిరిగి చేరుకునేలా ఫౌండేషన్ సహకరిస్తోందని తెలిపారు. బలహీన వర్గాల జీవనగౌరవాన్ని పునరుద్ధరించే దిశలో ఇది ఒక అర్థవంతమైన అడుగని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ






ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బుచ్చినాయుడు కండ్రిగ ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ ప్రతి నెల 9, 10వ తారీఖులలో జరిగేటటువంటి ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమములో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బుచ్చినాయుడు కండ్రిగ నందు వైద్యాధికారి డాక్టర్.మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సగం మంది గర్భవతులకు అవసరమైన రక్త పరీక్షలు వ్యాక్సిన్లు ఐరన్ మాత్రలు పరీక్షలు సలహాలు ఇవ్వడం అయినది. ప్రతి గర్భవతి ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచ్చేసి హెచ్.బి హెచ్.ఐ.వి పరీక్షలు, హెచ్బీ.ఎస్ ఏజీ పరీక్షలు, టీబీ స్క్రీనింగ్, మరియు సిఫిలిస్ పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలి. హీమో గ్లోబెన్ ను బట్టి వారికి ఐరన్ టాబ్లెట్స్ డోసులు ఇవ్వబడును. ప్రమాదకర పరిస్థితులు ఉన్నటువంటి గర్భవతులను కాళహస్తి హాస్పిటల్ కి గాని తిరుపతికి గానీ రెఫర్ చేయడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ హాస్పిటల్లోనే కాన్పు జరుపుకోవాలి. ప్రమాదకర పరిస్థితులు ఉన్నటువంటి గర్భవతులు, మొదటి కాన్పు ఆపరేషన్ ద్వారా జరిగినటువంటి వారు తప్పకుండా కాళహస్తి హాస్పిటల్ లో డెలివరీకి వెళ్ళాలి. సాధారణ పరిస్థితి ఉన్నవారు మొదటి కాన్పు ఐన రెండో కాన్పు ఐన మన బుచ్చినాయుడు కండ్రిగాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుకు రావాలి. ప్రతి ఒక్క గర్భవతి కిల్కారి నెంబర్ను ఫోన్లో సేవ్ చేసుకునే ప్రతి వారము రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చేటటువంటి సలహాలను కచ్చితంగా వినవలసిన అవసరం ఉంది. అత్యవసర సమయంలో గానీ కాన్పు సమయంలో గానీ రక్తహీనతతో ఉండి హాస్పిటల్ కి వెళ్ళవలసి వచ్చిన 108 సేవలను కచ్చితంగా వినియోగించుకోవాలి. గులాబీ రంగు రేషన్ కార్డు కలిగినటువంటి ప్రతి ఒక్క గర్భవతికి కూడా అంగనవాడి టీచర్ ద్వారా అప్లోడ్ చేయబడి వారికి 5000 రూపాయల వరకు గర్భవతి అకౌంట్లో జమ చేయబడుతుంది. కాన్పు గవర్నమెంట్ హాస్పిటల్ లో జరిపించుకున్నట్లైతే జె.ఎస్.వై 1000 రూపాయలు పడే అవకాశం ఉంది. ఆరోగ్యశ్రీ కింద మరి కొంత నగదు వారి అకౌంట్లో జమ చేయబడుతుంది. ఇటువంటి సదుపాయాలు అన్నిటిని ప్రభుత్వం ద్వారా ప్రతి గర్భవతి వినియోగించుకుని సుఖ ప్రసవం జరిగేటట్లు చూసుకోవాలని మాతృ మరణము శిశు మరణము సంభవించకుండా కుటుంబంతో సంతోషంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశలు, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్ ఈ.ఎల్ లు పాల్గొన్నారు...

## కోట మండల జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా పాకం చెన్నకేశవులు

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా కోట మండలం జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. సీనియర్ జర్నలిస్ట్ జె.ఏ.సీ చైర్మన్ మీజూరు మల్లికార్జున రావు, సీనియర్ జర్నలిస్ట్ లు గొర్రెపాటి.కోటయ్య, యాకసిరి మధు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాగంగా కోట మండలం జర్నలిస్ట్ యూనియన్ప్రధాన కార్యదర్శిగా పాకం చెన్నకేశవులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పాకం.చెన్నకేశవులు మాట్లాడుతూ..నాపై నమ్మకంతో మంచి మనసుతో సీనియర్ జర్నలిస్టులు, నా తోటిజర్నలిస్టు మిత్రులు నాకు అప్పగించిన పదవి పై బాధ్యతగా పని చేస్తానని తెలుపుతూ తోటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు...

## సమిష్టి కృషితో కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

సమిష్టి కృషితో కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కల్లెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం అమలుకు సంబంధించి బ్యానర్ ను, పోస్టర్ లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.. బాలకృష్ణ నాయక్, జిల్లా కుష్టు మరియు ఎయిడ్స్, టిబి, అధికారి డా శైలజ, డిఐఓ శాంతకుమారిలతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, అపోహల గురించి మరుమూల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోనుందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈ నెల 17 వ తేదీ నుండి నవంబరు 30 వ తేదీ వరకు లెప్రసీ క్రాస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్.సి.డి.సి) ద్వారా 14 రోజుల పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ పరీక్షించి సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తక్షణమే సత్వర చికిత్స అందించాలని తెలిపారు. అలాగే కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తిని ప్రాథమిక దశలోనే గుర్తించి, చికిత్స ఇవ్వడం ద్వారా వ్యాధిని అరికట్టి, అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. జిల్లాలోని అన్ని గ్రామ మరియు పట్టణ వార్డులలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించే కార్యక్రమం పై విస్తృతంగా ప్రచారం చేస్తూ పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎన్.యం.ఓ డాక్టర్ రాజా, ఫిజియోతెరపిస్ట్ వెంకటరమణ, ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ఇతర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి లేదంటే కఠిన చర్యలు తప్పవు సబ్ ఇన్స్పెక్టర్, హరి ప్రసాద్





ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం సాయంకాలంహౌసబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ ట్రైనింగ్ ఎస్సై సుధీర్ రెడ్డిహౌతనిఖీలు నిర్వహించి ట్రాఫిక్ ను నియంత్రించడం జరిగినది. ఈ కార్యక్రమంలోహౌసబ్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ..రోడ్డు పై వాహనాలు ఆపరాదని రోడ్డు విరువైపులా ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపినచో దుకాణాల యజమానుల పై చర్యలు తీసుకుంటామని వాహనాలు ఆపే వారికి దుకాణదారులే బాధ్యత తీసుకోవాలని ఆయన తెలియజేశారు. సబ్ ఇన్స్పెక్టర్హౌ మాట్లాడుతూ..బస్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ ఏప్పటికప్పుడు క్లియర్ చేయాలని బస్టాండ్లో ఆటోలు ఇతర వాహనాలు నిలిపి ఉండడం వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని బస్సులు కూడా బస్టాండ్ ఆవరణలో ఆగకుండా ముందుకు వెళ్లి ఆగడంతో ప్రయాణికులైన ముసలివారు చిన్న వారు చిన్న పిల్లలు బస్సు కోసం పరుగెత్తాలని అలా జరగకుండా బస్టాండ్ ఆవరణలో ట్రాఫిక్ ఎవరైనా వాహనాలు ఆపినట్లైతే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సోమవారం సాయంకాలం సోమవారం ఒకే బైకు పై ముగ్గురు వెళుతుండగా వారిని అదుపులోకి తీసుకొని పెనాల్టీ వేయడం జరిగినది. రోడ్డు అడ్డుగా పెట్టిన వాహనాలను కూడా హెచ్చరించి పంపించడమైనది. మద్యం సేవించి రోడ్ల పై తిరిగిన గొడవలు చేసిన వెంటనే స్థానికులు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలని ఎవరైనా రోడ్లమీద తాగి గొడవలు చేస్తే వారి పైన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిహౌరమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## కళత్తూరు ముంపు బాధితులకు సిఐటియు అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం



సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిచ్చాటూరు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో వరద ముంపు బాధితులకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి ఇంద్రాణిలు మాట్లాడుతూ సర్వసం కోల్పోయిన కళత్తూరు దళితులకు ఉడతా భక్తిగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ కేవీబి పురం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు అంగన్వాడీ యూనియన్ నాయకులు కళ్యాణి కృష్ణవేణి విజయలక్ష్మి సుభాషిని విజయ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మురుగేష్ యూత్ నాయకుడు రామ్ కి తదితరులు పాల్గొన్నారు

## పింఛను వెరిఫికేషన్ కోసం వెళ్లి అదృశ్యం

### -ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు మండలం పాలిచర్ల నివాసి ఏలేషా

ప్రజాభూమి ప్రతినిధి – గుడూరు రూరల్



తిరుపతి జిల్లా గూడూరు మండలం పాలిచర్ల గ్రామ నివాసి ఏలేష పింఛన్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 6వ తేదీ తిరుపతి రుయా ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. అక్కడ సాయంత్రం పొద్దు పోయేదాకా ఉండాల్సి వచ్చింది. తరువాత రుయా ఆస్పత్రిలో కాదు స్విమ్స్ హాస్పిటల్ కి వెళ్లాలని డాక్టర్లు సూచించడం జరిగింది. సరే పొద్దున్న సిమ్స్ హాస్పిటల్ కి వెళ్దాం లే అని రాత్రికి రుయా ఆసుపత్రి లోనే పడుకోవడం జరిగింది. రాత్రి 9:30 సమయంలో ఆసుపత్రి నుండి బయటకు వచ్చిన ఏలేష ఎటు వెళ్ళాడో కనిపించడం లేదు అని అతని భార్య పోలీస్ లకి పిర్యాదు చేయడం జరిగింది. 6వ తేది రాత్రి నుంచి ఈ రోజు పొద్దున్న వరకు తిరుపతి, తిరుపతి పరిసర ప్రాంతాలలో వెతికినా కూడా ప్రయోజనం లేదు. ఎక్కడ కూడా ఏలేష ఆచూకీ కనిపించలేదు. ఇతన మానసిక స్థితి కూడా కొంచెం బాగా లేనట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. దయచేసి పోలీసు వారు ఏలేషా ఆచూకీ కనుగొని తమకు అప్పజెప్పగలరని భార్య కుటుంబ సభ్యులు ప్రాధేయ పడుతున్నారు. ఇతని ఆచూకీ తెలిసినవారు 6300062708, 8500778160 నంబర్లకు సమాచారం ఇవ్వగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు...


## ఏపీ మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్గా నమశ్శివాయం

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏపీ మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. నాగలాపురం మండలం వేంబాకంకు చెందిన సీనియర్ నేత నమస్సివాయం కు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నమశ్శివాయం మాట్లాడుతూ అధిష్టానం పార్టీ పదవిని ఇవ్వడంతో పార్టీలో మరింత బాధ్యత పెరిగిందని అధిష్టానం ఆదేశాల మేరకు నడుచుకుంటానని ఆయన అన్నారు. మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి, పార్టీలో ఐక్యమత్యానికి కృషి చేస్తానని, మండల పార్టీ నేతలతో కలిసి జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు అంకితభావంతో పని చేస్తానన్నారు. పలువురు టిడిపి నాయకులు ఏపీ మొదలియార్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నమశ్శివాయం కు శుభాకాంక్షలు తెలిపారు.

## పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా చినబాబు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం:

రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య స్థాయి పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా రామచంద్రపురం మండలం కమ్మపల్లికి చెందిన చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి చిన్న బాబు (మురళీమోహన్) ను నియమించారు.ఈ మేరకు సోమవారం ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనతో పలువురు హర్షం వ్యక్తం చేశారు. చినబాబు అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకాన్ని చేపట్టిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## న్యాయవాదిపై హత్యాప్రయత్నం చేసిన వ్యక్తిని శిక్షించాలి

### -సత్యవేడు న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు

### -సత్యవేడు న్యాయవాదులు నిరసన

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



పుత్తూరు కోర్టు ఆవరణంలో శుక్రవారం రోజున సుమారు రెండు గంటల 45 నిమిషాలకు రాజశేఖర్ న్యాయవాదిని కారుతో గుద్ది హత్య ప్రయత్నం చేసిన సాయి ప్రసాద్ న్యాయవాదిని శిక్షించాలి అని సత్యవేడు న్యాయవాదులు కోరారు. సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో సత్యవేడు న్యాయవాదులు నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్బంగా సత్యవేడు న్యాయవాదులు మాట్లాడుతూ హత్యా ప్రయత్నం చేసిన వ్యక్తిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు జరగకుండా సాయి ప్రసాద్ న్యాయవాదిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ ముని చంద్రశేఖర్ ,కోశాధికారి జ్ఞానయ్య, లాయర్లు మధుసూదన్ రాజా గోపీనాథ్ రెడ్డి, వినోద్, మహేష్, విగ్నేష్, అజిత్, వేలు, వెంకటేశ్వర్లు, లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల పర్యటన

- ఈ నెల 20, 21 తేదీలలో భారత రాష్ట్రపతి తిరుమల పర్యటన
- బందోబస్తు పక్కాగా నిర్వహణ: ఎస్పి సుబ్బ రాయుడు
- భారత రాష్ట్రపతి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు: జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్







ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుపతి జిల్లాలో ఈ నెల 20, 21 వ తేదీలలో రెండు రోజులపాటు పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బ సంయుక్తంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు భారత రాష్ట్రపతి తిరుపతి తిరుమల పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, ఎస్.పి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌ. భారత రాష్ట్రపతి రెండు రోజుల తిరుమల ,తిరుపతి పర్యటనలో భాగంగా ఈ నెల నవంబర్ 20 న మధ్యాహ్నం 3.25 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన 3.35 గం.లకు బయలుదేరి 3.55 గం.లకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం అనంతరం 4.30 గం.లకు బయలుదేరి 5.20 గం.లకు తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహానికి చేరుకుని రాత్రికి బస చేయనున్నారని తెలిపారు. మరుసటి రోజు 21 వ తేదీ ఉదయం 9.20 గంటలకు శ్రీ వరాహ స్వామిని దర్శించుకుంటారని, అనంతరం 10 గం.లకు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారన్నారు. శ్రీవారి దర్శనానంతరం ఉదయం 10.50 గంటలకు తిరుమల నుండి బయలుదేరి 11.50 గంటలకు తిరుపతి విమాశ్రయం చేరుకుని హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, ఎయిర్ పోర్ట్ నందు విఐపి లాంజ్ తదితరాల ఏర్పాటు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదు అని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, అదనపు ఎస్పీ రవి మనోహరా చారి, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి , శ్రీకాళహస్తి ఆర్ డి ఓ లు రామ్ మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, డి.ఎం.హెచ్, ఓ బాల కృష్ణ నాయక్, ఆర్ అండ్ బి ఎస్.సి రాజా నాయక్, డి.పి.ఓ సుశీల దేవి, డి.ఆర్.డి. ఏ పి.డి శోభన్ బాబు, ఇతర జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, టిటిడి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానన్న పారిశ్రామికవేత్త ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు

### -జిల్లా కలెక్టర్ ను కలిసిన పారిశ్రామికవేత్త ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు

ప్రజాభూమి ప్రతినిధి –తిరుపతి కలెక్టరేట్:



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 లో భాగంగా పలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని జిల్లా కలెక్టర్ ని కలిసిన పారిశ్రామికవేత్త ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తాను కూడా ఎంతో కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో వారి యొక్క అభిప్రాయాలను పారిశ్రామికవేత్త ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు జిల్లా కలెక్టర్ ను కలిసి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో గతంలో తన స్నేహితుడు అయిన మహమ్మద్ అరీఫ్, కడప వారు మార్గదర్శకునిగా మారి బంగారు కుటుంబంలో భాగంగా తిరుపతి జిల్లా మీద మక్కువతో తిరుపతి జిల్లాలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్నారని తెలిసి సంతోషపడ్డానని తెలిపారు. అందులో భాగంగా పి4 ప్రవేశపెట్టిన దత్తత కార్యక్రమంలో మార్గదర్శునిగా మారి వ్యక్తిగతంగా, కుటుంబాల పరంగా, గ్రామల వారీగా మరియు మండలాల వారీగా సామూహికంగా ఆరోగ్య, విద్య మరియు నైపుణ్య పరంగా అవసరమైనటువంటి చేయూత అందించుట కొరకు దత్తత తీసుకొనుటకు ముందుకురావడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ సుబ్రహ్మణ్యం రాజు తీసుకున్న నిర్ణయాలను అభినందిస్తూ ఇలాంటి వారిని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎప్పుడు ప్రోత్సహిస్తూ ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేయుటకు మంచి మనసు కలిగి ఉండాలని, ప్రభుత్వం తరపున ఎలాంటి సహాయ సహకారాలు అందించుటకు ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి పి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పలకరింపులు.. పరామర్శలు..! - పాకాల మండలం పార్టీ నేతలతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, పాకాల



చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాకాల మండలంలో పర్యటించారు. ముందుగా ఇ.పాలగుట్టపల్లి పంచాయతీ వరదప్ప నాయుడు పేటకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు రామ లింగారెడ్డి ఇటీవల ఆకస్మికంగా మరణించగా వారి కుటుంబాన్ని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. అలాగే పెద్ద రామాపురం పంచాయతీ చిగరపల్లి హరిజనవాడకు చెందిన పార్టీ నేత సుబ్రమణ్యం తల్లి వల్లెమ్మ దశదిన కర్మక్రియలకు హాజరయ్యారు. ఆ తరువాత యనమలవారి పల్లికి చెందిన శేఖర్ అమ్మ బుజ్జమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఉప్పరపల్లి పంచాయతీ రామిరెడ్డి గారి ఇండ్లుకు చెందిన పార్టీ సీనియర్ నేత సుబ్రమణ్యరెడ్డి సోదరుడు నచ్చుకూరు దొరస్వామిరెడ్డి దశదిన కర్మక్రియలకు హాజరై ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అంతకు ముందు పాకాల పట్టణంకు చెందిన వైసీపీనేత సెంథిల్ కుమార్ చిన్నాన్న ఆర్ కుమరేశన్ కర్మక్రియలకు హాజరయ్యారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల్లోని పార్టీ నేతలు, పెద్దలను చెవిరెడ్డి మోహిత్రెడ్డి ఆత్మీయంగా పలుకరించారు. ఆ కుటుంబాలను పరామర్శించిన వారిలో నంగా నరేష్ రెడ్డి, భాస్కర్ నాయుడు, కపిలేశ్వర్ రెడ్డీ, జయచంద్ర రెడ్డీ, బాబు రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, జ్యోతిశ్వర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, గౌరీ శంకర్ రాజు ,భాను మహేష్, ప్రదీప్, సుబ్రహ్మణ్యం, విశ్వనాథం, షణ్ముగం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# తిరుపతి తరహాలో చంద్రగిరిని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం: ఎమ్మెల్యే పులివర్తి నాని..!

- చంద్రగిరి పట్టణ అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలి..
- బైపాస్ సమీపంలో స్ట్రీట్ ఫుడ్, పిల్లలకు ఆటవిడుపు
- సదుపాయాలు పెద్దలకు విశ్రాంతి వాతావరణం కల్పించేలా అభివృద్ధి కిచర్యలు ..




ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి: చంద్రగిరి బైపాస్ సమీపంలో నూరు జంక్షన్ ప్రాంతాన్నిఅందమైన వాతావరణముగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని,అక్కడ స్ట్రీట్ ఫుడ్ జోన్ ,పిల్లలకుఆటవిడుపు సదుపాయాలు, పెద్దలకు విశ్రాంతి వాతావరణం కల్పించేలా అభివృద్ధి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ:తిరుపతికి ఆనుకొని ఉన్న చంద్రగిరి పట్టణం కూడా వేగంగా అభివృద్ధి చెందే సామర్థ్యం కలిగినది. పట్టణ ప్రజలు, కుటుంబ సభ్యులు, చిన్నపిల్లలు, యువత మరియు వృద్ధులు సేదతీరేందుకు సౌకర్యవంతమైన ప్రదేశం అవసరం. అందుకే బైపాస్ సమీపంలో స్ట్రీట్ ఫుడ్, పిల్లలకు ఆటవిడుపు సదుపాయాలు, పెద్దలకు విశ్రాంతి వాతావరణం కలిగేలా అభివృద్ధి చర్యలు చేపడతాము అన్నారు. ఇందులో భాగంగా పిల్లల కోసం ఆటవస్తువులు, పెద్దల కోసం విశ్రాంతి బెంచీలు, కుటుంబ సభ్యుల కోసం స్వచ్ఛమైన వాతావరణం, ప్రజల రాకపోకలతో పార్కింగ్ రాకపోకలకు సదుపాయాలు, రాత్రి వేళల్లో సురక్షితమైన



భద్రత, స్థానికులకు ఉపాధి కల్పించే స్ట్రీట్ ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చంద్రగిరి టౌన్ మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల అభివృద్ధి కూడా తమకు సమాన ప్రాధాన్యత నిచ్చి నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. పట్టణ విస్తీర్ణం పెరుగుతూ, ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా ప్రతి నిర్ణయం ప్రజల మేలు కోసం తీసుకుంటున్నామని ఆయన అన్నారు. అధికారులతో కలిసి ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రణాళికాబద్ధంగా పనులు ప్రారంభించి, చంద్రగిరిని ఆధునిక సదుపాయాలతో కూడిన కుటుంబ సేదతీరే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. చంద్రగిరి పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశమై, పట్టణ అభివృద్ధి పనుల చర్చించి పరిశీలించారు.చంద్రగిరి పట్టణ అభివృద్ధి కోసం సమన్వయంతో ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు.చంద్రగిరి పట్టణ అభివృద్ధి పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలపై చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులు మరియు పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా, అడ్డంకులు లేకుండా కొనసాగాలంటే అధికారులు పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమన్వయంగా పనిచేయాలి. ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే చర్చించి, పరిష్కార మార్గాలను కనుగొని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే, కమిటీ సభ్యులు ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా కృషి చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని సూచించారు. ప్రతి సమస్యను ఆలస్యం చేయకుండా ఒకటిగా కూర్చుని చర్చించి పరిష్కార దిశగా ముందడుగు వేయడం ద్వారా చంద్రగిరి పట్టణం అభివృద్ధి దిశలో మరింత వేగంగా ముందుకు సాగుతుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# వే బ్రిడ్జ్ మిషన్‌లో చిప్ అమర్చి మోసం

## - శ్రీ సిటీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:
శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని డేనియల్ కంపెనీ ఎదురుగా ఉన్న డిటిజెడ్ ప్రాంతంలో ఉన్న వే బ్రిడ్జ్ వద్ద, కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి, వే బ్రిడ్జ్ మిషన్‌లో చిప్ అమర్చి మోసం చేసినట్లు తెలిసిందని శ్రీ సిటీ డి ఎస్ పి తెలిపారు. సోమవారం శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ లో విలేకర్ల సమావేశంను నిర్వహించారు. శ్రీ సిటీ సబ్ ఇన్స్పెక్టర్ వివరాల మేరకు ఈ విషయమై శ్రీ సిటీ సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ విభాగంలో ఏజీఎంగా పనిచేస్తున్న రమేష్ ఫిర్యాదు చేయడం జరిగినదన్నారు. ఈ కేసును డి.ఎస్.పి. ఆధ్వర్యంలో, ఇన్స్పెక్టర్ సూచనల మేరకు, సబ్ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి దర్యాప్తు జరిపారన్నారు. దర్యాప్తు ఫలితంగా, వే బ్రిడ్జ్ మిషన్‌లో చిప్ అమర్చిన నిందితులను వారికి సహకరించిన వ్యక్తులను సిబ్బంది సహాయంతో సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో అరెస్ట్ చేయడం జరిగింది. క్రైమ్ నంబర్ 97/2025, అండర్ సెక్షన్ 318(4), 329(4) బి ఎన్ ఎస్ ప్రకారం కేసు నమోదు చేయబడిందన్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులు ఉన్నారన్నారు. ఇమ్రాన్ భాష, బాబా సాహెబ్, ఇషాద్ పాషా, మనోజ్ నాయక్, మహమ్మద్ అబ్బాస్. ఇందులో ఐదుగురు బెంగళూరు నగరానికి చెందినవారన్నారు. జాకీర్ హుస్సేన్ గుమ్మడిపూడి గ్రామానికి చెందినవాడన్నారు. ఆరుగురు నిందితులను రిమాండుకు పంపించడం జరిగినదన్నారు.



# ఎస్సీ ఎస్టీ కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించండి -సిపిఎం

## - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్, మెలుగు రమేష్



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:
ఎస్సీ ఎస్టీ కాలనీలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాగలాపురంలోని విద్యుత్ శాఖ ఏడిఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ లు మాట్లాడుతూ సత్యవేడులోని పేరడం గిరిజన కాలనీలోని నివాసం ఉన్న 40 కుటుంబాల యానాదులు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని గత నాలుగు సంవత్సరాలుగా నివాసం ఉంటున్నా కూడా ఇంతవరకు విద్యుత్ సౌకర్యం కల్పించలేదని విమర్శించారు. రాత్రుల్లో పాములు పెడతా దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే త్రాగడానికి నీరు లేకుండా అగచాట్లు పడుతుంటే అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు మండల కేంద్రమైన నాగలాపురంలో దళితులు గత 13 సంవత్సరాలుగాపోరాటం చేసి విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన గల ప్రభుత్వ భూములు వందమంది ఇల్లు కట్టుకొని నివాసం ఉంటే ఇంతవరకు విద్యుత్ సౌకర్యం సాగునీటి సౌకర్యం కల్పించలేదని విమర్శించారు తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కింద పేరడం గిరిజన కాలనీకి నాగలాపురం సుందరయ్య కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అనంతరం వినతి పత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకుల కృష్ణయ్య, మురళి, పేరడం గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళతూరు గ్రామ వరద బాధితులకు అండగా ఎస్ఎఫ్ఐ

## -వరద బాధితుల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
కెవిబిపురం మండలం కళతూరు గ్రామం వరద బాధితులకు ఎస్ఎఫ్ఐ నాయకులు అండగా నిలుస్తామన్నారు. సోమవారం తిరుపతి యూనివర్సిటీ లోని రెజిస్ట్రార్ భూపతి నాయుడును కలిసి కెవిబిపురం మండలం కళతూరు గ్రామం వరద బాధితులను ఆదుకోవడానికి సహాయం అందించాలని వినతి పాత్రని అందించడం ఎస్ఎఫ్ఐ నాయకులు జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీ లోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ను కెవిబిపురం మండలం కళతూరు గ్రామం వరద బాధితులను ఆదుకోవడానికి పంపించాలని కోరడం జరిగినదన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో దాతల సహాయంతో 140 మంది వరద బాధితుల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఎస్ఎఫ్ఐ నాయకులు సేకరించడం జరిగినదన్నారు.




# వరద ముంపు ప్రాంతంలో కలతూరు బాధితులకు చేయూత

## భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన దక్షిణపిండి సురేష్ నరేష్

ప్రజాభూమి ప్రతినిధి కేవిబి పురం
తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం కలత్తూరు గ్రామంలో ఏలూరు రాయల చెరువు గండి ఉండడంతో లోతట్టు కలతూరు హరిజనవాడ పూర్తిగా మునిగిపోవడంతో విషయం తెలుసుకున్న పెరిందేశం దక్షిణపింతి కుటుంబ సభ్యులు కలతూరులో ప్రతి ఇంటికి తిరిగి భోజనం ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్, నరేష్, యువరాజ్, ధనేష్, విజయ్ పాల్గొన్నారు




# బీ.ఎన్.కండ్రిగలో ఎస్.ఏ -1 పరీక్షల పరిశీలన

## - ఎం.ఇ.ఓ. ముని.సుబ్రహ్మణ్యం




ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బీ.ఎన్.కండ్రిగ మండల విద్యా అధికారిగా ఉన్న ఏ. ముని సుబ్రహ్మణ్యం, సోమవారం ఉదయం బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్షరా పబ్లిక్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న ఎస్.ఏ -1 పరీక్షలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల పరీక్షా విధానం, ప్రశ్నాపత్రాల పంపిణీ, పర్యవేక్షణా వ్యవస్థ, పరీక్షా కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి పరీక్షలు సాఫీగా.. నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయో లేదో తెలుసుకున్నారు. ఎం.ఇ.ఓ ముని సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించాలి. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేసేలా పరీక్షా విధానం ఉండాలి అని ఉపాధ్యాయులకు సూచించారు...

# ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి, పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా ఎన్.మురళీ మోహన్



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రాపురం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య స్థాయి పరిశ్రమల అభివృద్ధి కమిటీ సభ్యులుగా రామ చంద్ర పురం మండలం కమ్మపల్లికి చెందిన చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి చిన్న బాబు, మురళీమోహన్ ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మురళీమోహన్, చినబాబు అందించిన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకాన్ని చేపట్టిందని పలువురు అభిప్రా యపడ్డారు. ఈ సందర్భంగా ఎన్.మురళీ మోహన్ మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీలోనే కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నడానికి నాకు ఈ పదవి దక్కడమే నిదర్శనం అన్నారు. నాకు ఈ పదవి ఇప్పించినందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మురళీమోహన్ నియామకం పట్ల మండల కూటమి పార్టీల నాయకులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు...

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## -ఆర్డీఓ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా.

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం వద్ద లబ్ధిదారులతో సిపిఎం తిరుపతి నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆర్డిఓ రామ్మోహన్ ధర్నా చేస్తున్న వారి దగ్గరకు వచ్చి లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాల కేటాయిస్తామని హామీ ఇచ్చి వినతిపత్రం స్వీకరించారు. ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, సిపిఎం నేతలు పి సాయి లక్ష్మి, ఎన్ మాధవ్, పి బుజ్జి, ఎం నరేంద్ర, ఎం జయంతి, ఎం రాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏళ్ల తరబడి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇల్లు కట్టిస్తామని రకరకాల మాయమాటలు చెప్పి నమ్మించి ప్రతి సందర్భంలోనూ మోసం చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీలు ఏర్పాటు చేస్తామని కొంతమందికి పట్టాలి ఇచ్చి నోరు మూయించారు తప్ప ఏ ఒక్కరికి ఇల్లు వచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఏడిచే బిడ్డకు ఎలక్కాయ ఇచ్చినట్టు పట్టాల చేతిలో పెట్టి ఐదు సంవత్సరాలు పేదలను నోరు తెరవనీయకుండా చేశారు తప్ప స్థలాలు ఒక్కరు కూడా ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు. ఆ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనైనా ప్రజలకు మేలు జరుగుతుందేమో ప్రజల కష్టాలు తీరుతాయేమో పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కల నెరవేరుతుందేమోనని పేదలందరూ ఎదురుచూశారని అయితే ఆ ప్రభుత్వం పోయి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఏ మీటింగ్ పెట్టిన నిరుపేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలు రెండు సెంట్లు ఇళ్ల స్థలాల కేటాయిస్తామని ప్రజలందరినీ నమ్మించి ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రజల గురించి పట్టించుకోవడం పూర్తిగా మానేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వ వాగ్దానాల ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాల కేటాయించాలని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి దాదాపు 20 నెలలు కావస్తుందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఆర్డీవో రామ్మోహన్ నిజమైన అర్హులందరికీ ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో వారికి అర్జీలు ఇచ్చి వారి హామీ ప్రకారం ధర్నా కార్యక్రమం విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మునిరత్నం మోదిన్ చిన్న వెంకటయ్య సుజాతమ్మ లోకేష్ శివ బాదుల్లా హమీద్ విజయ్ గంగోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# డా. కాకుమాను వెంకట వేణుకు గోల్డెన్ నంది పురస్కార్

## డా. కాకుమానుకు ప్రింట్ మీడియా జర్నలిజం నుండి సౌత్ ఇండియా గోల్డెన్ నంది పురస్కార్ 2025 ప్రధానం

**ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ ఏపీజేయు రాష్ట్ర అధ్యక్షులు మరియు గ్రేటర్ టుడే జాతీయ తెలుగు దినపత్రిక నిఘా నిజం నిరంతర ప్రవాహం జాతీయ వార దినపత్రిక, కు ప్రచురణ కర్తగా, ఎడిటర్ గా సత్యా సంచార్ హిందీ జాతీయ మాస పత్రికకు సహాయ సంపాదికునిగా ఉన్నారు.**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

హైదరాబాదులో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందు మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డ్స్ 2025 లో జర్నలిజం విభాగం నుంచి గోల్డెన్ నంది పురస్కారంను తెలంగాణ మొదటి సభాపతి సిరికొండ మధుసూదనాచారి మరియు ప్రముఖులు, ఫౌండేషన్ నిర్వాహకులు ఎక్స్క్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరిపెల్లి కలిసి ప్రధానం చేశారు.పురస్కార గ్రహీత డాక్టర్ కాకుమాను వెంకట వేణును సిరికొండ మధుసూదనాచారి అభినందిస్తూ పత్రికా రంగంలో ఇప్పటివరకు చేసిన కృషి ఒక ఎత్తు అయితే ఇకనుంచి మరింత బాధ్యతతో సమాజంలో మీ వృత్తి నైపుణ్యతతో ప్రత్యేకంగా ప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని సూచిస్తూ రాబోయే కాలంలో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కాకుమాను వెంకట వేణు మాట్లాడుతూ గోల్డెన్ నంది అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా నిర్వాహకులకు మరియు ముఖ్య అతిథులకు అతిథులకు కృతజ్ఞతాభి నందనలు తెలుపుతూ రాబోయే కాలంలో జర్నలిజంలో రేపటి తరానికి కావలసిన నాణ్యమైన వార్తా కథనాలతో ప్రజలకు మరింత చేరువగా నాయకులకు అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ వార్త వృత్తి నైపుణ్యం పై రేపటి తరాలకు ప్రత్యేక శిక్షణా తరగతులను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) రాష్ట్ర అధ్యక్షునిగాఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు

# మానవత్వాన్ని చాటుకున్న శ్రీ శయన సంఘ కుటుంబ సభ్యులు

విశాఖపట్నం.ప్రజా భూమి ప్రతినిధి:





విశాఖపట్నం సుజాత నగర్ శ్రీ శయన సంఘ ప్రధాన కార్యాల యం లో ఒక మంచి కార్యక్రమానికి వేదిక అయింది. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆదుకోవడం ఒక మంచి కార్యక్రమంగా చెప్ప వచ్చు. శ్రీ శయన సంఘ కుటుంబ సభ్యుల లో ఒకరైన కోలా జోగారావు గాజువాక పెద్ద గంట్యాడ వాస్తవ్యు లు అతను చాలా రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతున్న సంగతి కమిటీ సభ్యులకు వారి కుటుంబ సభ్యులు కలిసి ఆర్థిక పరిస్థితి గురించి తెలియజేయడంతో కమిటీ సభ్యుల పిలుపుమేరకు సంఘం యొక్క కుటుంబ సభ్యులు. మరియు కమిటీ సభ్యులు తోచిన సహాయం చేయగా 25500/ రూపాయలు వచ్చినవి ఆ మొత్తాన్ని . సుజాతనగర్ లో ఉన్న శ్రీ శయన సంఘ కార్యాలయంలో కమిటీ సభ్యులు మరియు సంఘ సభ్యులు సమక్షంలో కోలా జోగారావు సతీమణి భాగ్యలక్ష్మి కి సంఘ సభ్యులు చేతుల మీదగా అందజేయడం జరిగింది భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మా కుటుంబాన్ని ఆదుకున్నందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికి రాకూడదు అని,. మా యొక్క కష్టం చెప్పిన వెంటనే సహాయం చేసినందుకు శ్రీ శయన కమిటీ సభ్యులకు శ్రీ శయన కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని తెలియజేశారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ మన యొక్క శ్రీ శయన సంఘ కుటుంబ సభ్యులలో ఎవరైనా ఆపదలో ఉన్నా మన కమిటీ సభ్యులు దృష్టికి తీసుకువస్తే వారి యొక్క ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని. వారికి మన సంఘ సభ్యులతో మాట్లాడి తగిన విధంగా సహాయం చేసే దిశగా అడుగులు వేస్తామని . తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శయన సంఘ సభ్యులు మరియు సంఘ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలి

**ఫిర్యాదుల ఆడిట్ ను జిల్లా అధికారులు నిక్కచ్చిగా జరపాలి**

**కీలక ప్రగతి సూచికలు, నియోజక వర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలు సాధించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యత పెరగాలని, మరింత మెరుగైన, సంతృప్తికర మైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎస్. ఇలక్కియ తో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... అర్జీల పరిష్కారంలో విధానపరమైన లోపాలు (ప్రొసీజర్ లాప్సెస్) లేకుండా చూడాలని చెప్పారు. అర్జీల పరిష్కారం సరిగా నిర్వహించని అధికారులపై చర్యలకు వెనుకాడబోనన్నారు. ఫిర్యాదుల ఆడిటింగ్ ను నిక్కచ్చిగా చేయాలని చెప్పారు. కీలక ప్రగతి సూచికల(కే పి ఐ), నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని చెప్పారు.పి జి ఆర్ ఎస్ కు మొత్తం 155 అర్జీలుసోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు మొత్తం 155 అర్జీలు అందాయి. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖ అర్జీలు 51 ఉన్నాయి. పోలీస్ శాఖ కు 23 , పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖకు 20, ఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖలకు 8, డిఆర్డిఏకు 6, దేవదాయ శాఖకు 5, విద్య, గృహ నిర్మాణం, జలవ నరులు, సర్వే శాఖలకు 4 చొప్పున, విభిన్న ప్రతిభవంతుల సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖలకు 3 చొప్పున అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# పుట్టపర్తికి ప్రధాని మోదీ పటిష్ట ఏర్పాట్లు

**సత్యసాయి మహాసమాధి దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించండి**

**-సత్యసాయిబాబా శత జయంతి వేడులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి

శ్రీసత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్క రించుకుని ఈ నెల 19న పుట్టపర్తికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రానున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రపతి సహా వివిధ ప్రముఖులు హాజరుకానున్న దృష్ట్యా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్యసాయిబాబా జయంతి వేడుకల నిర్వ హణపై సచివాలయంలో మంత్రులు, సీఎస్ విజయా నంద్, అధికారులతో ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహిం చారు. పుట్టపర్తికి ప్రము ఖులు రానున్న నేప థ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, పట్టణాన్ని సుంద రంగా అలంకరించాలని సీఎం సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షించేందుకు మంత్రుల కమిటీ పుట్టపర్తిలో పర్యటించాలని ఆదేశించారు. శ్రీ సత్య సాయి శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహి స్తున్నందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మం త్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. భక్తులకు అవసరమైన అన్ని ఏర్పా ట్లు చేయండిసత్యసాయిబాబా మహాసమాధి దర్శన నిమి త్తం పుట్టపర్తి నిలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశిం చారు. వచ్చే వాహనాలకు పార్కింగ్‌తో పాటు పట్టణంలో రాకపోకల ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. బాబా మహాసమాధి దర్శనానికి ఎంత మంది భక్తులు రావచ్చునేదానిపై అంచనా వేసి అందుకు తగ్గట్లుగానే ఏర్పాట్లు చేయాల న్నారు. భక్తుల కోసం అవసరమైన మేరకు ఆర్టీసీ బస్సులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముందుస్తు జాగ్రత్తగా మెడికల్ క్యాంపులు సైతం ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. పుట్టప ర్తిలోని వేర్వేరు ప్రాంతాల్లో 10 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలియజేశారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 10 రోజులు 682 రైళ్లుపుట్టపర్తికి వచ్చే భక్తులకు చిన్నపాటి ఇబ్బందులూ తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పారిశుద్ధ్యం నిర్వహణకు 250 మంది సిబ్బంది, వచ్చే భక్తులకు తాగునీరు, ఆహారం, మరుగుదొడ్లు వంటి సదుపాయాలను కల్పిస్తున్నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. జయంతి వేడుకల నేపథ్యంలో 65 ప్రత్యేక రైళ్లతో పాటు ఈనెల 13వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు 682 రైళ్లు పుట్టపర్తికి రైల్వే శాఖ నడుతోందని వివరించారు. పుట్టపర్తి బస్ స్టేషన్ నుంచి రైల్వే స్టేషన్‌కు రోజుకు 20 బస్సులు భక్తుల రవాణా కోసం ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. సమీక్షలో మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.



# చట్టబద్ధ దత్తత ఒక వరం

**- మార్గదర్శకాలకు అనుగుణంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలకు అనుగుణంగా ఈ ఏడాది నవంబర్ నెలలో దత్తతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని.. ప్రభుత్వాల మార్గదర్శకాలను అనుసరించి చట్టబద్ధంగా దత్తత తీసుకోవడం ఒక వరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అధికారులతో కలిసి శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో దత్తత అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దత్తతకు సంబంధించిఎట్టిపరిస్థితుల్లోనూ దళారీలను నమ్మవద్దని.. చట్ట పరంగా దత్తత తీసుకోవడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవాల నుకుంటే సమగ్ర బాలల సంరక్షణ పథకం, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖను సంప్రదించవలసిన దిగా తెలియజేయుచున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల దత్తత ఇతివృత్తంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీపీవో రాజేశ్వరరావు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# కమిటీల ప్రమాణస్వీకారోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించండి

**పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న నిబద్ధతతో కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయండి**

**స్థానిక ప్రజలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనేలా ఇంచార్జిలు ఏర్పాట్లు చేయాలి**



**దీంతో పాటు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 138వ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**పార్టీ ముఖ్య నేతలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు టెలి కాన్ఫరెన్స్**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి జరగనున్న కమిటీల ప్రమాణస్వీకారం కార్యక్రమాలపై, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు ఈరోజు పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, జిల్లా అధ్యక్షులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేపటి నుంచి మూడు రోజుల పాటు జరిగే మండల, క్లస్టర్, యూనిట్, గ్రామం, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంను ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కొత్తగా నియమి తులైన కమిటీ సభ్యులకు తన అభినందనలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న నిబద్ధతతో కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయాలని కోరారు. ఈ వేడుకల్లో భాగంగా మొదట పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలని, ప్రమాణస్వీకారం అనంతరం కేక్ కటింగ్ లు, సన్మానాలు, గ్రూప్ ఫోటో సెషన్‌లు, హోర్డింగ్‌లు మరియు బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని మండలాలు ఒకే విధమైన యూనిఫామ్ శైలిలో వేడుకలు నిర్వహించాలి, స్థానిక ప్రజలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జిలను ఆదేశించారు. ఈ వేడుకల ద్వారా పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం రేకెత్తి, బలమైన ఆర్గనైజేషన్ నిర్మాణానికి దోహదం చేస్తుందని అన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు తప్పక హాజరై, కొత్త కమిటీ సభ్యులను ప్రోత్సహించాలని కోరారు. ప్రతి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తమ మండలాల్లో జరిగే వేడుకల వివరాలు, ఫోటోలు, వీడియోలు అధికారిక బృందాలకు పంపాలని ఆదేశించారు. వేడుకల ముఖ్య ఘట్టాలను సోషల్ మీడియాలో #Committee Celebration 2025 #TDP హ్యాష్‌ట్యాగ్‌లతో ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి నాయకుడు తన అధికారిక సోషల్ మీడియా పేజీలో వేడుకల ఫోటోలు, వీడియోలను షేర్ చేయాలని పిలుపుని చ్చారు. కొత్త కమిటీలతో తెలుగుదేశం పార్టీ గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలపడుతోందని, ఈ వేడుకలు కేవలం ఆచారప రమైనవి కాదు, అవి మన కేడర్‌లో ఐక్యత, ఉత్సాహం, నిబద్ధతకు ప్రతీక అని అన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 138వ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండినవంబర్ 11వ తేదీన జరగబోయే మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 138వ జయంతి కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో అధికారికంగా విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుండి ప్రజలతో కలిసి తెలుగుదేశం పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు తప్పనిసరిగా ఈ వేడుకల్లో పాల్గొని మహానేతకు నివాళి అర్పించాలన్నారు.

# ముందు అవగాహన... ఆ తర్వాతే చలానా

**ట్రాఫిక్ నిబంధనల అమల్లో సరికొత్త మోడల్ అమలు**

**రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాటలు, అగ్నిప్రమాదాల నివారణపై ఫోకస్ పెట్టండి**

**ఆర్టీజీఎస్‌పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు**




ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలని అధికా రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. నిబంధనల ఉల్లంఘనలపై అవగాహన కల్పించిన తర్వాతే చలానా విధించే అంశాన్ని పరిశీలించాలని స్పష్టం చేశారు. సచివాలయంలో సోమవారం ఆర్టీజీఎస్‌పై ముఖ్యమంత్రి సమీక్షించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి దాని ఆవశ్యకతను వివరించాలని సూచించారు. భారీ ఎత్తున చలానాలు వేయాలన్న అధికారుల ప్రతిపా దనలను సీఎం సున్నితంగా తిరస్కరించారు. చలానాలు వేసి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ క్రమంలో హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ముందుగా హెల్మెట్లు, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారికి అవగాహన కల్పించడంతోపాటు... వారు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారనే విషయాన్ని వారి ఫోన్లకు మెసేజీలు పంపాలని సూచించారు. ఆ తర్వాత కూడా వారి నిబంధనలు ఉల్లంఘిస్తుంటే అప్పుడు చలానాలు వేయాలని స్పష్టం చేశారు. దీని వల్ల నిబంధనలు ఉల్లంఘించిన వారికి తాను తప్పు చేసినందు వల్లే చలానాలు వచ్చాయనే భావన కలుగుతుం దని చెప్పారు. ఇందులో కేరళ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో జరిగిన వరుస రోడ్డు ప్రమాదాలు, తొక్కిసలాట, అగ్ని ప్రమాదాలు వంటి అంశాలను సీఎం ప్రస్తావించారు. ఇలాంటివి జరగ్గకుండా ఉండేలా పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి... నిర్మాణత్మక ప్రణాళికను తయారు చేయాలని నిర్దేశించారు. దీనికి సంబంధించి ఎస్ఓపీలను సిద్ధం చేసి వారం రోజుల్లోగా అందివ్వాలని సీఎం అధికారులను ఆదేశించారు. జన సమూహాల్లో తొక్కిసలాటలు జరగకుండా క్రౌడ్ మేనేజ్మెంట్‌ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సీసీ కెమెరాల ద్వారా రోడ్డు ప్రమాదాలను ఏ మేరకు నియంత్రించగలమనే అంశాన్ని కూడా విశ్లేషించాలని చెప్పారు. రహదారులపై గుంతలు కన్పించకూడదు పాలనలో తన ప్రాధాన్యతలను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు.రాష్ట్రంలో గుంతలు లేని రహదారులు, డ్రైనేజీలు, నీటి నిర్వహణ, ఉద్యోగ, ఉపాధి కల్పన, పంటలకు మద్దతు ధర... ఇవే తన ప్రాధాన్యతలని స్పష్టంగా చెప్పారు. అధికారులు ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఇప్పటికీ రోడ్లు సరిగా లేవనే ఫీడ్ బ్యాక్ వస్తుందని అలా జరగకుండా చూసుకోవాలని చెప్పారు. గత పాలనలో రహదారుల నిర్వహణ కూడా పట్టించుకోలేదని... ఆ నిధులను వేరే కార్యక్రమా లకు మళ్లించారని.. అందువల్లే రహదారులు దారుణంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. కారణలేమైనా.. రోడ్లపై గుంతల్లేకుండా చూడా ల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని... తక్షణం ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇదే విధంగా డ్రైనేజీల నిర్వహణ కూడా సరిగ్గా చేపట్టాలని... నిర్వహణ సరిగా లేకపోవడం కారణంగా నీళ్లు నిలిచిపోయే పరిస్థితులు ఉండకూ డదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జాబ్ మేళాలు నిర్వహించాలని...వాటి గురించి నిరుద్యోగ యువతకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని, రైతులకు సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. అవినీతి ఉండకూడదు... పనితీరు మెరుగ వ్వాలిప్రభుత్వం అందిస్తున్న వివిధ పౌరసేవలపైనా ముఖ్యమంత్రి సమీక్షలో చర్చించారు. రిజిస్ట్రేషన్ సేవలు, పారిశుద్ధ్య, రేషన్ పంపిణీ, దీపం-2.0 వంటి పథకాల పనితీరుపై అధికారులతో సమీక్షించారు. గతంతో పోల్చుకుంటే రిజిస్ట్రేషన్ల సేవల విషయంలో పనితీరు కొంతమేర మెరుగైందని అన్నారు. కొన్ని చోట్ల కొందరు అధికారుల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని... దీన్ని సరిచేసుకు నేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెండున్నర నెలల్లో రిజిస్ట్రేషన్ సేవల్లో తాను ఆశించిన మార్పులు కన్పించాలని అధికారు లను ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి పార్ధసారథి, సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికా రులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677

ఏరియా ఆసుపత్రిలో
## పాలు రొట్టెలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం
రామచంద్రాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ,బాలింతలకు ప్రతీ నెలా పంపిణీ చేసే పాలు రొట్టె కార్యక్రమాన్ని పోలిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కృత్తివేటి పేర్రాజు పంతులు చాటుపుల్ ట్రస్ట్ చైర్మన్ నాయుడు మాస్టారు రామచంద్రాపురం ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి శ్రీనివాసరావు , రామచంద్రాపురం పట్టణ జనసేన ఇన్చార్జి గొల్లపల్లి కృష్ణ , రామచంద్రపురం పట్టణ జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాసరావు ,ఆర్ఆర్ గ్రాండ్ అధినేత కొండేటి శ్రీనివాసరావు, పోలిశెట్టి పెదబాబు జనసేన పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ , పడాల లోవ రాజు ,మీడియా ఇంచార్జ్ సెనగల వెంకటేశ్వరరావు వార్డు ఇంచార్జ్ రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్ ఆసుపత్రి సిబ్బంది ఎన్ డి ఏ కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.రామచంద్రాపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రతీ నెలా జరుగుతోంది.

## గొల్లపల్లి సూర్యారావుని పరామర్శించిన చింతా అనురాధ



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం
అమలాపురంలోని కిమ్స్ హాస్పిటల్లో గుండె సంబంధిత సమస్యలతో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ అనురాధ వెంట జున్నూరి బాబీ,కొనుకు గౌతమి మోటూరి సాయి, మోటూరి సత్యం, అంబికా శ్రీను, నక్క సంపత్ , నక్క చంద్రశేఖర్ బర్రె సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వన సమారాధనకు హాజరయిన తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు



ప్రజాభూమి ప్రతినిధి–రాజోలు
రాజోలు మండలం శివకోడు గ్రామం, మాజీ ఎమ్మెల్యే కీ.శే. మంగెన గంగయ్య కాపు కళ్యాణ మండపం నందు కాపు నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి హాజరై వారికి అభినందనలు తెలియజేసి, అన్నప్రసాదం స్వీకరించిన, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, శ్రీ సుబ్బాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఇంచార్జ్ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న, శిరంగు కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ మేనేజర్ తో కేక్ కటింగ్ చెయించిన మనవళ్లు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం
అమలాపురం మండలం సవరపాలెం శ్రీరమా సత్యనారాయణ స్వామి దేవస్థానం కమిటీ మెంబర్ సత్తి. రామచంద్ర రావు రిటైర్డ్ బ్యాంక్ మేనేజరుచే కుమారుడు పిల్లలు వాళ్ల తాతతో సోమవారం ఇంటి వద్ద కేక్ కటింగు చేయించంచారు. ఈ కార్యక్రమంలో సత్తి వెంకటేశ్వరరావు. సత్తి ప్రసాద్.(రామ్మూర్తి).సత్తి వెంకటరత్నం.సత్తి .కిషోర్. సత్తి శ్రీరామవర ప్రసాద్. సత్తి .శ్రీనివాసరావు (సివిల్ ఇంజనీర్) సత్తి సత్య కృష్ణ. సత్తి .చిన్న (కాశి ). సత్తి .కిరణ్. కుటుంబ సభ్యులు కేక్ కటింగ్ లో పాల్గొని రామచంద్రరావుకు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు,

## మాజి సొసైటీ అధ్యక్షులు పితాని సుబ్రహ్మణ్యంకు మాతృవియోగం

**పలువురు వైసీపీ శ్రేణులు పరామర్శ**



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు
కాజులూరు మండలం తణుకువాడకు చెందిన స్థానిక పిఏసిఎస్ మాజీ చైర్మెన్, శెలపాక మాజీ ఎంపీటీసి, వైఎస్సార్సీపీ నియోజకవర్గ బిసి సెల్ కన్వీనర్ పితాని సుబ్రహ్మణ్యం మాతృ వియోగానికి గురయ్యారు. సుబ్రహ్మణ్యం మాతృమూర్తి మంగయ్యమ్మ(79) ఆదివారం రాత్రి ఇంటివద్ద అనారోగ్యంతో మృతిచెందారు. మంగయ్యమ్మకు ఐదుగురు కుమారులు. ఒక కుమార్తె ఉన్నారు. సుబ్రహ్మణ్యం రెండవ కుమారుడు కాగా పెద్ద కుమారుడు సత్యనారాయణ గ్రామంలో పార్టీ అబివృద్ధికి కృషిచేస్తూ వ్యవసాయం పనులు నిర్వహిస్తున్నారు. మూడవ కుమారుడు పితాని శ్రీనివాస్ న్యాయవాది వృత్తిని నిర్వహిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోక్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా పనిచేసారు. ప్రస్తుతం పార్టీ జిల్లా లీగల్సెల్ కన్వీనర్గా సేవలందిస్తున్నారు. ఇక నాలుగవ కుమారుడు రవిశేఖర్ అమరావతిలోని ఏపీ సెక్రటియోట్లో పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగ భ్యాధతలు నిర్వహిస్తున్నారు. సోమవారం గ్రామంలో మంగయ్యమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కన్వీనర్ పిల్లి సూర్యప్రకాశ్, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు. మండల పార్టీ అధ్యక్షుడు పిల్లి కృష్ణమూర్తి, పార్టీ జిల్లా కమిటి సభ్యుడు దంగేటి అరుణ్కుమార్, మండల ఎసీసెల్ చైర్మెన్ పోలినాటి సూర్యచంద్రం. ఎంపీటీసి జొన్నకూటి వెంకటేశ్వర్రావు. పోతురాజు బాబురావు. నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు అంతిమ యాత్రలో పాల్గొని మంగయ్యమ్మ మృతికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## మన ఊరు మనందరి బాధ్యత తరుపు నుండి మోర్త సుజాతకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 38.430/-లు ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి–పిఠాపురం
కాకినాడ జిల్లాపిఠాపురం మండలం నవఖండ్రవాడ గ్రామానికీ చెందిన మోర్త సుజాత (27) కు ఇద్దరు చిన్న పిల్లలు పెద్దపాప (5) చిన పాప (3) నవఖంద్రవాడ గ్రామములో నివసిస్తున్నారు. ఈమెకు చిన్న వయసులో రెండు కిడ్నీ పాడు అయిపోయాయి.కిడ్నీ మార్చడానికి సుమారుగా రూ.15,00,000/ అవుతుందనీ డాక్టర్లు తెలిపారు.అర్థికముగా వెనకబడిన ఉన్న కుటుంబం కూతురు పరిస్థితి చిన్న పిల్లలు ఇద్దర్నీ చూసి తల్లిదండ్రులు చాలా వేదన చెందుతున్నారు. సుజాత తల్లిదండ్రులు ఈ విషయం ముదర సోమరాజుకి తెలియజేయగా వెళ్లి పరిశీలించి మీకు అండగా ఉంటామని మన ఊరు మనందరి బాధ్యత తరపున సుజాతకు మనవంతు సాయం చేయాలని కోరగా సేకరించిన మొత్తం రూ.38,430/–లు ఆర్థిక సాయం అందజేసి మీకు ఎప్పుడు అండగా ఉంటామని ధైర్యం ఉండాలి చెప్పడం జరిగింది.

దీనికి సహక రించిన పతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదర సోమరాజు, మాక శ్రీను, బళ్ళ సురేష్, లవ్ కేర్ చారిటీ సంస్థ వారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఒలీవల స్వస్థత సభలు



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట
రావులపాలెం – ఏ మతములు గాని ఏ కులములు గాని దూషించరాదు ద్వేషించరాదు అని మూల సిద్ధాంతాన్ని తూచా తప్పకుండా క్రీస్తు సువార్త ప్రకటించడమే తమ ముఖ్య ధ్యేయమని అమృత రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో ఓలీయుల స్వస్థత శాల ఆవరణలో పదవ వార్షికోత్సవ మహాసభలు ఘనంగా ముగిసాయి. శాల వ్యవస్థాపకులు పమ్మి అమృత రావు అధ్యక్షతన గత మూడు రోజులుగా జరిగిన క్రీస్తు సువార్త బోధనలు, రాష్ట్రంలో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన బోధకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైబిల్ మిషన్ మూల సిద్ధాంతం అయినటువంటి ఏ కులములు గాని, ఏ మతమును గాని దూషించరాదు ద్వేషించరాదు అని మూలాన్ని విడవకుండా క్రీస్తు మాటలను బోధించి శాంతి సన్మార్గం వైపు నడిపించడమే తమ ముఖ్య ఉద్దేశమని గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి పదంలో నడిపించెందుకు యువత వ్యసనాలను వదిలి సన్మార్గం వైపు ముందుకు కొనసాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు డేనియల్ పాల్ ముఖ్య ప్రసంగికులుగా రెవరెండ్ జాన్ గ్లోరియస్, రెవరెండ్ జాన్ పీటర్సన్, రెవరెండ్ క్రాంతికుమార్, రెవరెండ్ అబ్దుల్ రజాక్, సికిలి ధనరాజ్, పాస్టర్ సువర్ణ రాజు, పాస్టర్ మధుబాబు ,డాక్టర్ ఎన్ఆర్డి నోవా, రెవ సత్యానందం, కె యాకోబు, రెవ పి యోసేపు, రెవ ఎన్ సల్మాన్ రాజు, రెవ వి క్రిష్టాఫర్, పాస్టర్ జాకెర్యా, పాస్టర్ ఏసురత్నం, రెవ కరుణాకర్, రెవ.జెకర్యా, రెవ మధు నాయక్, రెవ బ్లేస్సి ఏలీసా, రెవ పిటర్, రెవ లాజర్, పాస్టర్ శాంతి కిరణ్, కుంచే రాజు, సరాగుల రవి కిరణ్, వెలిగట్ల రాజు, రొక్కల ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులను మోసం చేసిన మాట మార్చిన కూటమి ప్రభుత్వం



ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం
రంపచోడవరం కేంద్రంగా గిరిజన జిల్లా ఏర్పాటు చెయ్యాలి.గిరిజన చట్టాలు 1/70 చట్టం,పీసాచట్టం, అటవీ హక్కుల చట్టం, అమలు చెయ్యాలి.జీవో నంబర్ 3 అమలు చేసి గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి. ఆదివాసీ గిరిజన సంఘం సిపిఎం మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం తెల్లం తమ్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ క్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సీసాం సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలో రాకముందు రద్దయిన జి ఓ నంబర్ 3 అమలు చేసి ఉద్యోగాలు గిరిజనులకు ఇస్తాను, అలాగే రంపచోడవరం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తాను,అరకు సభలోహామీ ఇచ్చి,గెలిచాక చంద్రబాబు మోసం చేశారు అని విమర్చించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని.డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పులి సంతోష్ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య,పాయం సీతారామయ్య మడకం నాగమణి, సూడె శంకర్,సర్పంచి బొగ్గారామారావు. బుగ్గ సుబ్బయ్య. పొడెం రామారావు. తదితరులు పాల్గొన్నారు

## 2 వ రోజు మండలంలో కొనసాగిన ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర

**గో బ్యాక్ నాన్ ట్రైబల్ టీచర్స్**



ప్రజాభూమి ప్రతినిధి–కూనవరం
ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో వి ఆర్ పురం మండలం కోటారు గోమ్ము గ్రామం నుండి మొదలైన సత్యాగహ యాత్ర రెండొవ రోజు మండలంలోని బొజ్జరాయి గూడెం నుంచి ప్రారంభమై ప్రతి గ్రామ గ్రామనా ప్రజలను చైతన్యం చేస్తూ ఆదివాసి సత్యాగ్రహ యాత్ర సాగుతుంది.ఈ యాత్రను ఉద్దేశించి యాత్ర రథసారథి ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర మాట్లాడుతూ మెగా డీఎస్ సి లో దగాపడ్డ ఆదివాసి నిరుద్యోగ యువత ఆందోళనకు అండగా అన్యాయానికి గురైన ఆదివాసి న్యాయం కోసం పోరాటానికి సిద్ధమై గో బ్యాక్ నాన్ ట్రైబల్ టీచర్స్ నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలను చైతన్య పరిచేందుకు చేపట్టిన ఆదివాసి సత్యాగ్రహ యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసి యువత, నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధ్యాయులు కలిసికట్టుగా కదం తొక్కాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన ఆదివాసీలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వెంటనే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టాన్ని చేసి, రాజ్యాంగ విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలోని నియమించిన నాన్ ట్రైబల్ టీచర్స్ ని మైదాన ప్రాంతాలకు తరలించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్ సి ద్వారా స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని, అలానే ముంపు మండలాలను కలుపుతూ రంపచోడవరం,పోలవరం నియోజకవర్గం కలిపి రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర పేరుతో జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మన న్యాయమైన డిమాండ్లు నెరవేరక పోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ రాబోయే కాలంలో విద్యాసంస్థల బందుకు, చలో అమరావతి ఉద్యమానికి సిద్ధం కావాలని స్పష్టం చేశారు. ఈ యాత్ర కార్యక్రమంలో ఆదివాసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి కుంజా.అనిల్, డివిజన్ ఉపాధ్యక్షులు ఉయిక రాంప్రసాద్, వెటకాని మల్లయ్య, గిరిజన స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర సమన్వయ కర్త కిరసాని కిషోర్,పాడేరు జేఏసీ కో కన్వినర్, పాంగి.అంజిరావ్, సోడే.అర్జున్,సోడే. ప్రకాష్ చిక్క. శ్రీనివాస్, పాల్గొన్నారు.

## విలసవిల్లి సర్పంచ్ సలాది ఊర్మిళాదేవిని సత్కరించి చేనేత కార్మికులు

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం



ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామములో చేనేత కులానికి చెందిన (దేవాంగ, కర్ణబత్తుల, పద్మశాలీ) కులాలకు సర్వే నెం.166/28 లో వీవర్స్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణం కొరకు గత జగనన్న ప్రభుత్వములో ఈ చేనేత సొసైటీ బిల్డింగ్ నిర్మించడానికి సర్పంచ్ ఊర్మిళాదేవి సతీష్ దంపతులు చాలా కృషి చేయటంతో చేనేత కార్మికులు ఊర్మిళాదేవిని ఘనంగా సన్మానించారు. ఈ బిల్డింగ్ నిర్మించే స్థలం గ్రామ కంఠం భూమిగా ఉండుటచేత అప్పుడు నూతన బిల్డింగ్ నిర్మించడానికి రెవిన్యూ అధికారులు అనుమ తులు ఇవ్వకపోవడంతో గ్రామ సర్పంచ్ ఊర్మిళాదేవి సతీష్ గ్రామ,మండల, జిల్లా రెవిన్యూ అధికారులను కలిసి ఈ సమస్యను పరిష్కరించి ఈ స్థలములో బిల్డింగ్ నిర్మాణం జరగడానికి చాలా పాటు పడ్డారని అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో నూతనచేనేత సొసైటీ బిల్డింగ్ పనులు ప్రారంభించిన కార్యక్రమంలో సర్పంచ్ కూడా పాల్గొని అభివృద్ధికి సహకరించినప్పటికీ గ్రామంలో అభివృద్ధిని వార్వలేని కొంతమంది వ్యక్తులు ఈ విషయంలో బురద చల్లాలని చూసారని, అటువంటి ఏమి పట్టించుకోవద్దని కోరారు.సర్పంచి దంపతులు మా చేనేత కార్మికులకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మేము ఎన్నటికీ మర్చిపోలేమనీ, గ్రామాల్లో సంస్కరణ లేని వ్యక్తుల మాటలు పట్టించుకోవద్దని కోరుతూ ఈ చేనేత సొసైటీ భవననిర్మాణానికి, పంచాయితీ నుండి అనుమతులు యిప్పించ వలసినదిగా వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటి అధ్యక్షులు సలాది సతీష్,బళ్ళ నాగ సతీష్,.ఆశపు వీరభద్రరావు,తాళ్ళ మల్లిఖార్జున రావు, కారుపర్తి గిరిజాపతి, కాశిన అప్పారావు ( కడి) సూర్యప్రకాశరావు, పప్పు రామన్న', గుమ్మడి నీలకంటేశ్వరావు, పుత్సల చిన వెంకటేశ్వరావు, గంపల పల్లపు సుబ్బారావు, బళ్ళ సత్యనారాయణ, పప్పు బాల శివ శంకర రావు తదితర చేనేత సోదరులు పాల్గొన్నారు.

## మండపేట సిఐ దొర రాజుకు జనసేన యువనేత పుట్టినరోజు శుభాకాంక్షలు.

**–శివకృష్ణ ఘనంగా సత్కారం.**

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు
మండపేట రూరల్ సిఐ పి.దొర రాజు పుట్టినరోజు పురస్కరించుకుని కాజులూరు మండలం జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈమేరకు శివకృష్ణతో పాటు శీల గ్రామం నుండి పలువురు మండపేట తరలివెళ్లారు.ఈసందర్భంగా దొరరాజుకి శాలువా కప్పి బొకే అందజేసి ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆరాధించే కేసును కట్ చేయించారు.ఈసందర్భంగా ఒకరుకొకరు కేకుని తినుపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## శైవ క్షేత్రాలలో కార్తీక దీపకాంతులు

**కార్తీక మాసంలో మూడవ సోమవారం వైభవం**
**పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ**



ప్రజా భూమిప్రతినిధి–కొత్తపేట
కొత్తపేట – పవిత్ర కార్తీక మాసంలో మూడవ సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని శైవ క్షేత్రాలన్నీ భక్త జనసంద్రంగా మారాయి. ముక్కంటిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్త కోటితో ఓం నమఃశివాయ మంత్రం అన్ని ఆలయాలలో ప్రతిధ్వనించింది. కొత్తపేట మండలంలోని పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి దేవాలయం (స్వయంభూ క్షేత్రం) వైభవం ఈరోజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని, శివయ్యకు పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి, వారి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ పి.కామేశ్వరరావు పర్యవేక్షణలో సిబ్బంది ఎలాంటి తోపులాటలు జరగకుండా, సులువుగా దర్శనం లభించేలా ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి పటిష్ఠమైన సేవలు అందించారు. భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన నెలరోజుల ప్రసాద వితరణ కార్యక్రమం తోట వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిరాటంకంగా కొనసాగుతోంది.


## పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ జిల్లా అధ్యక్షునిగా రాధాకృష్ణ ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం
అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీరాజ్ గ్రాడ్యుయేట్స్ ఇంజనీరింగ్ జిల్లా అధ్యక్షునిగా రాధాకృష్ణను ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. కాటన్ గెస్ట్ హౌస్ లో సోమవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఎన్నిక కార్యక్రమం జరిగింది. ప్రధాన కార్యదర్శి గా బి.దుర్గా కొండలరావు. ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ పి.సుజాత కోశాధికారిగా పి.సత్యనారా యణను ఎన్నుకున్నారు. ఎన్నిక కార్యక్రమం లో పులి రామకృష్ణారెడ్డి. అన్యం రాంబాబు. పిఎస్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ హరీష్ బాలయోగి

ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం



వైద్యం ఖర్చుల రియింబర్స్ మెంట్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి ఆయన కార్యాయలంలో లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధి పొందిన వారిలో సరిపెల్ల సుజాత 81,000.రూపాయలు. పోతుకుర్రు గ్రామం.బల్ల విజయ లక్ష్మి 1,50,000. రూపాయలు.నాగుల్లంకకొరపు భవానీ శంకర్ 63,366.రూపాయలు. అయినవిల్లిలంక. ఊటాల రియానా 30,127. రూపాయలు.నడిపూడిమొత్తం 3,24, 493/– (మూడు లక్షల ఇరవై నాలుగు వేల నాలుగు వందల తొంబై మూడు) రూపాయలు మొత్తాన్ని అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎంపీ హరీష్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమ వైద్యం ఖర్చులు రీయింబర్స్ మెంట్ చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, ఎంపీ హరీష్ బాలయోగి కి లబ్ధిదారులు కృతజ్ఞ తలు తెలియజేశారు.

# పొడరాళ్లపల్లి ముంపు సమస్యపై మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ

**ముంపు బాధిత గ్రామం సమస్యలపై మళ్లీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ముంపు సమస్య ప్రజల జీవనోపాధిని దెబ్బతీస్తోంది – తక్షణ చర్యలు అవసరం : సత్యకుమార్ యాదవ్**

**పొడరాళ్లపల్లి గ్రామ ప్రజలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చిన – నిమ్మల రామానాయుడు**

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం పొడరాళ్లపల్లి గ్రామ ప్రజలు, రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గత కొన్నేళ్లుగా ఎదుర్కొంటున్న ముంపు సమస్య, పరిహారం, మరియు పునరావాసం అంశాలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో సమర్పించిన లేఖలో ప్రస్తావించిన అంశాలను గుర్తుచేస్తూ, గ్రామ రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సవివరంగా వివరించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "పొడరాళ్లపల్లి గ్రామ ప్రజలు వరసగా ప్రతి సంవత్సరం ముంపు బాధను అనుభవిస్తున్నారు. ఇది కేవలం ఒక పర్యావరణ సమస్య కాదు, ఇది ప్రజల జీవనోపాధికి, వ్యవసాయానికి నష్టం కలిగించే ప్రధాన సమస్య. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలి. ప్రజలకు న్యాయం జరిగేలా పరిహారం, పునరావాసం



ప్రక్రియ వేగవంతం కావాలి" అని తెలిపారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించి "పొడరాళ్లపల్లి గ్రామ ప్రజల సమస్యపై పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి, రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటాం. శాఖాధికారులను ఇప్పటికే దీనిపై నివేదిక కోరాం. త్వరలోనే అనుకూల నిర్ణయం వస్తుంది" అని హామీ ఇచ్చారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమ పోస్టర్ విడుదల

**12వ తేదీ జరగబోయే ర్యాలీని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేద్దాం**

ప్రజాభూమి, పులివెందుల

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం పోస్టర్ సింహాద్రిపురం గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని గొప్ప కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక గొప్ప సంకల్పంతో ఆయన హయాంలో శ్రీకారం చుట్టారు. ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం పీపీపీ విధానం తీసుకు వచ్చి దాని ద్వారా మెడికల్ కాలేజీలను ప్రైవేటీక రణ చేయాలని నిర్ణయించుకోవడం చాలా దుర్మార్గమైన ఆలోచన దీని ద్వారా నష్టపోయేది పేద ప్రజలే. అంతేకాదు రాష్ట్రంలో అనేకమైన సమస్యలు అకాల వర్షాల వల్ల రైతన్నలు లబోదిబో మంటున్నారు,అరటి రైతులు,చీనా రైతులు, ఉల్లి రైతులు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నా రు.ప్రశ్నిస్తా,ఉతికేస్తా,ఆరేస్తా అని చెప్పున్నటువంటి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఇంతటి దారుణాలు నష్టాలు అన్యాయాలు జరుగుతుంటే ఆయన ప్రశ్నించడమే మర్చిపోయారు.ఏదేమైనా గాని మెడికల్ కాలేజల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకునేంతవరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదు అలాగే ప్రజలపక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగా నిలబడుతుంది అని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో వి.రామ్మోహన్ రెడ్డి ,వి.అరవిందనాథ్ రెడ్డి , బ్రహ్మానంద రెడ్డి ,జాఫర్ ,కిషోర్ రెడ్డి , జిల్లా కార్య దర్శి సాకం నీలవర్ధనరెడ్డి, భాస్కర్ రెడ్డి ,మధు రెడ్డి , చెన్నకేసవ రెడ్డి ,రుషికేశవ రెడ్డి, కృష్ణా రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి , చాణిక్య రెడ్డి, శాలివాహన రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,తిరుమని రెడ్డి , షబ్బీర్ , గౌస్ , బిలాల్ , నాగరాజు, రమణారెడ్డి , ఎస్సి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన వనభోజనం మహోత్సవం

**భక్తులని ఆకట్టుకున్న మహిళా కోలాటం**


ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల లోని చెరువు కట్ట లో వెలిసిన శ్రీ భైరవ స్వామి దేవస్థానం సన్నిధానంలో వనభోజన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి శ్రీకృష్ణదేవరాయల చిత్రపటంతో ఊరేగింపుగా మహిళలతో కోలాటంతో భక్తిశ్రద్ధలతో ప్రజలు పాల్గొన్నారు ఏ అక్కడ నుండి ర్యాలీగా చెరువు కట్ట వరకు ఊరేగింపుగా వెళ్లి కట్టపై వెలసిన భైరవ స్వామి సన్నిధిలో భారీగా మహిళలు పాల్గొని గంగమ్మకు పూజలు చేసి దీపాలు వెలిగించారు భక్తులు దర్శనం వనభోజనాలు స్వీకరించారు గ్రామానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్, యనమల సుధాకర్, ఆర్ వి రామకృష్ణ వైష్ణవి స్కూల్ యజమాని, సీతా వెంకటసుబ్బయ్య, వావిళ్ళ ప్రభంజన్ కుమార్, నారిశెట్టి సుప్రజ మార్కెట్ యార్డ్ చైర్మన్ బద్వేల్, రాళ్లపల్లి నరసింహులు, రాళ్లపల్లి రవి, చెన్ను రాజశేఖర్, రాయలసీమ సమితి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, నరేష్, బాలచంద్ర, రచయిత బొల్లు రామమోహన్, చెన్నం శెట్టి సుబ్బరాయుడు,, బద్వేల్ బలిజ సంఘం నాయకులు కొంకుల రాంబాబు, దగ్ధం వెంకటేశ్వర్లు, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య దగ్ధం నాగార్జున చిన్ని సుబ్బరాయుడు, పెరుగు వెంకటయ్య ధనిశెట్టి ఓబయ్య, తమ్మిశెట్టి రఘురాముడు కెప్టెన్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగ ప్రతిష్ట మహోత్సవం



ప్రజాభూమి పోరుమామిళ్ల : శ్రీ రెడ్డినగర్ కోదండరామ స్వామి దేవాలయం నందు స్వస్తిశ్రీ విశ్వవసు నామ సంవత్సర శరనృతౌ కార్తీక మాస శుద్ధ షష్టి సోమవారం ఉదయం నిమిషాలకు పునర్వసు నక్షత్రం సుముహూర్తాన నాగ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజ కార్యక్రమంలో దేవస్థాన గౌరవ అధ్యక్షులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి దేవస్థాన అధ్యక్షుడు చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి, భారతి, రామ సుబ్బారెడ్డి, దియ్యాల శ్రీనివాసులు, మంజుల దంపతులు రెడ్డినగర్ వాసులు భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజ కార్యక్రమం మాత్రం తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు.



## నాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం



**సమస్యలపై నిర్లక్ష్యం వీడాలని అధికారులకు ఆదేశం**

**377 అర్జీల స్వీకరణ : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

నాణ్యతే ప్రామాణికంగా అర్జీల పరిష్కారం తో పాటు అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ సమావేశ భవనంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ , అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డి ఆర్ ఓ మలోలా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు వివిధ సమస్యలపై సమర్పించిన అర్జీలను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా, అలాగే ఆడిట్ తప్పనిసరిగా చేయాలని, పర్ఫామెన్స్ కి ఇండికేటర్లలో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయాలని ప్రాధాన్యత అంశాలపై సమీక్షలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే ఈనెల 17 నుండి 30 వరకు క్షేత్రస్థాయిలో ఇంటింటి కుష్టువ్యాధి నిర్ధారణ కార్య క్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమన్వయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని విజయంతం చేయాలన్నారు.రేపటి రోజున మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినోత్సవంలో భాగంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడినవినతులను సమర్పించారు. సోమవారం కార్యక్రమంలో మొత్తం 377 అర్జీలు రాగా వాటిపై తగు చర్యలు తీసుకొని వాటిని పరిష్కరించాలని శాఖలఅధికారులకుఆదేశించారు.

## ప్రభుత్వ, ఆర్బిఐ నిబంధనలు పాటిస్తూ వినియోగదారులకు సేవలు అందించాలి

**గుంతకల్లులో గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ ఐదో బ్రాంచ్ ప్రారంభోత్సవంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**




ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

సహకార సంఘంలోని బ్యాంకులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారం వినియోగదారులకు చక్కటి సేవలు అందించాలని, తద్వారా బ్యాంకు మరింత అభివృద్ధి చెందాలని, గుంతకల్లులో గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఏర్పాటు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిధిలోని గుంతకల్లు పట్టణంలో.. ది గుత్తి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ ఐదో బ్రాంచ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు గుమ్మనూరు జయరాంతో కలిసి అనంతపురం ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విస్తరిస్తున్న బ్యాంకింగ్ సేవలను యాజమాన్యాలు వినియోగదారులకు సక్రమంగా అందించినప్పుడే ప్రజల మన్ననలు పొందుతామని, భవిష్యత్తులో బ్యాంకు పురోగతికి మంచి సేవలే పునాదిగా నిలుస్తాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్, బ్యాక్ చైర్మన్ అబ్దుల్ జిలాన్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే కే.మధుసూదన్ గుప్తా, యువనేత అనిల్ గౌడ్, ప్రజాప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించండి

**గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ సి.ఎస్.గుప్తా**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



గుంతకల్లు డివిజన్ పరిధిలో రైల్వే పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు త్వరితగతిన అందించేలా సహకరించాలని గుంతకల్లుడివిజనల్ రైల్వే మేనేజర్ సి.ఎస్.గుప్తాను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ కోరారు. సోమవారం గుంతకల్ పట్టణంలోని రైల్వే డివిజన్ కార్యాలయంలో డివిజనల్ రైల్వే మేనేజర్ సి.ఎస్.గుప్తా.. స్థానిక శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, రైల్వే స్టాపింగ్స్, అండర్ బ్రిడ్జలు, రైల్వే ప్రాజెక్టులు, బడ్జెట్ కేటాయింపులు, ప్రజలకు అవసరమైన రైల్వే సౌకర్యాల వంటి అనేక అంశాలపైన ఎంపీ, ఎంఎల్ఏలు చర్చించారు. గుంతకల్ రైల్వే డివిజన్ అభివృద్ధి దిశగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.రైల్వే అభివృద్ధి అనేది ప్రాంతీయ ప్రగతికి నేరుగా సంబంధించిన అంశం. రవాణా సౌకర్యాలు మెరుగుపడితే ఉద్యోగావకాశాలు పెరుగుతాయి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. అందుకే గుంతకల్ రైల్వే డివిజన్ మరింత పురోగతి సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వ మద్దతు కూడా పొందేందుకు కృషి చేస్తున్నాను.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ గుమ్మనూరు జయరాం గారు, జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు, టిడిపి నాయకులు భాస్కర్ గారు, గుమ్మనూరు సోదరులు, అభి గారు, డి ఆర్ సి మెంబర్ శ్రీ శివప్రసాద్ గారు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.





## గొప్ప దేశభక్తుడు టిప్పు సుల్తాన్

**-జయంతి వేడుకల్లో వక్తలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

దేశం కోసం శత్రు రాజులను తుద ముట్టించిన గొప్ప దేశభక్తులు టిప్పు సుల్తాన్ అని వక్తలు కొనియాడారు. సోమవారం హిందూపురం పట్టణంలో టిప్పు సుల్తాన్ జయంతిని అఖిలభారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్, భారతీయ తెలుగు సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంఎస్ ఫంక్షన్ హాల్ లో ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, ఎస్.డి.జి.ఎస్. ఎంబిఏ కళాశాల ప్రిన్సిపల్ నాగేంద్ర కుమార్, న్యాయవాదులు ఇందాద్, శివశంకర్, సిక్కు సంఘట నాయకులు పల్విందర్ సింగ్, ఎరుకుల హక్కుల సంఘం నాయకులు శంకర్, సాధు శెట్టి సంఘం అధ్యక్షులు శ్రీధర్, దండోరా నాయకులు అంజనేయులు, ప్రభుత్వ ఖాజీ అబ్దుల్ మాలిక్, మౌలానా ఇస్మాయిల్, మౌలానా షాబు ద్దీన్, మౌలానా ఉస్మాన్, డాక్టర్ బాలాజీలు పాల్గొన్నారు. తొలుత టిప్పు సుల్తాన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టిప్పు సుల్తాన్ వేషధారణలు, ప్రసంగాలతో అలరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, టిప్పు సుల్తాన్ దేశభక్తి, మత సామరస్యం, పరమత సహనం, సోదరభావం వసుధైక కుటుంబాన్ని అచరించి చూపించిన పాలకుడని తెలిపారు. దసరా ఉత్సవాలను మైసూరు రాజ్యం ఉత్సవాలుగా ప్రపంచ దేశాలు ఒలింపిక్ క్రీడోత్సవాలు ఎలా జరుపుకొంటారో టిప్పు సుల్తాన్ మైసూర్ రాజ్య ఉత్సవాలను జరిపేవారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మెమోంటోలను అందించారు. అదేవిధంగా కవులు, రచయితలు సొంఠీ జయప్రకాష్, సడ్లపల్లి చిదంబర్ రెడ్డి, తరిమెల అమర్నాథ్ రెడ్డి, గంగాధర్, నాసిర్ అహ్మద్ రాసిన పుస్తకాలను ప్రముఖుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ షబ్బీర్, అజ్మతుల్లా ఖాన్, ఉబేదుల్లా, విశ్రాంతి సబ్ ఇన్స్ పెక్టర్ రియాజ్, రినొల్డ్ పాఠశాల అధ్యక్షులు ముస్తఫా అలీ ఖాన్, అల్ హిరా పాఠశాల అధ్యక్షులు రియాజ్, జావీద్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి వ్యాపారంపై ముదిగుబ్బ పోలీసుల దాడి ..14 మంది అరెస్ట్

ప్రజాభూమి, ముదిగుబ్బ



శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలనలో భాగంగా ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ పర్యవేక్షణలో ముదిగుబ్బ సీఐ శివరాముడు సిబ్బంది సోమవారం దాడులు చేపట్టారు. గంజాయి విక్రయిస్తూ, సేవిస్తూ ఉన్న 14 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో ఇద్దరు బాలనేరస్తులున్నారని డీఎస్పీ మహేష్‌కుమార్ వెల్లడించారు. దాడుల్లో మూడు కిలోల గంజాయి, ఒక మోటార్‌సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.50 వేలకు పైబడి ఉంటుందని వివరించారు.అరెస్ట్ అయినవారు... ముద్దుల నందకుమార్, మేకల సాయితేజ, పోతిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ముత్తన సాయికుమార్, ముత్తన గణేష్, ముష్టూరు దాదాపీర్, నిధికుమార్, మేకల నగేష్, సాకే పవన్‌కుమార్, చెన్నంపల్లి గణేష్, తలసూరి ప్రవీణ్‌కుమార్, అనంతపురం టీవీ టవర్ దగ్గర ఎన్టీఆర్ కాలనీకి చెందిన షికారి గోవిందుతో పాటు ఇద్దరు బాలనేరస్తులు ఉన్నారన్నారు. అనంతపురం ప్రాంతానికి చెందిన గంజాయి వ్యాపారి షికారి గోవిందు వద్ద నుంచి ముద్దుల నందకుమార్, ముత్తన సాయికుమార్, మేకల సాయితేజ, పోతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ముత్తన గణేష్ లు కిలో గంజాయి రూ.18 వేల చొప్పున కొనుగోలు చేసి, చిన్న కవర్లలో ప్యాక్ చేసి ఒక్కో ప్యాకెట్‌ను రూ.200 నుంచి రూ.400 వరకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. అరెస్ట్ చేసిన వారందరినీ రిమాండ్‌కు హాజరుపరచనున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు.



## మహిళల ఆర్థిక ప్రగతి కోసమే డిజిటల్ శిక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళలు ఆర్థికంగా ఎదగడానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తున్నదని, అందుకోసమే మహిళలందరికీ డిజిటల్ పై శిక్షణ ఇస్తున్నట్లు మెప్మా డీఎంసీ. ఎల్. గంగులయ్య పేర్కొన్నారు. సోమవారం పురపాలక సంఘ పరిధిలో పలు మహిళా సంఘాల వారికి డిజిటల్ శిక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావడం జరుగుతోందన్నారు. పొదుపు సంఘాలలో ఉన్న సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దాలనే లక్ష్యంతో మెప్మా, డ్వాక్రా సభ్యులకు ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. మహిళలకు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అత్యాధునిక డిజిటల్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇది వాట్సాప్ సేవలతో ఒక సమగ్ర ప్యాకేజీ సిద్ధం చేశారన్నారు. ఇందులో 12 రకాల సేవలను మెప్మా అధికారులు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ తరపున మహిళలకు 12 రకాల ఆన్ లైన్ సర్టిఫికెట్ కోర్సులు నేర్పిస్తున్నామని చెప్పారు. ఇది పూర్తి చేసుకుంటే మహిళలు పారిశ్రామిక వేత్తలకు తమ వ్యాపారాలను, చేయడానికి సులభతరం అవుతుందన్నారు. ఒక సంఘంలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదిగితే మిగిలిన 9 మంది సభ్యులు కూడా పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి మహిళ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఓ లు సదానంద, నాగేంద్ర, తౌసిఫ్ అలీ ఖాన్, వరలక్ష్మి, గంగరత్నమ్మ, డీఈఓ ఇబ్రహీం, తెలుగు తల్లి పట్టణ సమైక్య, భరతమాత పట్టణ సమైక్య నాయకులు విజయలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి

జనరల్ 15

మంగళవారం 11, నవంబర్ 2025

## వైద్య కళాశాలలు ప్రైవేటుకు నిరసనగా ఈ నెల 12 మహాధర్నా

గోడ పత్రికలు విడుదల విడుదల



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

చింతలపూడి నియోజకవర్గం కామవరపుకోట మండలం కామవరపుకోట పంచాయతీలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద రేపు 12 వ తారీకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రభుత్వ వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరగనున్న ర్యాలీకి సంబంధించి పోస్టర్ను కామవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు రాయకుల సత్యనారాయణ సంస్కరింపజేశారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు భారీ స్థాయి లో పాల్గొని ఈ కార్యక్రమం విజవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ కే రామకృష్ణ, కామవరపుకోట గ్రామ టౌన్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, ఏలూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ కేసెస్ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు గుర్రాల రవికుమార్, కామవరపుకోట మాజీ టౌన్ ప్రెసిడెంట్ నానాది సాగర్,తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, రామన్నపాలెం గ్రామ వైస్ ప్రెసిడెంట్ నాని సతీష్ రామన్నపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి మోహన్రావు చింతలపూడి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు మెరుగు బాబురావు, మండల కో అప్షన్ సభ్యులు కరీముల్లా, మండల మేధావులు సంఘం అధ్యక్షులు సాకా వెంకట రత్నం కుచ్చులపాటి మహేష్, నాగార్జున, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉంగుటూరు మండలం నారాయణపురంలో పంట నష్టాలను పరిశీలించిన కేంద్ర బృందం

### జిల్లాలో పంట నష్టాలను కేంద్ర బృందానికి వివరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజాభూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

ఏలూరు జిల్లాలో మొంథా తుఫాన్ నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బృందం. సోమవారం ఉంగుటూరు మండలం నారాయణపురం చేరుకుని ముందుగా గొట్టుముక్కల సత్యనారాయణరాజు పొలంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించింది. పంట నష్టాలను గురించి అక్కడకు చేరుకున్న రైతులను బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా యంత్రాంగం తుఫాన్ నష్టాలు, అనంతరం చేపట్టిన పునరుద్ధరణ పనులు, తుఫాను బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాస కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను బృందం సభ్యులు పరిశీలించారు. తేమ శాతం కొలిచే యంత్రం ద్వారా దెబ్బతిన్న వరి పంట తేమ శాతం కొలువగా 23. 6 శాతంగా తేలింది. దెబ్బతిన్న వరిదుబ్బులను, పాడైన మినుము పంటలు, అరటి, ఉద్యాన పంటలను బృందం సభ్యులు పరిశీలించి వాటి వివరాలను నమోదు చేసుకున్నారు. జిల్లాలో మొంథా తుఫాన్ కారణంగా వ్యవసాయం, అనుబంధ రంగాలకు, గృహాలు, విద్యుత్, రోడ్లు, ఇతర నష్టాలను కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వివరించారు. కేంద్ర బృందంతో పాటు వ్యవసాయ శాఖ కమీషనర్ ఢిల్లీరావు, ప్రభృతులు ఉన్నారు. అనంతరం కేంద్ర బృందం తూర్పు గోదావరి జిల్లా బయలుదేరి వెళ్ళింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవనాల అధికారి షాజా నాయక్, తహసీల్దార్ పూర్ణారావు, ఎంపిపి ఘంటా శ్రీలక్ష్మి, సర్పంచ్ టి. అలకానంద, ఎంపిటిసి



మహాలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు. కేంద్ర పరిశీలన బృందంలో కేంద్ర వ్యవసాయ శాఖ మరియు రైతు సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. కె. పొనుసామి, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ శ్రీనివాసు బాలి, కేంద్ర విద్యుత్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ ఆర్తీ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మనోజ్కుమార్మీనాలు సభ్యులుగా ఉన్నారు.

## కేంద్ర బృందం నష్టాలను పరిశీలించింది : జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి

మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో 72 కోట్ల రూపాయల విలువైన పంట నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఉంగుటూరు మండలం నారాయణపురం లో తుఫాన్ నష్టాల పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం నియమించిన పరిశీలన బృందం పంట నష్టాలను పరిశీలించిన అనంతరం వివరాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనను కలిసిన పాత్రికేయులకు తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 5703 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లిందని, అధిక శాతం ధాన్యం పంట దెబ్బతిందన్నారు. 17. 60 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయని, బొప్పాయి, అరటి పంటలు ఎక్కువగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యల కారణంగా జిల్లాలో తుఫాన్ కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదన్నారు. 19 ఇళ్ళు దెబ్బతిన్నాయని, ఒక గేదె , 4 గొర్రెలు మరణించాయన్నారు. లోతట్టు ప్రాంతాలలో నివసించే 3422 మంది ప్రజలను తుఫాను పునరావాస కేంద్రాలకు తరలించి, భోజన, వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. తుఫాన్ అనంతరం పునరావాస కేంద్రాల నుండి వెళ్లే ప్రజలకు నిత్యావసర సరుకులతో పాటు, కుటుంబానికి 3 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించామన్నారు. జిల్లాలో పంట నష్టాలను పరిశీలించేందుకు కేంద్ర బృందం నియమించిన పరిశీలనా బృందం ఉంగుటూరు మండలంలోని నారాయణపురం దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించిందని, జిల్లాలో తుఫాన్ కారణంగా జరిగిన వివిధ నష్టాలపై జిల్లా యంత్రాంగం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను, కుళ్ళిన వరిదుబ్బులు, దెబ్బతిన్న ఉద్యానవన పంటలను బృందం సభ్యులు పరిశీలించారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ప్రభృతులు పాల్గొన్నారు.



## నిర్మాణాన్ని అక్రమంగా తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాభూమి ప్రతినిధి - ఆకివీడు



స్వంత స్థలం లో ఉన్న నిర్మాణాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆకివీడు మండలం దుంపగడప గ్రామానికి చెందిన పిన్నమరాజు సూర్యనారాయణ రాజు పిజిఆర్ఎస్ లో అధికారులకు ఫిర్యాదు చేశారు. దుంపగడప గ్రామానికి వెళ్లే సర్వేనెంబర్ 172/1డి లో తన సొంత స్థలంలో షెడ్ నిర్మాణం జరుగుచుండగా గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కావాలని నిర్మించిన నిర్మాణాన్ని, నిర్మా ణ సామాగ్రిని పూర్తిగా ధ్వంసం చేయించారని, సంబంధిత వ్యక్తుల మీద వారికి సహకరించిన గ్రామ కార్యదర్శి పెద్దిరాజు పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి దుంపగడప గ్రామపంచాయతీ పరిధిలోని పి. పి రోడ్డుకు చేర్చి ఉన్నటువంటి (సర్వేనెంబర్ 172/1 డి) మా సొంత స్థలములో మేము నిర్మాణం చేసుకున్న బేస్మెంట్ మరియు పిల్లర్లను గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కక్షపూరితంగా పూర్తిగా ధ్వంసం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేము షెడ్డు నిర్మాణము జరుపు దశలోనే ఆ వ్యక్తులు మాపై కక్షపూరితంగా పి. జి. ఆర్. ఎస్ నందు ఫిర్యాదు చేశారని దానిపై మండల సర్వే వారు మా స్థలమును కొలిచి సరిహద్దులు నిర్ధారణ చేసి సదరు నిర్మాణం మా సొంత స్థలంలోనే ఉన్నట్లు ధ్రువపత్రం కూడా ఇచ్చారని, అయినప్పటికీ గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్దిరాజు, సదరు వ్యక్తులు కలిసి మేము గ్రామంలో లేని సమయం చూసి మా స్థలంలో మేము నిర్మించుచున్న నిర్మాణాన్ని మరియు సామగ్రిని పూర్తిగా ధ్వంసం చేశారని, అందుకుగాను సుమారు మాకు 6 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని, తగు నష్టాన్ని కారణమైన వ్యక్తులు చెల్లించాలని, అన్యాయంగా నా సొంత స్థలంలో నిర్మాణాన్ని తొలగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని, మాకు తగు న్యాయం చేయాలని కోరుతూ ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం అర్జీ పెట్టడం జరిగిందని తెలిపారు.

## వైద్య విద్యార్థులపై ఎలుకలు దాడి చేసిన ప్రభుత్వం స్పందించదా



ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

ఏలూరు వైద్య కళాశాలలో ఎలుకలు దాడి చేసి వైద్య విద్యార్థులను కరిచినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ని నిట్టా గంగరాజు, పెదపాడు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు బత్తుల యేసు రాజు ప్రశ్నించారు. సోమవారం జోగన్నపాలెం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ సంబంధిత హాస్టల్ సిబ్బంది ఎంత బాధ్యతారా హిత్యంగా ఉన్నారో విద్యార్థులపై ఎలుకల దాడి సంఘటనతెలియజేస్తుందన్నారు. విద్యనభ్యసిస్తున్న విద్యార్థులే కదా అని నిర్లక్ష్యంగా చూసి చూడనట్టు అధికారులు వ్యవహరిస్తే దీటుగా విద్యార్థి సంఘాలు బాధత విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు బంధువులు స్నేహితులు గుణపాఠం చెబుతారు అన్నారు.జిల్లా ఉన్నతాధికారులు ఈ సంఘటనపై ఎటువంటి చర్యలు తీసుకుపోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోకపోతే భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటిస్తామన్నారు.

## సమయానికి తెరుచుకోని రేషన్ షాపులతో ప్రజల ఇక్కట్లు



ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం

మండలంలో కొన్ని రేషన్ షాపులు సమయానికి తెరుచుకోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు రేషన్కార్డు దారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రేషన్ను పొందలేక పోతున్నామని ప్రజలు వాపోతున్నారు. రేషన్ తీసుకోవడానికి వచ్చిన వృద్ధులు సైతం షాపులు తెరిచి ఉండకపోవడంతో నిరాశగా నేను తెలుగు రేషన్ తీసుకోవడానికి వచ్చిన వృద్ధులు సైతం షాపులు తెరిచి ఉండకపోవడంతో నిరాశగా వెళ్ళిపోతున్నారు. ఒకటో తారీకు నుంచి 15 తారీకు వరకు. ఉదయం 9 గంటల నుంచి. మధ్యాహ్నం 12:30 వరకు. సాయంత్రం నాలుగు గంరేషన్ షాపులుటల నుంచి 8 గంటల వరకు ఓపెన్ చేసి ఉంచవలసిన రేషన్ షాపులు సాయంత్రం ఐదు గంటలైనా తెరవకపోవడంతో రేషన్ దారులు రేషన్ పొందకుండానే వెనక్కి తిరిగి వెళ్ళిపోతున్నారు. సమయానికి తెరుచుకొని రేషన్ షాపుల నిర్వాహకులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన హైస్కూల్ ప్లస్ విద్యార్థిని కె.రేష్మ



ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం

స్థానిక హై స్కూల్ ప్లస్ లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్, బైపిసి చదువుతున్న విద్యార్థిని కె. రేష్మ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుబ్బలక్ష్మి తెలిపారు. హెచ్ఎం సుబ్బలక్ష్మి సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గోపన్న పాలెం వ్యాయామ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి ఖో ఖో పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు. విద్యార్థిని రేష్మను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## నూజివీడు- హనుమాన్ జంక్షన్ రోడ్డులో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించిన అధికారులు

### ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తింపు

ప్రజా భూమి - ఏలూరు జిల్లా ప్రతినిధి

ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు నూజివీడు -హనుమాన్ జంక్షన్ రోడ్డుపై సంయుక్త తనిఖీ నిర్వహించినారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లాలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు నూజివీడు ప్రాంతంలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐజ్యోతిబసు ఆధ్వర్యంలో, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించడం కోసం ఒక సంయుక్త తనిఖీ బృందం (ఎన్.హెచ్-216 హెచ్) హనుమాన్ జంక్షన్ - నూజివీడు రహదారి పరిశీలించారు.ప్రమాద ప్రాంతాల గుర్తింపు, సిఫార్సులు ఈ సంయుక్త బృందం పలు ప్రాంతాలను పరిశీలించింది ముఖ్యంగా ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్న ప్రాంతాలుగ మీర్జాపురం, తుక్కులూరు, గొల్లపల్లి, సీతంపేట క్రాస్ రోడ్లు, ఎంఆర్ అప్పారావు కాలనీలను గుర్తించారు.ఈ ప్రమాద ప్రాంతాలలో రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి ఈ బృందం క్రింది కీలక సిఫార్సులను రోడ్ సేఫ్టీ ప్రమాణాలను పాటించడం. లైటింగ్ సదుపాయాలు రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరగ కుండా తగిన లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేయడం.




హెచ్చరిక బోర్డులు ప్రమాద సూచనలు తెలిపే హెచ్చరిక బోర్డులను, వేగ నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేయడం. స్పీడ్ బ్రేకర్లు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు లేదా రంబుల్ స్ట్రిప్స్ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఈ పరిశీలన నివేదికను, సిఫార్సులతో సహా, వెంటనే ఏలూరు జిల్లా ఎస్పీకీ ఏలూరు జిల్లా కలెక్టర్ కీ సమర్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రోడ్డు భద్రతకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు రూరల్ ఎస్సై జ్యోతి బస్సు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం వి ఐ దుర్గా విటల్, ఎన్ హెచ్ జూనియర్ ఇంజనీర్ దేవర్ సారద్ రామచంద్రమూర్తి, డిటిఆర్బి డిస్టిక్ ట్రాన్స్ఫోర్ట్ రోడ్ సేఫ్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యానికి దోహదం

### నరసాపురం ఆర్డీవో దాసిరాజు

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు



క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యనికి దోహదం చేస్తాయని నరసాపురం ఆర్డీవో దాసిరాజు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో చెరుకూరి బుద్ధ అవతారం రాజు స్మారక మెమోరియల్ జాతీయస్థాయి టెన్నిస్ టోర్నమెంట్ పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆర్డీవో దాసిరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ టెన్నిస్ ఆటలు పిల్లలకు, పెద్దలకు ఆరోగ్యాన్ని ఇస్తాయని అన్నారు. కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ సంస్థ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో కూడా పాల్గొనడం విశేషం అన్నారు. ముఖ్యఅతిథి రిటైర్డ్ జడ్జి వై రామకృష్ణ, రామకృష్ణంరాజు మాట్లాడుతూ ద్వారా ఆయుష్ ను పెంచుతాయని అన్నారు. ఇన్కమ్ టాక్స్ అధికారి ఎం నారాయణమూర్తి నాయక్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి పాఠశాలలు కళాశాలలో కూడా ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేసి ఈ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. అడిషనల్ ఎస్పీ కోటేశ్వరరావు మాట్లాడుతూ గెలుపోవటంతో సంబంధం లేకుండా క్రీడల్లో పాల్గొంటే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ తమ సంస్థ క్రీడలకు ప్రోత్సాహం కలిగించాలని ఉద్దేశంతో స్వర్గీయ చెరుకూరి బుద్ధవతారం రాజు స్మారక టెన్నిస్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు సమయంలోను అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సభలో ఏ రాంబాబు,సిహెచ్ వెంకటేశ్వర వర్మ, చెకూరి సూర్యనారాయణ రాజు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, , తుల రామలింగేశ్వరరావు, డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, బూన్ రాజు, సీతారామ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సూరిబాబుకు డైరెక్టర్ పదవి



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం వరిధనం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు పోతుల వి. వి సత్యనారాయణమూర్తి (సూరిబాబు)కి మంత్రి డా. నిమ్మల రామానాయుడు ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ,చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్గా నియమితులైనారు. తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు పోతుల వి. వి సత్యనారాయణమూర్తి (సూరిబాబు)కి ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నరేష్ చౌదరి జన్మదిన వేడుకలు




ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు నరేష్ చౌదరి జన్మదిన వేడుకలు పోలవరం మండలం చేగొండ పల్లి గ్రామంలో శాప్ డైరెక్టర్ జగదీశ్వరి కార్యాలయంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఫర్ ఏపీ ప్రధాన కార్యదర్శి విజయ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.. విజయ నాయక్, జగదీశ్వరి దంపతులు టిడిపి నాయకులు సమక్షంలో నరేష్ చౌదరి బర్తడే కేకును కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా నరేష్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా పట్టిసీమ శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో పరమశివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఫర్ ఏపీ ప్రధాన కార్యదర్శి విజయ నాయక్, మెషీక్, శివ, టిడిపి నాయకులు నరేష్ చౌదరి కీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..

## క్షీరారామంలో పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వేంచేసిన పంచారామ పుణ్యక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజాము నుంచే పాలకొల్లు పట్టణ, పరిసర ప్రాంతాల్లో నుంచి కాకుండా, ఇతర జిల్లాల నుంచి, రాష్ట్రాల నుంచి కూడా భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు చేశారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు సేవలు అందించారు. దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ కమిటీ చైర్మన్ మీసాల రామచంద్రరావు (రాము), ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు భక్తులకు అవసరమైన మౌలిక సౌకర్యాల ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ అంతరాయంకలగకుండా సీఐ రజిని కుమార్ నేతృత్వంలో పోలీసు బందోబస్తు చేశారు.

ప్రజాభూమి
జనరల్ 16
మంగళవారం 11, నవంబర్ 2025

# వందేమాతరం స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం పని చేయాలి

- దేశాన్ని ప్రమోట్ చేసేలా ప్రధాని మోదీ ఆలోచనలు
- నాలుగు దశల్లో ఏడాది పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు
- వందేమాతరం 150 వసంతాల ఉత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి
- ప్రజలతో కలిసి వందేమాతర గేయాన్ని ఆలపించిన సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

వందేమాతరం స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. సోమవారం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాంస్కృతిక శాఖ నిర్వహించిన వందేమాతరం 150 వసంతాల వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ప్రజలతో కలిసి వందేమాతరం గేయాన్ని ముఖ్యమంత్రి ఆలపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."వందేమాతరం నినాదంతో స్వాతంత్ర్యోద్యమం చేపట్టారు.. అందర్నీ ఏకతాటి మీదకు తెచ్చిన గేయం వందేమాతరం. బెంగాల్లోని కంఠలపారా అనే గ్రామంలో ఈ వందేమాతర గేయం పుట్టింది. బంకిమ్ చంద్ర ఛటర్జీ ఈ గేయాన్ని రూపొందించారు. మాతృభూమిని దేవతలా భావించి 'వందే మాతరం' పాట రాశారు. అది జాతీయ భావానికి తొలి జ్యోతి అయ్యింది. తన రచన 'ఆనందమఠం' నవల ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత కాలంలో వందేమాతరం గేయం స్వాతంత్ర్యోద్యమ సంగ్రామంలో జాతీయ భావాన్ని రగిలించింది. వందేమాతరం ఉద్యమ గేయంగా మారింది... ప్రజలందర్నీ ఏకం చేసింది. 1950 జనవరి 24న వందేమాతరానికి జాతీయ గేయం హోదా ఇచ్చారు. ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ప్రతి భారతీయుడు అనునిత్యం ఈ గేయాన్ని నెమరువేసుకోవాలి. లాలా లజపతి రాయ్, బాల గంగాధర్ తిలక్, భగత్ సింగ్ వంటి వారికి ఈ గేయం స్ఫూర్తినిచ్చింది. వందేమాతరం గీతానికి బ్రిటీష్ వాళ్లు భయపడ్డారు... నిషేధించారు. అయినా ప్రజలు వెనుకడగు వేయలేదు. లాఠీఛార్జీలు, అరెస్టులు,తూటాలను ఎదుర్కొంటూ 'వందే మాతరం' అంటూ నినదిస్తూ వీధులలోకి వచ్చారు. ఉప్పెనలా ఉద్యమం సాగింది. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా దేశం కోసం ఆ నినాదాన్ని వీడలేదు. చనిపోయేటప్పుడు కూడా వందేమాతరం అని నినదిస్తూ ప్రాణాలు వదిలారు. 1907లో బిపిన్ చంద్రపాల్ తెలుగు నేలపైనా వందేమాతర నినాదాన్ని వినిపించారు. ఈ విశిష్ట గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వేడకలు జరుపుకుంటున్నాం. ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఈ వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పాటు జరుగుతాయి. మొత్తం నాలుగు దశలుగా ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. మొదటి దశ నవంబర్ 7 నుంచి 14 వరకు ప్రారంభ వారోత్సవంగా జరుపుతున్నాం. రెండో దశ - 2026 జనవరి 19 నుంచి 26 వరకు... మూడో దశ - 2026 ఆగస్టు 7 నుంచి 15 వరకు... నాలుగో దశ - 2026 నవంబర్ 1 నుంచి 7 వరకు జరుపుకుందాం. 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం ఇచ్చిన స్ఫూర్తిని అనునిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రధాని ఆలోచనలు

"ప్రతి భారతీయుడు గర్వించేలా ప్రధాని పాలన చేస్తున్నారు. మేకిన్ ఇండియా కార్యక్రమాలు ఓవైపు, యోగా వంటి కార్యక్రమాలు మరోవైపు చేపట్టి భారత దేశ కీర్తిని ప్రపంచం మొత్తం చాటారు. విశిష్టమైన ఈ గేయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కార్యక్రమం ప్రకటించిన ప్రధానికి ధన్యవాదాలు. మన సంస్కృతీ సాంప్రదాయాలను, మన పోరాటాలను, చరిత్రను ప్రపంచానికి తెలుపుతున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రధాని ఆలోచనలు చేస్తున్నారు. ప్రపంచ స్థాయి ఉత్పత్తులను మనం తయారు చేసుకోవాలి. 11వ స్థానంలో ఉన్న భారత దేశం.. ప్రస్తుతం నాలుగో అతిపెద్ద వ్యవస్థగా మారింది. మరికొన్ని రోజుల్లో 3వ వ్యవస్థగా మారుతుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మారుస్తాం. పేదరికం పోవాలి.. అందరూ ఆరోగ్యంగా ఉండాలి. అందుకే వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ పాలసీని ప్రభుత్వం అమలు చేస్తోంది. దేశం నాకేమి ఇచ్చిందని కాదు.. దేశానికి నేనేం చేశానని ఆలోచిస్తే సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రతి ఒక్క పౌరుడూ బాధ్యతగా ఉండాలి." అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, ఏపీ సృజనాత్మకత-సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్వినీ, కల్చరల్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల భాగస్వామ్యంతో పర్యాటకం పరుగులు

- నూతన పర్యాటక రంగ పాలసీతో అభివృద్ధికి అడుగులు
- పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్




ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

ఏపీ ప్రభుత్వం 16 నెలల పాలనా కాలంలో అనేక రకాల కార్యక్రమాలను, విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. విజయవాడ గుణదలలోని హోటల్ హయత్ ప్లేస్‌లో సోమవారం ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పర్యాటక భాగస్వాములతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఫెడరేషన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ప్రభుత్వపరంగా కూడా సహకారం అందించినట్లైతే ఇలాంటి కార్యక్రమాలు మరింత విజయమవుతాయని తెలిపారు. ప్రైవేట్ రంగంలో ఉన్న వారంతా కలిసి కార్యక్రమాన్ని నిర్వహిస్తే అనుకున్న లక్ష్యాలను చేరగలుగుతామని అభిప్రాయపడ్డారు. అందరికీ ఉపయోగపడేలా పర్యాటక రంగానికి పరిశ్రమ హోదాను కల్పించడంతోపాటు, సరికొత్త పర్యాటక పాలసీని తీసుకురావడం ఈ రంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. అలాగే భూకేటాయింపు పాలసీ, కారవాన్ పాలసీ, హోం స్టే తదితర పాలసీలను తీసుకొచ్చి, ప్రభుత్వ ఆలోచనను వివరించిందన్నారు. నూతన ఫెడరేషన్ కార్యవర్గం, ప్రభుత్వం కలిసి పని చేస్తే పర్యాటకరంగాన్ని లాభదాయకం చేయడంతోపాటు పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని, ఎంతోమందికి ఉపాధిని కల్పించగలుగుతామని పేర్కొన్నారు. ప్రభుత్వంలో భాగంగా తాము అధికారులతోకన్నా, పర్యాటక రంగ భాగస్వాములైన స్వామి, మురళి, భాస్కర్‌లతో మరింత ఎక్కువసార్లు కలిశామని గుర్తు చేశారు. ప్రతి కార్యక్రమంలో ప్రభుత్వంతో కలవడం వల్ల సమష్టి ప్రయోజనం పొందగలుగుతామని చెప్పారు. ఫెడరేషన్‌గా ఏర్పాటు కావడం వల్ల హెల్త్, వెల్ నెస్, అడ్వెంచర్ టూరిజం తదితరాలన్నీ పర్యాటకులకు అందించగలుగుతామని వివరించారు. సాంస్కృతిక శాఖను కూడా అనుసంధానం చేయడం ద్వారా మరింత గొప్ప అనుభూతిని అందించేలా ప్రభుత్వం, ఫెడరేషన్ కలిసి ముందడుగు వేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్(ఆషా) అధ్యక్షులు ఆర్.వి.స్వామి మాట్లాడుతూ ఈనెల 14, 15 న విశాఖలో జరిగే సమ్మిట్‌లో తమ హోటల్ రంగం తరఫున సహకారం అందిస్తామని చెప్పారు. అమరావతిలో కూడా అనేక హోటల్స్ నిర్మాణం కోసం భూమి పూజ చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో పర్యాటక ప్రదేశాలు అభివృద్ధికి ప్రభుత్వం సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో ఏపీటీడీసీ ఛైర్మన్ డా. నూకసాని బాలాజి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఏపీటీడీసీ వీసీ అండ్ ఎండీ ఆమ్రపాలి కాట, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీ శ ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొట్లూరి భాస్కరరావు, సుబ్బారావు రావూరి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ బి. రాజశేఖర్, పలువురు పర్యాటక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన సామినేని ఉదయభాను



ప్రజా భూమి ప్రతినిధి -జగ్గయ్యపేట

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి వెలగపూడి సచివాలయంలో సోమవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను కలిశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలో పార్టీలో చేపట్టిన పలు కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కామినేని ఉదయభాను వివరించారు.

## మానవత్వం చాటుకున్న నగరాల యువజన సంఘం

### -చదువుల తల్లి షణ్ముఖ ప్రియాకి ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగరాల యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న పిళ్ళా షణ్ముఖ ప్రియా అనే విద్యార్థికి యువజన సంఘం తరఫున చదువుల నిమిత్తం ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు. ప్రధాన కార్యదర్శి పిళ్ళా ఆనంద్ కుమార్ కోశాధికారి బెవర మురళీకృష్ణ గౌరవ సలహాదారులు జగుపిళ్ళ శ్రీనివాసరావు.లీగల్ అడ్వైజర్ జగుపిళ్ళా భాను ప్రతాప్. కన్వీనర్ తమ్మిన హరిబాబు కో కన్వీనర్లు పోతిన రమేష్ మరుపిళ్ళ దేవీప్రసాద్ అధికార ప్రతినిధి బంక సురేష్ జిల్లా సెక్రటరీ గుడేల అశోక్ పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో ఎంపీటీసీ సైదాబి వలి

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

వైస్సార్ కాలనీ లో మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి, మైలవరం ఇంచార్జ్ జోగి రమేష్ ఆదేశాలు ప్రకారం గడప గడపకు తిరుగుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గొల్లపూడి 10 వ సెగ్మెంట్ ఎంపీటీసీ ఎస్.కె సైదాబీవలి ఆధ్వర్యంలో జరిగింది.మైలవరం నియోజకవర్గం, విజయవాడ రూరల్ మండలం వైయస్సార్ కాలనీలో వైసీపీ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల విద్యార్థులకు, పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని, కార్పొరేట్ వాళ్లకు అప్పగిస్తే అధిక ఫీజులు చెల్లించాలని, వైద్యం పేదలకు అందకుండా పోతుందని, గడప గడపకు వెళ్లి ప్రజలకు మెడికల్ కాలేజిల ప్రైవేటీకరణ వల్ల జరిగే అన్యాయాలను తెలియజేసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని, ప్రైవేటీకరణ వ్యతిరేకంగా గ్రామ ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపూడి 10 వ సెగ్మెంట్ ఎంపీటీసీ ఎస్.కెసైదాబీవలి రాష్ట్ర ఫకీర్ ముస్లిం సంఘ అధ్యక్షులు ఎస్.కె హేమావలి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### జగన్ పాలన పెట్టుబడులను తరిమేసే పాలనగా చరిత్రలో నిలిచిపోతే...

# నేడు పెట్టుబడులకు గమ్యస్థానంగా రాష్ట్రాన్ని లోకేష్ మార్చారు

- సిర్మా ఎస్‌జీఎస్‌కు వేగంగా అన్ని అనుమతులు ఇచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏంటో నారా లోకేష్ తెలియజేశారు
- రూ.1,595 కోట్లతో భారీ పెట్టుబడితో దేశంలోనే అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రాన్ని పెట్టబడానికి సిర్మా ఎస్‌బిఎస్ ముందుకు రావడం శుభపరిణామం
- విశాఖ సమ్మిట్‌ను డైవర్ట్ చేసేందుకే 12న వైసీపీ ధర్నా చేస్తుంది
- ఏపీ బయో డైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-మంగళగిరి

ఏపీ ప్రజల దశ దిశను మార్చేందుకు 17 నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేసిన కృషి అంతా ఈ నెల 14, 15న విశాఖలో ఆవిష్కృతం కానుందని ఏపీ బయో డైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. ఏపీలో అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రాన్ని పెట్టబడానికి సిర్మా ఎస్‌బిఎస్ ముందుకు రావడం శుభపరిణామం అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

### విశాఖ వేదికగా గ్లోబల్ దృష్టిని ఆకర్షించనున్న ఏపీ

"ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక వారంగా ఈ వారం నిలవనుంది. విశాఖలో 14, 15న భాగస్వామ్యంతో సదస్సు జరగనుంది. మన దశ దిశను మార్చేందుకు గత17 నెలలుగా కూటమి ప్రభుత్వం చేసిన కృషి అంతా విశాఖలో ఆవిష్కృతం కానుంది. జగన్ రెడ్డి చేసిన అంకెల గారడిలా ఈ సమ్మిట్ ఉండదు. ముందుగానే ప్రతి కంపెనీతో ప్రత్యక్షంగా భేటీ అయ్యి పూర్తి అవగాహనతో సమ్మిట్ జరగనుంది. ఈ సమ్మిట్ కోసం గత 3 నెలల నుండే ప్రతి మంత్రి కృషి చేస్తున్నారు. వివిధ దేశాలకు వెళ్ళి అక్కడ అనేకమంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు, రోడ్ షోలు నిర్వహించారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ పర్యటనలు పారిశ్రామికవేత్తలకు రాష్ట్రంపై బలమైన నమ్మకాన్ని పెంచింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, మానవ వనరులను వివరించి రాష్ట్రానికి ఆహ్వానించారు. వాటి ఫలితాలే నేడు విశాఖలో చూడనున్నాం. ఆంధ్రప్రదేశ్ దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సదస్సు నిలవనుంది. వీటి ఫలితాలు రాబోయే 3, 4 సంవత్సరాల్లోనే అందరూ చూస్తారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదు, నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్‌ను గ్లోబల్ దృష్టికి ఎలా పరిచయం చేశారో నేడు ఆంధ్రప్రదేశ్‌పై గ్లోబల్ దృష్టిని చంద్రబాబు ఆకర్షించనున్నారు. పెట్టుబడులకు మరోసారి ఏపీని గమ్యస్థానంగా చంద్రబాబు నిలపనున్నారు. 2014-19లో కూడా ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చిన నాయకుడు చంద్రబాబేనని అధికార రికార్డులే చెబుతున్నాయి. 2014-19 మధ్య రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దీని ద్వారా 5.13 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని నాటి పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో సాక్షిగా సమాధానం ఇచ్చారు. ఇప్పుడు అదే అభివృద్ధి శకాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లే నాందిగా విశాఖలో జరగనున్న ఈ %జ××% సమ్మిట్ ఉండబోతోంది. రాష్ట్ర అభివృద్ధి మళ్లీ ట్రాక్‌పైకి వచ్చిందని ప్రపంచానికి చూపించే వేదికగా ఇది నిలుస్తోంది. ఈ సమ్మిట్‌లో సుమారు రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులకు 410 ఒప్పందాలు కుదరబోతున్నాయి. దీని ద్వారా రాష్ట్ర యువతకు 7.5 లక్షల ఉద్యోగాలు లభించే అవకాశముంది. 20 దేశాల నుండి పారిశ్రామికవేత్తలు హాజరవుతున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ పెట్టుబడిదారుల నమ్మకం తిరిగి వచ్చిన సంకేతంగా భావించవచ్చు. గతంలో జగన్మోహన్ రెడ్డి కూడా భాగస్వామ్యంతో గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ అంటూ డ్రామాలు ఆడాడు. నాడు ఒప్పందాలు చేసుకున్న 13 లక్షల కోట్ల పెట్టుబడులక్లో 9 లక్షల వరకు బినామీ ఒప్పందాలే. మిగిలిన పెట్టుబడులు ఎక్కడికి వెళ్ళాయో తెలియదు. కాలేజీ విద్యార్థులకు కోర్టులు వేసి బ్రోచర్లనే ఒప్పందాలుగా చూపించారు" అని దుయ్యబట్టారు.

### డిస్ట్రక్షన్ నుండి డెవలప్‌మెంట్ వైపుకు ఏపీ అడుగులు

"యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. ఐటి రంగానికి కేంద్రంగా విశాఖను మారుస్తున్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా నిలుపుతున్నారు. మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరుస్తున్నాం. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాం. గ్రీన్ ఎనర్జీ పాలసీ ప్రకటనతో రాయలసీమ వెలిగిపోతుంది. ఉత్తరాంధ్రలో కొన్ని జిల్లాలతో పోలిస్తే రాయలసీమ జిల్లా జీడీపీ అధికంగా ఉంది. అది కేవలం చంద్రబాబు విజన్ తోనే సాధ్యమైంది. విశాఖ, అనంతపురం, తాడేపల్లిగూడెం, కర్నూలు, గన్నవరం ప్రాంతాలు పారిశ్రామిక కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఓర్వకల్లు, కొప్పర్తి నాడ్ లు కేంద్ర సహకరాంతో అభివృద్ధి చెందుతుంది. ఇది కేవలం చంద్రబాబు, లోకేష్ గార్ల శ్రమ వలనే సాధ్యమైంది. ప్రపంచ ఆర్థిక వేదికలో ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా మన మంత్రులు నిలిపారు. టిసిఎస్ కంపెనీ విశాఖలో బిల్డింగ్ నిర్మాణం దాదాపు పూర్తి అయ్యింది. త్వరలో ప్రారంభం కానుంది. 15 బిలియన్ డాలర్లతో గూగుల్ ఏఐ సిటిని నిర్మించనుంది. దీని ద్వారా 1.80 లక్షల మంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందనున్నాయి. అనకాపల్లిలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ను రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ కంపెనీలు పెట్టనున్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని ఐబిఎం, టిసిఎస్ నెలకొల్పనుంది. వీటితో పాటు ఎంఎస్‌ఎంఈలు, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ఇలా అభివృద్ధిని ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరిచేందుకు పెట్టుబడుల వికేంద్రీకరణకు ప్రభుత్వం పూనుకుంది. వీటన్నింటినీ, సమ్మిట్ నుండి ప్రజలను డైవర్ట్ చేసేందుకే జగన్ రెడ్డి 12న పిపిపి విధానంపై ధర్నాకు పిలుపునిచ్చాడు. విశ్వామిత్రుని యాగంలో ఉంటే మారీచులు సారాయి పోసినట్లు జగన్మోహన్ రెడ్డి పెట్టుబడులను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. విశ్వామిత్రుని యజ్ఞాన్ని రామలక్ష్మణులు ఏ విధంగా నిర్విఘ్నంగా కొనసాగించారో అలానే పెట్టుబడుల వరద అనే యజ్ఞాన్ని చంద్రబాబు, లోకేష్‌లు ఉన్నంత కాలంగా మారీచుడులాంటి జగన్ రెడ్డి ఏమి చేయలేడు. పెట్టుబడులను అడ్డుకోవడం జగన్ రెడ్డి తరం కాదు. ఇప్పుడే డిస్ట్రక్షన్ నుండి డెవలప్‌మెంట్ కు వస్తున్నాం" అని అన్నారు.

### రాష్ట్రానికి సిర్మా ఎస్‌జీఎస్ రావడం శుభపరిణామం

"దేశంలోనే అతిపెద్ద పీసీబీ తయారీ కేంద్రం మన ఏపీలో పెట్టనుంది. సిర్మా ఎస్‌జీఎస్ రాష్ట్రానికి రావడానికి కారణం వేగంగా అన్ని అనుమతులు ఇవ్వడమే. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో దేశీ దిగ్గజం అయిన సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీ లిమిటెడ్ మన రాష్ట్రాన్ని ఎంచుకుంది. రూ.1,595 కోట్లతో భారీ పెట్టుబడి పెట్టడానికి నిర్ణయించుకోవడం మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క దార్శనికతకు, చిత్తశుద్ధికి తిరుగులేని నిదర్శనం. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2,170 మంది స్థానిక యువతకు అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. పరిశ్రమలకు అవసరమైన భూమి, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలకు ప్రభుత్వం తరపున 'రెడీమేడ్ టైలర్‌మేడ్ సొల్యూషన్స్' తక్షణమే అందించి, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఏమిటో తెలియజేసింది. ఏటా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ నైపుణ్యం కలిగిన యువత మన రాష్ట్రంలో అందుబాటులో ఉండడం, ఎగుమతులు, దిగుమతులు సులభతరం చేసే పోర్టులకు దగ్గరగా ఉండటం కూడా కలిసి వచ్చింది. "మాకు వేగం కావాలి. అందుకే ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నాము" అని సిర్మా ఎస్‌జీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జేఎస్ గుజ్రాల్ గారు స్పష్టంగా తెలియజేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకులలో దేశంలో సత్తా చూపిన తరువాత, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని మన మంత్రి లోకేశ్ అన్న మాటలు దిగ్గజ సంస్థలను మంత్రంలా ఆకర్షించాయి. పరిశ్రమలకు మన ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఫలితాలు వస్తున్నాయి. ఈ పెట్టుబడి ద్వారా దేశం ఏటా సుమారు 70 బిలియన్ల ఎలక్ట్రానిక్స్ దిగుమతి బిల్లును తగ్గించుకోవడానికి దోహదపడుతుంది. స్వదేశంలోనే తయారీ జరగడం ద్వారా, ఆంధ్రప్రదేశ్‌లో ఒక పటిష్టమైన ఎలక్ట్రానిక్స్ తయారీ ఎకోసిస్టమ్ ఏర్పడుతుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుండి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గా మారి వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ప్రీమియర్ ఎనర్జీస్ తెలంగాణ నుండి మన రాష్ట్రానికి వస్తున్నట్లు ప్రకటించడం అభినందనీయం" అని సంతోషం వ్యక్తం చేశారు.